ఎఎంఆర్ అపార్డ్
AMR-APARD

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 7 సంచిక: 1

ఫిబ్రవరి, 2015

ఎడిటర్
**అనితా రామచంద్రన్,** ఐ.ఏ.ఎస్.
కమీషనర్, అపార్డ్

ఎడిటోరియల్ బోర్డు
**కె. యాదయ్య**
**హెచ్. కూర్మారావు**
**ఆర్. సూర్యనారాయణరెడ్డి**
**డా॥ కె. ఆసయ్య**
**ఎ. నాగేశ్వరరావు**

కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగ్, డిజైనింగ్
**సెంటర్ ఫర్ మీడియా పబ్లికేషన్స్, అపార్డ్**
**కాక్స్‌టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్**
హైదరాబాద్

ప్రచురణ

Estd. 1954
AMR-APARD

ఎ.ఎం.ఆర్. -అపార్డ్
రాజేంద్రనగర్
హైదరాబాద్-500 030
ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ : 040-24018656
ఫ్యాక్స్ : 040-24017005
E-mail : editorsthanikapalana@gmail.com
Website: www.apard.gov.in

ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి గాని, అపార్డ్‌కి గాని చెందినవిగా భావించనక్కరలేదు.

# విషయ సూచిక

సంపాదకీయం ....................................... 4
'పల్లె దారి' నిధులు....................................... 5
ఎ.ఎం.ఆర్-అపార్డు కమీషనర్‌గా శ్రీమతి అనితా రామచంద్రన్....................................... 6
ఎఎంఆర్ – అపార్డులో గణతంత్ర దినోత్సవ వేడుకలు ....................................... 6
ప్రజాసేవకు అంకితమై రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలి ....................................... 7
పంచాయతీ వ్యవస్థకు త్వరలో కొత్తరూపు....................................... 8
అపార్డులో జరుగుతున్న నిర్మాణపు పనులపై సమీక్ష ....................................... 9
ఎ.ఎం.ఆర్ అపార్డులో నూతన సంవత్సర వేడుకలు....................................... 9
ప్రధాని నరేంద్ర మోది ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు....................................... 10
స్వయం ఉపాధి శిక్షణకు చిరునామాలు – జన శిక్షణా సంస్థాన్‌లు....................................... 11
తెలంగాణ రాష్ట్ర సమగ్ర సర్వే – సామాజిక, ఆర్థిక స్థితిగతులు ....................................... 13
పంచాయితీలకు అధికారాలు వికేంద్రీకరణ ....................................... 15
జిల్లా ప్రజాపరిషత్ సమావేశాలు నిర్వహించే విధానం....................................... 16
పేదల జీవన ప్రమాణాన్ని పెంచే ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్....................................... 23
అపార్డ్‌లో జెండర్ బడ్జెటింగ్‌పై 3 రోజుల శిక్షణా కార్యక్రమం....................................... 24
ఆరు బయటకెళ్లకురా అయ్యా! (కవిత) ఆరు బయటకెళ్లకురా అయ్యా! ....................................... 24
రాష్ట్ర ఆర్థిక సంఘం....................................... 25
హరిత హారం – తెలంగాణకు బంగారు మణిహారం....................................... 26
తెలంగాణ జిల్లాల్లో పారిశ్రామికాభివృద్ధికి చర్యలు....................................... 27
రంగారెడ్డి, అదిలాబాద్ & ఖమ్మం జడ్‌పిటిసిలకు ఎ.ఎమ్.ఆర్ – అపార్డులో శిక్షణ....................................... 28
ఆడపిల్లను కాపాడండి – ఆడపిల్లను చదివించండి....................................... 29
గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా వరంగల్ పట్టణం....................................... 30
జన్మభూమి – మా ఊరు....................................... 31
నీతి ఆయోగ్ ఆవిర్భావం....................................... 32
భారత్ నిర్మాణ్ వాలంటీర్ల అపూర్వ విజయాలు ....................................... 34
నిడదవోలు సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి....................................... 36
మహానగరి – నవ్యాంధ్ర....................................... 38
చెరువుల పునరుద్ధరణతో పండిన పంటలు....................................... 40
తెలంగాణ సంస్కృతికి చిహ్నాలు ....................................... 42
గ్రామ పంచాయితీలకు నిధుల సేకరణ – సర్పంచ్‌ల పాత్ర ....................................... 43
సోయాచిక్కుడు విత్తన తేమను నియంత్రించి నిల్వచేసే క్రొత్త విధానం ....................................... 44
జడ్.పి కార్యనిర్వహక ఇంజనీరు విధులు....................................... 46
స్వైన్‌ఫ్లూ పై అవగాహన....................................... 48
స్థానిక ప్రభుత్వాల బలోపేతానికి రాజ్యాంగపరమైన ఏర్పాట్లు....................................... 49
దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన....................................... 50
క్యాన్సర్ –పూర్వాపరాలు....................................... 51
ఎ.పి.గిరిజన కార్పొరేషన్ ఉత్పత్తులు ఈ-కామర్స్ ద్వారా మార్కెట్....................................... 52
రాజీవ్‌గాంధీ పంచాయత్ సశక్తీకరణ్ అభియాన్ ....................................... 53
తహశీల్దారు – అధికారాలు – విధులు....................................... 55
తహశీల్దార్ల నుండి పొందే కుల ధ్రువీకరణ పత్రాలు ....................................... 56
శ్రీకాకుళం, నెల్లూరు జిల్లా జడ్‌పిటిసిలకు శిక్షణ ....................................... 57
గోరింటాకు సాగు – రైతుల పాలిట వరం....................................... 58
పల్లె చైతన్యం ....................................... 59
చేయిచేయి కలిపి 'స్వచ్ఛభారత్'కు నడుం బిగించిన వాలంటీర్లు....................................... 60
తోలు బొమ్మలాట పూర్వాపరాలు....................................... 61
తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి నూతన పారిశ్రామిక విధానం....................................... 63
సమిష్టి కృషితో అభివృద్ధి పథం వైపు అడుగు....................................... 65

# మెరుగైన సేవలందిస్తున్న ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్



భారతదేశం గ్రామాల్లో జీవిస్తుంది. ఆ గ్రామాల్లో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్థానిక సంస్థల వ్యవస్థ నెలకొల్పబడింది. వాటిలో గ్రామ పంచాయతీ క్రింది స్థాయిలో ఉంటే, మధ్యస్థాయిలో మండలాలు, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్‌లు గ్రామీణ జీవనాన్ని మెరుగుపరచటానికి పలువిధాలుగా కృషి చేస్తున్నాయి. ముఖ్యంగా గ్రామస్థాయిలో గ్రామసభ పాత్ర చాలా ప్రాముఖ్యమైనది.

మన గ్రామాలలో ఉన్న పలు వర్గాలకు ముఖ్యంగా 32% పేదరిక దిగువనున్న వారు జీవనభృతి దొరకక ఎక్కడ పని దొరుకుతుందో అక్కడికి వెళుతుంటారు. అలా ఒకచోట నుండి మరోచోటకు వలసలు చేసే వారికి పని కల్పించటానికి వారి అవిద్య, ఆకలి, తదితర అవసరాలు తీర్చవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది. అందుకుగాను పలు పథకాలను 1975 నుండి అమలు చేస్తున్నాయి. 57% వున్న పేదరికం 2010కి 32% శాతానికి తగ్గిందని మన ప్రణాళిక సంఘలెక్కలు, కార్యక్రమ అమలు శాఖ గణాంకలు తెలియజేస్తున్నాయి.

పేద ప్రజలు వారి ఆహార అవసరాల కోసం వలసలు వెళ్ళడం జరిగేది. దాన్ని ఆపేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి పథకాన్ని 2005లో ప్రవేశపెట్టింది. ఈ పథకం గ్రామాలలో పని కల్పించి, నిరుద్యోగంతో పాటు, వలస వెళ్ళడాన్ని తగ్గించేందుకు ఉద్దేశించబడింది. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో ముందుగా ప్రవేశపెట్టబడింది. అంతకుముందు ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, వాటర్ షెడ్ పథకాలు ఇట్లా ఎన్నో కార్యక్రమాలను మిళితం చేసి జాతీయ ఉపాధి గ్యారంటీ పథకం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మహబూబ్‌నగర్ జిల్లా నుండి ప్రారంభమయింది. అప్పటి నుండి ప్రజలు ఉపాధి కోసం వలస వెళ్ళడం బాగా తగ్గింది. ఈ పథకం ద్వారా పేదరిక రేఖకు దిగువనున్న వారితో పాటు గ్రామీణులకు సంవత్సరానికి 100 రోజులు పని లేని సమయంలో పనులు కల్పించేందుకు ఈ వెసులుబాటు కల్పించడం, ఇందుకు గాను లబ్ధిదారులకు రావలసిన డబ్బును బ్యాంకు/ పోస్టాఫీసు ద్వారా చెల్లించడం జరుగుతుంది.

ఆ తరువాత అన్ని రాష్ట్రాల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ గ్యారంటీ పథకంగా అమలు చేయడం జరుగుతుంది. ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్. పథకాన్ని అమలు చేయటంలో ఆంధ్రరాష్ట్రం అన్ని విధాలుగా ముందుంది. ఈ పథకం వలన పనివారికి పని హక్కు కల్పించబడినట్లయింది. ప్రతి గ్రామంలో పేదవారికి అడిగిన 10 రోజుల్లోపు పంచాయతీ అధ్యక్షుడు వారికి పని కల్పించాలి. గ్రామంలో జాబ్‌కార్డు పొందడం ద్వారా పనిని గూర్చి వారు చింతించవలసిన అవసరం లేకుండా పోయింది.

గ్రామాల్లోని శ్రామికులకు జాబ్‌కార్డు ద్వారా పోస్టాఫీసు ఖాతా తెరవడం, ప్రతి నెలా ఖాతాలో పనికి తగిన వేతనాన్ని అందులో వేయడం జరుగుతుంది. దీని ద్వారా మధ్యవర్తులు లేకుండా వేతనం నేరుగా పనివారికే చెల్లింపు. అదేవిధంగా ప్రజాపంపిణీ ద్వారా రేషన్ పంపిణీ తదితర పథకాల ద్వారా బ్రతుకు 'భరోసా'ను కల్పించడం జరిగింది – జరుగుతుంది. గ్రామాలలో ధనికుల కబంధ హస్తాలలో నుండి బయటపడి పేద గ్రామీణులకు ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్ పథకం వరంలా లభించడం జరుగుతుంది. గ్రామాల్లో ఈ పథకం అమలు ద్వారా కూలీలు దొరకడం లేదని భూస్వాములు వాపోవడం, కూలీలు యజమానుల మాట వినటం లేదని అనటం కూడా గ్రామాల్లో చూశాం. ఎందుకంటే బ్రతుకు తెరువు మీద ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్ నమ్మకాన్ని కలిగించింది. అంతేగాక గ్రామాలలో కమ్యూనిటీ పనులు చేయడం, అందరికి ఉపయోగపడే పనులు చేపట్టి గ్రామ ఆస్తులను సృష్టించడం, కాలువ పూడికలు తీయడం, చెట్లు పెంపకం, చెఱువుల అభివృద్ధి ముఖ్యంగా రహదార్లు వేయడం, మెరుగుపరచడం జరిగింది. జరుగుతోంది.

మహబూబ్‌నగర్ జిల్లా నుండి ప్రారంభించబడిన ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ దేశానికే ఆదర్శంగా నిలచింది. ఈ పథకం ప్రపంచంలోనే అత్యధిక జనాభాకు ఉపాధి కల్పించే పథకంగా పేరుగాంచింది. కమ్యూనిటీ ఆస్తులను సృష్టించి గ్రామాలకు ఒక ఆకర్షణగా మారింది. ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్ పథకం వలసలను తగ్గించి, ప్రజలు గ్రామంలోనే ఉండి ఉపాధి పొందటమే కాకుండా, గ్రామాభివృద్ధికి అవకాశం దొరికింది. అదేవిధంగా పేదరికం నుండి ఎదిగిన /బయటపడిన జనం తిరిగి పూర్వస్థితికి దిగజారకుండా ఎం.జి.ఎన్ ఆర్.జి.ఎస్ పథకం తోడ్పడుతుంది.

అన్ని విధాలుగా పేద ప్రజలకు చేయూత, సహాయాన్ని అందిస్తూ నడుస్తున్న పథకంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అంతర్గతంగా ఆడిట్, పర్యవేక్షక బృందాన్ని ఏర్పరచుకొని పకడ్బందీగా గ్రామాలలో అమలు చేస్తున్నారు. దీన్ని మనమందరం సమర్థవంతంగా నిర్వహించి, ఇంకా బలోపేతం చేద్దాం.

( అనితా రామచంద్రన్ )

Sthanika_Color_Feb15.indd 2 14/02/15 3:34 PM

# 'పల్లె దారి'కి నిధులు



తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ రహదారులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరయ్యాయి. కంకర రోడ్లను తారు రోడ్లుగా మార్చడం, గ్రామీణ రహదారుల నిర్వహణ తదితర పనుల కోసం రూ. 2075 కోట్లను పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి రేమండ్ పీటర్ ఒకే రోజు విడుదల చేశారు.

1409 రహదారులను బీటీ(తారు) రోడ్లుగా మార్చేందుకు ఇందులో రూ. 1952.22 కోట్లు ఖర్చు చేస్తారు. 485 రహదారుల మరమ్మతుకు గ్రామీణ రహదారుల నిర్వహణకు రూ. 122.75 కోట్లను వెచ్చిస్తారు. గ్రామీణ రహదారులపై ప్రత్యేక దృష్టి పెట్టిన సి.ఎం. కేసీఆర్ ఇప్పటికే పలు పర్యాయాలు సమీక్షలు చేశారు. అందులో భాగంగానే 2014-15 ఆర్థిక సంవత్సరంలోనే పల్లెదారుల ఆధునికీకరణ కోసం గ్రామీణ రహదారుల నిర్మాణ నిధులు (సీఆర్ఆర్) నుంచి రూ. 1952.22 కోట్లను విడుదల చేశారు. ◆

# కేరళ స్ఫూర్తిగా పంచాయతీల్లో వినూత్న మార్పులు

కేరళ స్ఫూర్తిగా రాష్ట్రంలో గ్రామ పంచాయతీ వ్యవస్థలో వినూత్నమైన మార్పులు తెస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ కె. తారకరామారావు తెలిపారు. కేరళలో గ్రామపంచాయతీ భవన సముదాయాల తీరు బాగుందని ప్రశంసించారు. గ్రామ పంచాయతీలు అధికారాలతోపాటు బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వర్తిస్తున్నారని అన్నారు.



గ్రామపంచాయతీ వ్యవస్థలో సంస్కరణలపై అధ్యయనం కోసం కేరళ వెళ్ళిన మంత్రి కేటీఆర్ పలు గ్రామాలను, గ్రామ పంచాయతీలను పరిశీలించారు. తిరువనంతపురం జిల్లా మణికల్ గ్రామంలో పర్యటించిన మంత్రి అక్కడి పంచాయతీ సర్పంచ్, వార్డుమెంబర్లు, గ్రామ కమిటీ సభ్యులు, సిబ్బందితోపాటు ప్రజలతో వివిధ అంశాలపై మాట్లాడారు.

కేరళలో గ్రామ పంచాయతీలు అధికారాలను ఉపయోగించుకొని, వాటి బాధ్యతలను చాలా సమర్థంగా నిర్వహిస్తున్నాయని మంత్రి ప్రశంసించారు. కేరళతో పోలిస్తే తెలంగాణలో గ్రామపంచాయతీలు అధికమని కేటీఆర్ అన్నారు. కేరళ గ్రామపంచాయతీ వ్యవస్థను యథాతథంగా తెలంగాణాకు వర్తింప చేయలేకున్నా, ఆ స్ఫూర్తితో విజయవంతమైన పలు అంశాల అమలును పరిశీలించనున్నట్లు తెలిపారు.

కేరళలో 964 గ్రామ పంచాయతీలు ఉన్నప్పటికీ, అవి చాలా విశాలమైనవిగా ఉన్నాయన్నారు. తెలంగాణలో సుమారు 8 వేలకు పైగా గ్రామ పంచాయతీలు ఉన్న విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

కేరళలోని సమీకృత గ్రామ పంచాయతీ భవన సముదాయంలోని పలు వసతులను కేటీఆర్ పరిశీలించారు. విశాలమైన ప్రాంగణంలో ఒకేచోట పౌరసేవలు అందిస్తున్న తీరుని చక్కగా ఉందని ఆయన ప్రశంసించారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీ భవన ప్రాంగణంలో ఆరు విభాగాలతో కూడిన పాలనా సౌకర్యాలు, ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణకు అనుసరిస్తున్న టోకెన్ విధానం, గ్రామ పంచాయతీ భవనంలోనే గ్రామ కార్యదర్శి, సర్పంచ్ కార్యాలయాలతోపాటు, ఆధునాతన సమావేశ మందిరం వంటి సౌకర్యాలను మంత్రి పరిశీలించారు.

తెలంగాణలోనూ గ్రామ పంచాయతీలు తమ పరిధిలో ఉన్న పారిశుద్ధ్యం వంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీల క్షేత్రస్థాయి పర్యటన తర్వాత కేరళ పంచాయతీరాజ్ వ్యవస్థ రూపకర్త, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి విజయానంద్, జేఎం వర్గీస్ వంటి కేరళ సీనియర్ అధికారులతో మంత్రి కేటీఆర్ ప్రత్యేకంగా చర్చలు జరిపారు.

కేరళలో జిల్లాస్థాయి పంచాయతీరాజ్ ట్రిబ్యునల్స్‌తో పాటు పటిష్ఠ అంబుడ్స్‌మెన్ వ్యవస్థ కారణంగా పంచాయతీరాజ్ వ్యవస్థ బలంగా ఉందన్నారు. కేరళ ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన కోసం చేపట్టిన 'కుడుంబశ్రీ' పథకాన్ని కేటీఆర్ ప్రత్యేకంగా అధ్యయనం చేశారు. ప్రపంచ బ్యాంకు సహకారంతో గ్రామ పంచాయతీల అధికార వికేంద్రీకరణకు చేపట్టిన పథకం 'కేరళ లోకల్ గవర్నమెంట్ సర్వీస్ డెలివరీ ప్రాజెక్టు' వివరాలను తెలుసుకోవాలని పంచాయతీరాజ్ ముఖ్యకార్యదర్శి రేమాండ్ పీటర్‌ని ఆదేశించారు. ◆



Sthanika_Color_Feb15.indd 3 14/02/15 3:34 PM



# ఎ.ఎం.ఆర్-అపార్డు కమీషనర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి అనితా రామచంద్రన్, ఐ.ఎ.ఎస్

ఎ.ఎం.ఆర్.-అపార్డు అదనపు కమీషనర్‌గా శ్రీమతి అనితా రామచంద్రన్, ఐ.ఎ.ఎస్. జనవరి 24, 2015న బాధ్యతలు స్వీకరించారు. శ్రీమతి అనితా రామచంద్రన్ 2004 బ్యాచ్‌కు చెందిన ఐ.ఎ.ఎస్. అధికారి. ఆమె అనంతపురం జాయింట్ కలెక్టర్‌గా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో, మెప్మా డైరెక్టర్‌గా మొదలైన వివిధ హోదాలో విశేష సేవలందించారు.

శ్రీమతి అనితా రామచంద్రన్‌కు అపార్డ్ జాయింట్ డైరెక్టర్ శ్రీ కె. యాదయ్య, ఇతర సెంటర్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

అనంతరం వివిధ విభాగ అధిపతులతో కమీషనర్ సమావేశమై అపార్డులో జరుగుచున్న శిక్షణ మరియు పరిశోధన గూర్చి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, అపార్డును గూర్చి తనకు సుపరిచితమేనని ప్రజాప్రతినిధులకు, శిక్షణ వారి సామర్థ్యాలు పెంపుదల చేయడంలో అపార్డు విశేషమైన కృషి చేస్తోందని తెలిపారు. ఇప్పటికే ప్రగతిలో ఉన్న వివిధ కార్యక్రమాలను కొనసాగించడం, అవసరమైన చోట్ల క్రొత్త విధనాలు ద్వారా శిక్షణ నాణ్యతను పెంచడంపై దృష్టి సారించాలని సూచించారు.

*- సిఎంపి*

# ఎఎంఆర్-అపార్డులో గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఎ.ఎం.ఆర్-అపార్డులో గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అపార్డు కమీషనర్ శ్రీమతి అనితా రామచంద్రన్, ఐ.ఎ.ఎస్ జెండా ఎగురవేసి, వందనం స్వీకరించారు.

అనంతరం కమీషనర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారిగా రిపబ్లిక్ దినోత్సవం జరుపుకుంటున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. బంగారు తెలంగాణను నిర్మించటానికి ఉద్యోగులందరు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. మన లక్ష్యాలను సాధించు కోవటానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని సూచించారు.

అపార్డు శిక్షణా సామర్థ్యాన్ని మరింత పెంచుకొని సమర్ధవంతంగా శిక్షణలను అందించేందుకు కృషి చేయాలని అన్నారు. కొత్తగా వచ్చిన మార్పులను, సాంకేతికతను ఆకళింపు చేసుకుని ముందుకు నడవాలన్నారు.

*- సిఎంపి*



Sthanika_Color_Feb15.indd 4 14/02/15 3:34 PM



# ప్రజాసేవకు అంకితమై రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలి

## ఎ.ఎం.ఆర్-అపార్డ్‌లో తెలంగాణా రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ ఈటెల రాజేందర్

ప్రజాప్రతినిధులందరూ కలిసి మెలిసి పనిచేస్తూ, తమను తాము అభివృద్ధికి అంకితం చేసుకొని, రాష్ట్ర పురోభివృద్ధికి చేయూతనందిస్తూ ముందుకు నడిపించవలసిన బాధ్యత ఎన్నుకోబడిన జడ్‌పిటిసిల మీద ఉందని తెలంగాణా రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ ఈటేల రాజేందర్ చెప్పారు.

ఆయన జనవరి 7న ఎ.ఎం.ఆర్-అపార్డులో కరీంనగర్ జిల్లా, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు (జడ్‌పిటిసి) శిక్షణా కార్యక్రమం ముగింపు రోజు పాల్గొని ప్రసంగించారు.

ఎన్నుకోబడిన ప్రతినిధులు తమ బాధ్యతలను నెరవేర్చేందుకు విశాల దృక్పథంతో పని చేయాలని గ్రామ, మండల అభ్యున్నతికి తమ వంతు బాధ్యతలను నెరవేర్చాలని జడ్‌పిటిసిలందరిని కోరారు. ఏ పార్టీ సభ్యులైన తమ లక్ష్యం అభివృద్ధి మీద దృష్టి పెట్టి కరీంనగర్ జిల్లాను ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దవలసిన అవసరం ఉందని మంత్రి శ్రీ ఈటెల రాజేందర్ కోరారు..

నూతన తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు ఎన్నుకొనబడిన ప్రతి సభ్యుడు దీక్షతో పనిచేస్తూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

గాంధీజీ చెప్పిన రామరాజ్యం రావాలంటే, ప్రజాస్వామ్యం విజయవంతమవ్వాలని, ఎన్నుకోబడిన ప్రతినిధులందరు కృషి చేసినపుడే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుందని అన్నారు.

మూడు రోజులుగా జడ్‌పిటిసిలు కరీంగనర్ జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీమతి తుల ఉమ, 58 మంది సభ్యులు వివిధ అంశాలను రాజ్యాంగ బాధ్యతలు నెరవేర్చేందుకు చేపట్టవలసిన విషయాలన్నింటిని కూలంకషంగా శిక్షణ మాడ్యుల్‌లో నేర్చుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమానికి సిడిపిఎ సెంటర్‌హెడ్ ఆర్. సూర్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించాగా, ఎ.ఎం.ఆర్- అపార్డ్ జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య, తదితర అపార్డు అధికారులు పాల్గొన్నారు.

*- సిఎంపి*



Sthanika_Color_Feb15.indd 5 14/02/15 3:34 PM

# పంచాయతీ వ్యవస్థకు త్వరలో కొత్తరూపు

**తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ ప్రభుత్వ విధివిధానాలను దృష్టిలో పెట్టుకొని బంగారు తెలంగాణ కలలు సాకారం చేసే కార్యక్రమంలో అనేక కార్యక్రమాలకు పునాదులు వేస్తూ వచ్చారు. దానిలో ముఖ్యమైనది పంచాయితీ వ్యవస్థలో చేయాల్సిన మార్పులు చేర్పుల పై సమగ్రమైన ప్రణాళికలో ముందుకు సాగాలని సూచించారు. దానిలో భాగంగానే పంచాయితీ వ్యవస్థలో రూపాంతరం చెందాల్సిన అంశాలపై దృష్టిపెట్టారు.**



క్షేత్రస్థాయి అవసరాలకు తగినట్లుగా ప్రభుత్వ విధివిధానాలు ఉండాలి. పన్నులు చెల్లించే ప్రజలకు తమ డబ్బు సద్వినియోగం అయ్యిందనే సంతృప్తి కలగాలి. ప్రభుత్వ నిధులను సక్రమంగా వెచ్చించే బాధ్యతాయుతమైన అధికార యంత్రాంగం ఏర్పడాలి. గ్రామ పంచాయతీ వ్యవస్థను సమూలంగా మార్చేందుకు అవసరమైన కొత్త చట్టాల రూపకల్పనకు తమ ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్న పాటు గ్రామ పంచాయితీలకు ఆర్థిక పరిపుష్టి కలిగించడానికి స్వయంసమృద్ధి సాధించే దిశగా అన్ని రంగాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం విడుదల చేసే నిధులతో పాటు ప్రజల నుంచి వసూలు చేసే పన్నుల వినియోగంపై పారదర్శకంగా విధానాలు రూపొందిస్తామన్నారు. పంచాయితీలకు పన్నులు చెల్లించేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావడానికి వారిలో విశ్వాసం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తాము చెల్లించిన పన్నులు తమ గ్రామ అభివృద్ధికే ఉపయోగిస్తున్న వైనాన్నీ వారికి అర్థమయ్యేలా పన్నులు, నిధుల ద్వారా వచ్చే ఆదాయం, పన్నుల వివరాలను ప్రజలకు తెలిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. 'ప్రజల సొమ్ము ప్రజల కోసమే' అన్న నినాదంతో విస్తృతమైన ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

కొత్త చట్టం రూపొందించే సమయంలో పంచాయితీ కార్యదర్శులు, సర్పంచులు సమన్వయంతో విధులు నిర్వర్తించేందుకు వారి రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి కె. తారక రామారావు ముఖ్యమంత్రి ఆమోదంతో వీటికి తుదిరూపం ఇస్తామన్నారు.

సిఎం కెసిఆర్ ఆలోచనల మేరకు ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ విధానాలు తయారు కావాలన్న స్ఫూర్తితో 'మన ఊరు-మన ప్రణాళిక' నిర్వహిస్తామన్నారు. గ్రామ పంచాయతీల పనితీరులో మార్పు రావాలి. వాటిని బలోపేతం చేయడానికి అధికార వికేంద్రీకరణ ఎంత ముఖ్యమో ఆర్థిక పరిపుష్టి కలిగించడం అంతే ముఖ్యమని అన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం పనిచేస్తున్న విధంగానే గ్రామాలతో సంబంధం ఉన్న 29 శాఖల అధికారులు, సిబ్బందిని పంచాయితీల పరిధిలోకి తీసుకువచ్చి గ్రామ ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలన్నదే తమ అభిమతమన్నారు.

సమన్వయంతో దీనిని సాధించడం పెద్ద సమస్య కాదన్న మంత్రి సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సర్పంచు నేతృత్వంలో పనిచేస్తున్న పంచాయితీలకు జవాబుదారీగా ఉండాలన్నారు. ఇందుకోసం కర్ణాటక, కేరళ పంచాయితీరాజ్ వ్యవస్థల ను అధ్యయనం చేసి ఆయా రాష్ట్రాలు అవలంభించిన విధానాల ను పూర్తిస్థాయిలో అనుసరించకుండా వాటి స్ఫూర్తితో నూతన చట్టం రూపొందించడానికి వినియోగించుకుంటామన్నారు.

అధికార వికేంద్రీకరణతో గ్రామ ప్రభుత్వాల ఏర్పాటు చేయడంతో అధికారాలు, బాధ్యతలను గుర్తెరిగేలా చర్యలు ఉంటాయన్నారు. కార్యదర్శులు, సర్పంచులకు ప్రత్యేకంగా ట్రిబ్యునల్, అంబుడ్స్‌మెన్ వ్యవస్థ ఏర్పాటు చేసే అంశం పరిశీలనలో ఉందన్నారు. తెలంగాణలోని ప్రస్తుతం 5,372 క్లస్టర్లతో పాటు 8 వేల పంచాయితీలు ఉన్నాయని, గిరిజన తాండాలను పంచాయితీలుగా మారిస్తే అదనంగా 1200 పంచాయితీలు ఏర్పాటు అవుతాయని తెలిపారు. దీని ఆధారంగా పంచాయితీల్లో సమూల మార్పులు తీసుకు వచ్చేందుకు నూతన చట్ట రూపకల్పన చేస్తామన్నారు.

గ్రామాభివృద్ధిలో మహిళా సంఘాల పాత్ర తమ పనితీరుతో దేశానికి ఆదర్శంగా నిలిచిన మహిళా స్వయం సహాయక సంఘాలకు గ్రామాల అభివృద్ధిలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఇ-పంచాయితీ, వాటర్‌గ్రిడ్, విలేజ్ నెట్‌వర్క్‌ను మహిళలకు అప్పగించామని, ఇంకా మహిళల సేవలను ఏ విధంగా ఉపయోగించుకుంటే బాగుంటుందో పరిశీలిస్తామన్నారు ప్రతిపాదిత నూతన పంచాయతీరాజ్ చట్టం రూపకల్పన యోచన ప్రాథమిక దశలోనే ఉందన్న మంత్రి కెటిఆర్ క్షేత్రస్థాయి నుంచి వచ్చే సూచనలు, సలహాల ను అందులో పొందుపరుస్తామని దేశానికే ఆదర్శంతమైన పంచాయతీ వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.



Sthanika_Color_Feb15.indd 6 14/02/15 3:34 PM



# అపార్డులో జరుగుతున్న నిర్మాణపు పనులపై సమీక్ష జరిపిన పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి రేమండ్ పీటర్, ఐఎఎస్

ఎ. ఎం.ఆర్- అపార్డులో శిక్షణకు కావలసిన వసతి సౌకర్యాలను మరింత మెరుగుపరచటానికి పలు వసతులను ఏర్పాటు చేయనున్నారు. అందులో ముఖ్యంగా 3000 మంది శిక్షకులు ఒకేసారి తన శిక్షణ కార్యక్రమాలను వీక్షించటానికి, పలు కార్యక్రమాలు జరపటానికి ఆడిటోరియంను నిర్మించుకోవడం జరుగుతుంది.

ఆడిటోరియం కావలసిన వివిధ సౌకర్యాలతో పాటు ఇంటిరీయర్ డెకరేషన్స్ తదితర మోడల్స్‌ను అటాచ్ చేయుటానికి ప్రముఖ ఆర్కిటెక్చర్ సంస్థతో ముఖ్య కార్యదర్శి సంప్రదింపులు జరిపారు. ఆ సమీక్షలో పలురకాలైన శిక్షణా కార్యక్రమాలను జరపటానికి అనువుగా సౌండ్ సిస్టమ్స్, కెమెరా సౌకర్యాలను, నాటికలు, నృత్య ప్రదర్శనలు, నిర్వహించేందుకు మల్టీపర్పస్ హాలుగా తీర్చిదిద్ది ఈ ప్రాంతంలో అత్యాధునిక సదుపాయాలు కలిగిన ఆడిటోరియంగా తీర్చిదిద్దాలని శ్రీ రేమాండ్ పీటర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణా హౌసింగ్ బోర్డు అధికారులు ఎ.ఎం.ఆర్ - అపార్డు సంస్థ ఇన్‌ఫ్రాస్టక్చర్ కేంద్రం అధిపతి డాక్టర్ కె. లక్ష్మీపతి, అపార్డు జాయింట్ డైరెక్టర్ (అడ్మిన్) కె. యాదయ్య, జాయింట్ డైరెక్టర్ వి. రంగా తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎ.ఎం. ఆర్ అపార్డులో నూతన సంవత్సర వేడుకలు



ఎ. ఎం.ఆర్ -అపార్డులో క్రిస్మస్ మరియు నూతన సంవత్సర వేడుకలను జనవరి 2న నిర్వహించారు. అపార్డ్ ఉద్యోగులు ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జాయింట్ డైరెక్టర్ శ్రీ కె. యాదయ్య మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆశించారు. సీనియర్ ఉద్యోగిని శ్రీమతి కమలమ్మ, నూతన సంవత్సర కేక్‌ను కట్ చేశారు.



Sthanika_Color_Feb15.indd 7 14/02/15 3:34 PM

# ప్రధాని నరేంద్ర మోది ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు



శ్రీ నరేంద్రమోదీ ప్రధానమంత్రి అయిన తరువాత ఎన్నో అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టారు. వాటిని అమలు చేయటానికి పలు రకాలుగా ప్రయత్నం చేస్తూ, అంతేగాక వాటిని ప్రజల వద్దకు చేరవేసేందుకు చర్యలను తీసుకొన్నారు. ఆయన చేపట్టిన అభివృద్ధి పథకాలను అన్ని వర్గాల వారు సంప్రదాయ ఆలోచనాపరులు లెఫ్ట్, రైట్, కేంద్రీయ, సోషలిస్టు, పెట్టుబడిదారులు, ధనికులకు వ్యతిరేకులు, పేదవారి తరపున పనిచేసేవారు అందరు కలిసి ఆ పథకాలను అమలు చేయటం ద్వారా ఎంతో కొంత ప్రయోజనాలు అభివృద్ధిని సాధించవచ్చునని కోరుతున్నారు కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన సంస్కరణలు అమలు చేయటానికి ఆర్థిక మంత్రిత్వ శాఖ ఎన్నో విధాలుగా కృషి చేయుచున్నది.

## అభివృద్ధి పథకాలు

1. స్వచ్ఛభారత్ అభియాన్ 2. డిజిటల్ ఇండియా 3. స్కిల్లింగ్ ఇండియా 4. అధిక పంటలు 5. క్లీన్ గంగా 6. మేక్ ఇన్ ఇండియా 7. సాంకేతికాభివృద్ధి-అభివృద్ధి ఇంజన్‌ను ప్రగతి పథంలో నడిపించి ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు అనేక రకాలుగా ముందుకు వెళుతున్నారు.

ప్రధానమంత్రి జన్‌ధన్‌యోజన క్రింద ప్రతి ఇంటికి బ్యాంక్ ఖాతాను ప్రారంభించి, ఆ కుటుంబానికి లక్ష రూపాయల ఇన్సూరెన్సును ఇతర ఆర్థిక సౌకర్యాలను కల్పించి వారిని ఇన్‌క్లూజివ్ అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రయత్నం చేయుచున్నారు.

అభివృద్ధి పథకాలను అట్టడుగునున్న గ్రామాలకు పంచాయతీ వ్యవస్థ ద్వార ప్రతి జిల్లా స్థాయికి విస్తృత ప్రచారం రేడియో, దూరదర్శన్‌ల ద్వారా చేర్చి సామాన్య ప్రజలలో కూడ ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి ధృక్పథం ద్వారా పురికొల్పడం జరుగుతుంది. ఆ లక్ష్యాలను సాధించేందుకు అవినీతి రహిత పద్ధతులను అవలంభిస్తూ, ప్రజల వద్దకు పథకాలను చేరవేసి ఫలితాలను సాధిస్తుంది. ఇప్పటికే ప్రధానమంత్రి జనధన్ యోజన క్రింద దేశంలో 10 కోట్ల 80వేల మంది బ్యాంకు ఖాతాలు తెరిచినట్లు (20.1.2015) బ్యాంక్ అధికారులు వెల్లడించారు.

అదేవిధంగా 'ఆధార్ కార్డు' ను లింకు చేసి (అనుసంధానం) గ్యాస్ సబ్సిడిని ప్రజలకు బ్యాంకుల ద్వారా తమ ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది. గత యుపిఎ-2 ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల ను కొన్నింటిని కొనసాగించడం మరియు వాటిని సంస్కరించి కూడా అమలు చేస్తున్నారు.

కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం దేశరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తూ, ముందుకు నడిపిస్తుంది. నరేంద్ర మోదీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుందని ఆశిద్దాం. అందుకు అందరం భాగస్వాములమౌదాం.

*- సిఎంపి*



Sthanika_Color_Feb15.indd 8 14/02/15 3:34 PM



ప్రపంచ జనాభాలో రెండవ అతిపెద్ద జనాభా కలిగిన సువిశాల ప్రజాస్వామ్య దేశం భారతదేశం.ఇందులో ప్రతి సంవత్సరం నిరుద్యోగులు కోట్ల సంఖ్యలో తయారువుతున్నారు. అనేక విద్యాసంస్థలు నిరుద్యోగ కర్మాగారాలుగా మారుతున్నాయి. పెరిగే జనాభాకు, నిరుద్యోగ సమస్యకు పరిష్కార మార్గం చూపాలంటే ఏ ప్రజా ప్రభుత్వానికి సాధ్యపడే విషయం కాదు. మనదేశంలో మానవ వనరులకు కొదువలేదు. కానీ ఉన్న సమస్య అంతా వాటిని వినియోగించుకోవటంలోనే. ఈ విషయంలో దేశం చాలా వెనకబడి ఉందనే చెప్పాలి.

**ముఖ్య లక్ష్యాలు**

- నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో తమ విద్యార్హతలు, జీవనోపాధి అవకాశాలను పెంపొందించటానికి అవసరమైన వివిధ వృత్తి విద్యలకు సంబంధించిన నైపుణ్యాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించే వివిధ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించటం.
- నేటి ఆధునిక సమాజంలో వైజ్ఞానిక, సాంకేతిక, పారిశ్రామిక రంగాలలో ఏర్పడిన అనేక నూతన నైపుణ్యాల పట్ల, సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన పెంపొందించటం.
- ప్రాథమిక హక్కులు, విధులు, సాంఘిక బాధ్యతలు, స్వయం ఉపాధి పథకాలు, జాతీయ సమైక్యత, పరిసరాల పారిశుధ్యం, జనాభా, విద్య, పరార్యవరణ పరిరక్షణ, మత సామరస్యం మొదలైన అంశాలకు సంబంధించి అవగాహన పెంపొందించటం.
- నూతన అక్షరాస్యులకు నిరంతర విద్యా కార్యక్రమాలు, ఆదాయాభి వృద్ధికి వృత్తి విద్యలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించటం.
- నిరుద్యోగ యువతీ యువకుల శక్తియుక్తులు పెడదారి పట్టకుండా నిర్మాణాత్మకంగా దేశాభివృద్ధికి తోడ్పడేందుకు, స్వయం ఉపాధి పథకాల ద్వారా వాళ్ళ కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు, సమాజంలో డిమాండు ఉన్న వృత్తులలో నైపుణ్యాన్నిచ్చే వృత్తి విద్యా శిక్షణా

# స్వయం ఉపాధి శిక్షణకు చిరునామాలు - జనశిక్షణా సంస్థాన్‌లు

నేటి ఆధునిక, సాంకేతిక, వైజ్ఞానిక యుగంలోని పోటీ ప్రపంచంలో ముఖ్యంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో పారిశ్రామికీకరణ ఫలితంగా నానాటికి గ్రామీణ ప్రాంతాల నుండి నగర ప్రాంతాలకు, పట్టణాలకు జీవనోపాధికై తరలివచ్చే ప్రజల సంఖ్య పెరుగుతూ, వారికి నిరుద్యోగం, పేదరికం తీవ్రమైన సమస్యలుగా ఏర్పడుతున్నాయి. అట్టి వారికి వృత్తివిద్య శిక్షణా కార్యక్రమాల ద్వారా వారిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సాంకేతిక పద్ధతులకు సంబంధించిన అవగాహన, సామాజిక చైతన్యం పెంపొందించటానికి, తద్వారా వారిలో ఆత్మవిశ్వాసం కలిగించి, స్వయం ఉపాధి కల్పన పట్ల ఆసక్తి కలిగించవలసిన బాధ్యత నేటి ఆధునిక ప్రజాస్వామ్య ప్రభుత్వాల మీద వుంది.

ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రభుత్వాలు తమ మానవ వనరులను అభివృద్ధి చేసుకోవలసిన అవసరం వుంది. నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారికి ముఖ్యంగా నిరుద్యోగులకు, వయోజనులకు, మహిళలకు మరియు వివిధ వృత్తిపని వారికి సంబంధించిన వృత్తిపరమైన నైపుణ్యాలను, సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణ ద్వారా కలిగించి, వారి జీవనోపాధి అవకాశాలను మెరుగుపరుచుకొని స్వయం ఉపాధి ద్వారా ప్రయోజనం పొందటానికి భారతప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ వారి నియంత్రణలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో 'జనశిక్షణ సంస్థాన్'లు స్థాపించి స్వయం ఉపాధికి కృషి చేస్తుంది.

కార్యక్రమాలు నిర్వహించడం మొదలగునవి.

**జనశిక్షణా సంస్థాన్‌లు అందించే శిక్షణా కార్యక్రమాలు**

*కంప్యూటర్ మరియు ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ*

1. కంప్యూటర్ బేసిక్స్ 2. యం.ఎస్.ఆఫీస్

*ఎలక్ట్రానిక్ టెక్నాలజీ*

1. టి.వి.మెకానిజం 2. సెల్‌ఫోన్ సర్వీసింగ్, మెయింట్‌నెన్స్

*ఎలక్ట్రికల్ టెక్నాలజీ*

1. డొమెస్టిక్ అప్లయన్‌సిస్ మెయింట్‌నెన్స్ మరియు మెకానిజం
2. బేసిక్ ఎలక్ట్రిసిటి మరియు హౌస్ వైరింగ్

*మెకానికల్*

1. కుట్టు, ఎంబ్రాయిడరి మిషన్ రిపేర్ మరియు మెయింట్‌నెన్స్
2. పవర్‌స్ప్రేయర్ రిపేర్ మరియు మెయింట్‌నెన్స్

*ఆటోమొబైల్*

1. ఆటోమొబైల్ టెక్నిషియన్ ( 4 వీలర్)
2. ఆటోమొబైల్ టెక్నిషియన్ (2 వీలర్)
3. యల్.యం.వి.డ్రైవింగ్



Sthanika_BW_Feb15.indd 1 14/02/15 3:36 PM

*రిఫ్రిజిరేషన్ మరియు ఎయిర్ కండిషన్*

1. రిఫ్రిజిరేషన్ మరియు ఎయిర్ కండిషన్ మెయింట్‌నెన్స్

*ప్రింటింగ్ టెక్నాలజీ*

1. స్క్రీన్ ప్రింటింగ్
2. బుక్ బైండింగ్ మరియు ఆఫీస్ ఫైల్స్ తయారీ
3. ఫొటో లామినేషన్

*కటింగ్, టైలరింగ్, డ్రస్ మేకింగ్ మరియు డిజైనింగ్*

1. డ్రస్ మేకింగ్ మరియు డిజైనింగ్ 2. గార్మెంట్ మేకింగ్

*నిట్టింగ్ మరియు ఎంబ్రాయిడరీ*

1. షిటిల్ ఎంబ్రాయిడరి 2. హ్యాండ్ ఎంబ్రాయిడరి
3. ఊల్ నిట్టింగ్

*బ్యూటీ కల్చర్ మరియు హెల్త్‌కేర్*

1. బ్యూటి కల్చర్ మరియు హెల్త్‌కేర్

*కాటేజ్ ఇండస్ట్రీస్*

1. క్యాండిల్స్ తయారీ 2. క్లీనింగ్ పౌడర్, వాషింగ్ పౌడర్ తయారీ

*లిక్విడ్ బ్లూ మరియు ఫినాయిల్ తయారీ మరియు హ్యాండ్ క్రాఫ్ట్స్*

1. సాఫ్ట్‌టాయిస్ తయారీ 2. వెల్‌వెట్‌క్లాత్ బ్యాగ్స్ తయారీ
3. ఆర్టిఫిషియల్ ఫ్లవర్ బొకేలు తయారీ
4. జూట్ బ్యాగుల తయారీ 5. రెగ్జిన్ బ్యాగ్ తయారీ

*ఆర్ట్ డిజైనింగ్ మరియు పెయింటింగ్*

1. ఎంబోజింగ్ పెయింటింగ్ 2. పాట్ పెయింటింగ్
3. గ్లాస్ పెయింటింగ్

*బేకరి మరియు ఫుడ్ ప్రాసెసింగ్*

1. పచ్చళ్ళ తయారీ
2. పండ్లు,కూరగాయలు నిలువ చేయు విధానం మరియు పౌష్టికాహారం తయారీ

*టెక్స్‌టైల్ టెక్నాలజీ*

1. ఫ్యాబ్రిక్ పెయింటింగ్ 2. ఫ్రీ హ్యాండ్ పెయింటింగ్
3. బతిక్ పెయింటింగ్ 4. టై మరియు డై

*సెక్రటేరియల్ ప్రాక్టీస్*

1. స్పోకెన్ ఇంగ్లీష్

*ఇతరములు*

1. రబ్బరు స్టాంప్ తయారీ
2. డి.టి.పి.
3. ఇంటర్‌నెట్ మరియు ఇ-మెయిల్
4. డి.వి.డి, సి.డి ప్లేయర్ మరియు కేబుల్ టి.వి.మెకానిజం
5. మోటార్ మరియు ట్రాన్స్‌ఫార్మర్ రివైండింగ్
6. గ్యాస్ స్టౌవ్ రిపేరు మరియు నిర్వహణ
7. ట్రాక్టర్ రిపేరు మరియు నిర్వహణ
8. మగ్గం వర్క్
9. లీఫ్ ప్లేట్స్ మరియు కప్స్ తయారీ
10. శారీ రోలింగ్ మరియు పాలిషింగ్

పై కార్యక్రమాలే కాకుండా అభ్యర్థుల అవసరాలకు అనుగుణంగా స్వయం ఉపాధి చేపట్టటానికి వీలయ్యే ఎలాంటి వృత్తి విద్యా శిక్షణా కార్యక్రమమైనా అనుకూలతను బట్టి 'జన శిక్షణసంస్థాన్' చేపడుతుంది.

*రిజిస్ట్రేషన్ ఫీజు* : ప్రతి కోర్సుకు అభ్యర్థి రూ.10 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి.

*అభ్యర్థుల కనీస సంఖ్య :* ఏ శిక్షణా కార్యక్రమానికైనా 10 మందికి తక్కువ కాకుండా తమ పేర్లను అభ్యర్థులు దరఖాస్తు చేసుకుంటే ఆ శిక్షణా కార్యక్రమం వెంటనే ప్రారంభించబడుతుంది. అలా బ్యాచ్‌లుగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

*అర్హత మరియు వయస్సు :* కంప్యూటర్ కోర్సులకు 10 వ తరగతి మినహా ఇతర అన్ని కోర్సులు నేర్చుకొనడానికి విద్యార్హత, వయస్సుపై ఏ విధమైన నిబంధనలు లేవు.



*సర్టిఫికేట్స్ :* కోర్సులు పూర్తిచేసి, ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్స్ ఇస్తారు. అయితే అభ్యర్థులు తమ కోర్సులకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలలో 80 శాతం హాజరు తప్పనిసరిగా ఉన్నవారే ఈ సర్టిఫికెట్లు పొందటానికి అర్హులు. ఈ సర్టిఫికెట్ల వల్ల సమాజంలో గుర్తింపు, ఉపాధి అవకాశాలు పెరగడమే కాక, స్వయం ఉపాధి పథకాల ద్వారా ప్రభుత్వ మరియు బ్యాంక్‌ల నుండి ఆర్థిక సహాయం పొందేందుకు అవకాశం ఏర్పడుతుంది.

పైన నిర్ణయించబడిన ఫీజు 'జన శిక్షణ సంస్థాన్' ఆవరణలో నిర్వహించబడే శిక్షణకు మరియు 10 మంది అభ్యర్థులు గల బ్యాచ్‌కు మాత్రమే వర్తిస్తుంది. వివిధ ప్రాంతాలలో కార్యక్రమాలు నిర్వహించటానికి మరియు కనీస అభ్యర్థులు లేని కార్యక్రమానికి వసూలు చేసే ఫీజు డైరక్టరు నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లోని జనశిక్షణా సంస్థాన్‌ల చిరునామాలు, ఇతర వివరాలు క్రింది పట్టికలో చూపబడినవి. ఆసక్తి గల వ్యక్తులు సంబంధిత అధికారులను సంప్రదించి స్వయం ఉపాధి శిక్షణలు పొందవచ్చు.

**– జి. జయపాల్ రెడ్డి**
*కన్సల్‌టెంట్, అపార్డ్*



Sthanika_BW_Feb15.indd 2 14/02/15 3:36 PM

# తెలంగాణ రాష్ట్ర సమగ్ర సర్వే – సామాజిక, ఆర్థిక స్థితిగతులు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సమగ్ర కుటుంబ సర్వే-2014 'సమగ్ర' లెక్క తేలింది. తెలంగాణలో ప్రజల జీవన పరిస్థితి, సామాజిక, ఆర్థిక స్థితిగతుల విషయాలు బయటపడ్డాయి. బంగారు తెలంగాణ సాధనలో ప్రజలకు తీర్చాల్సిన అవసరాలు ప్రభుత్వానికి స్పష్టత వచ్చేందుకు చేపట్టిన సమగ్ర సర్వే గణాంకాలు వెల్లడయ్యాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సమగ్ర సర్వే ప్రభుత్వం ఆగస్టు 19న నిర్వహించింది.

ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా సమర్థవంతంగా సర్వే నిర్వహించి రికార్డు సృష్టించింది. ఆ సర్వే లెక్కలు పరిశీలిస్తే భవిష్యత్తులో ప్రభుత్వం చేపట్టే ప్రజా, సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు భావి తెలంగాణ నిర్మాణానికి ఇవి ప్రామాణికం కానున్నాయి.

## కుటుంబాలు కోటి

రాష్ట్రంలో కోటికిపైగా కుటుంబాలున్నట్టు లెక్క తేలింది. రాష్ట్ర వ్యాప్తంగా 1,01,93,027కుటుంబాలుండగా, ఇందులో 91,38,646 కుటుంబాలు సమగ్ర సర్వేలో పాల్గొని తమ పూర్తి వివరాలను ప్రభుత్వానికి అందించాయి. మరో 9,92,265 కుటుంబాలు పూర్తి సమాచారం సమర్పించలేదు. వీటిలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 19.43 లక్షల కుటుంబాలున్నట్లు తేలింది. రాష్ట్రంలోని మొత్తం కుటుంబాల్లో 20% గ్రేటర్‌లోనే నివసిస్తున్నట్టు సర్వేలో స్పష్టమయింది.

రాష్ట్రంలో అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 16,56,109 కుటుంబాలు ఉండగా, అత్యల్పంగా నిజామాబాద్ జిల్లాలో 6,96,994 కుటుంబాలు ఉన్నాయి. జనాభా విషయానికి వస్తే రాష్ట్రంలో 3,63,37,160 జనాభా ఉంది. పురుషుల కంటే మహిళలు ఎక్కువగా ఉన్నారు..

## సమగ్ర సర్వేలో తేలిన గణాంకాలు ఇలా ఉన్నాయి

- ✯ రాష్ట్ర వ్యాప్తంగా 1,01,93,027 కుటుంబాలు ఉండగా, ఇందులో 88,85,514 (87.17%) కుటుంబాలు హిందువులు, 11,22,023 (11.01%) కుటుంబాలు ముస్లింలు, 1,29,107 (1.27%) కుటుంబాలు క్రిస్టియన్లు, 15,035 (015%) కుటుంబాలు సిక్కులు, 5,726 (0.06%) కుటుంబాలు జైనులు, 4,890 (0.05%) కుటుంబాలు బౌద్ధులు, 22,719 (0.22%) కుటుంబాలు ఇతరులవి ఉన్నాయి.
- ✯ మొత్తం 3,63,37,160 జనాభా ఉండగా, 63,60,158 (17.50%) మంది షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు), 36,02,288 (9,91%) షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు), 1,85,61,856 (51.08%) బీసీలు,

**జిల్లాల వారీగా కుటుంబాలు - జనాభా**

| జిల్లా | కుటుంబాలు | జనాభా | పురుషులు | మహిళలు | ట్రాన్స్‌జండర్ | డిక్లరేషన్ ఇచ్చిన కుటుంబాలు |
|---|---|---|---|---|---|---|
| ఆదిలాబాద్ | 8,16,948 | 28,24,953 | 14,08,358 | 14,12,087 | 4,508 | 7,74,717 |
| హైదరాబాద్ | 9,76,765 | 37,94,218 | 19,21,079 | 18,66,550 | 6,589 | 6,77,096 |
| కరీంనగర్ | 12,02,074 | 38,38,323 | 19,08,592 | 19,24,109 | 5,622 | 11,36,450 |
| ఖమ్మం | 8,31,022 | 26,23,072 | 13,01,834 | 13,16,784 | 4,454 | 7,53,997 |
| మహబూబ్‌నగర్ | 9,67,013 | 42,84,024 | 21,57,520 | 21,20,600 | 5,904 | 8,77,344 |
| మెదక్ | 8,52,083 | 30,92,584 | 15,45,391 | 15,42,060 | 5,133 | 7,78,079 |
| నల్లగొండ | 11,02,609 | 35,95,203 | 18,07,066 | 17,82,789 | 5,348 | 10,59,402 |
| నిజామాబాద్ | 6,96,994 | 24,67,212 | 11,72,910 | 12,90,582 | 3,820 | 6,51,201 |
| రంగారెడ్డి | 16,56,109 | 61,36,368 | 31,03,804 | 30,21,599 | 10,965 | 14,01,634 |
| వరంగల్ | 10,91,410 | 36,46,955 | 18,21,534 | 18,19,500 | 5,921 | 10,28,706 |
| **మొత్తం** | **1,01,92,027** | **3,63,03,012** | **1,81,48,088** | **1,80,96,660** | **58,264** | **91,38,646** |
| శాతం | **100** | **100** | **49.99** | **49.85** | **0.16** | **89.66** |



Sthanika_BW_Feb15.indd 3 14/02/15 3:36 PM

78,12,858 (21.50%) ఓసీలు, 52,53,710 (14.46%) మైనారిటీల జనాభా ఉన్నట్లు సర్వేలో లెక్క తేలింది.

- ★ రాష్ట్రంలో మొత్తం 5,01,643 మంది వికలాంగులు ఉన్నట్లు గుర్తించగా, ఇందులో 3,02,364 మందికి అంగవైకల్యం (60%) ఉంది. ఇక 65,199 మంది (13%) అంధులు, 66,469 మంది (13%) మూగ, చెవిటి వారు, 5,751 మంది (1%) మరుగుజ్జులు, 5,933 మంది (1%) కుష్టురోగులు, 55,927 మంది (11%) మానసిక వికలాంగులు ఉన్నట్లు సర్వేలో వెల్లడైంది.
- ★ రాష్ట్రంలోని మొత్తం కుటుంబాల్లో ఒకే మహిళ ఉన్న కుటుంబాలు 8,29,800 (8.14%), మహిళలే కుటుంబ యజమానిగా ఉన్న కుటుంబాలు 18,48,208 (18.13%), ఒకే వ్యక్తి ఉన్న కుటుంబాలు 8,55,913 (8.40%), ఇద్దరు వ్యక్తులు గల కుటుంబాలు 20,06,077 (19.68%), నలుగురు సభ్యులుగల కుటుంబాలు 31,37,700 (30.78%), ఐదుగురు సభ్యులుగల ఉటుంబాలు 14,26,922 (14%), ఆరుగురి కంటే ఎక్కువ సభ్యులు గల కుటుంబాలు 3,56,393 (3.50%) ఉన్నాయి.
- ★ రాష్ట్రంలోని మొత్తం జనాభాలో 4,007 మంది (0.01%) అనాథలు/దిక్కులేని వారు, 9,70,522 మంది (2.67%) శాశ్వత గూడు లేకుండా సంచార జీవితం గడుపుతున్నట్లు సర్వేలో తేలింది. 20,856 మంది (0.06%) సంచార జీవితం గడుపుతున్నప్పటికీ ఎక్కడో ఒక చోట ఇల్లు ఉందని తేలింది. అలాగే 1,16,304 మంది (0.32%) మహిళలు (30 ఏళ్ళ పైబడిన వారు) ఒంటరి జీవితాలు గడుపుతుండగా, 16,22,133 మంది (4.47%) మహిళలు వితంతువులు/భర్తలు వదిలేసిన వారుగా జీవనం సాగిస్తున్నారు. 22,950 మంది (0.06%) పారిశుద్ధ్య కార్మికులున్నట్లు సర్వేలో తేలింది.
- ★ మొత్తం జనాభాలో 7,11,857 మంది (1.96%) వివిధ రకాల తీవ్రమైన వ్యాధులతో బాధపడుతుండగా, వారిలో క్యాన్సర్‌తో 32,329 మంది (4%), గుండె సంబంధ వ్యాధులతో 1,17,888 మంది (16%), క్షయవ్యాధితో 30,988 మంది (4%), కుష్టువ్యాధితో 5,800 (1%), పక్షవాతంతో 68,954 మంది (9%), ఎయిడ్స్‌తో 10,638 (3%), అస్తమాతో 75,114 మంది (10%), ఫ్లోరోసిస్ వ్యాధితో 65,903 మంది (9%), మూర్ఛవ్యాధితో 41,190 మంది (5%), ఫైలేరియాతో 36,236 మంది (5%), ఇతర వివిధ రకాల వ్యాధులతో 2,73,945 మంది (36%) బాధపడుతున్నట్లు గుర్తించారు.
- ★ మొత్తం కుటుంబాల్లో 7,05,478 కుటుంబాలు (7%) ఆదాయం పన్ను చెల్లిస్తుండగా, 71,15,229 కుటుంబాలకు (70%) బ్యాంకు ఖాతాలున్నట్లు తేలింది. 12,56,300 కుటుంబాలు (12%) పోస్టాఫీసు ఖాతాలు కలిగి ఉన్నాయి. 35,30,927 కుటుంబాలు (35%) స్వయం సహాయక సంఘాల్లో సభ్యత్వం కలిగి ఉన్నాయి.
- ★ మొత్తం జనాభాలో 15,55,009 మంది (4.28%) వివిధ రకాల ఉద్యోగాలు చేస్తుండగా, అందులో 3,15,534 మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు (0.87%), 1,49,865 మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు (0.41%), 1,19,193 మంది రాష్ట్ర ప్రాజెక్టు ఎంప్లాయీస్ (0.53%) ఉన్నారు. 7,79,738 మంది ప్రైవేటు ఉద్యోగులు / నెల సరి వేతనం పొందేవారిగా (2.15%) గుర్తించారు.
- ★ మొత్తం కుటుంబాల్లో 22,78,182 కుటుంబాలు (22%)కు ద్విచక్ర వాహనాలు, 1,16,792 కుటుంబాల (1%) కు త్రిచక్ర వాహనాలు, 3,00,184 కుటుంబాలకు (3%) ట్రాక్టరు తదితర వ్యవసాయ అనుబంధ యంత్రాలు ఉన్నట్లు తేలగా, 70,755 కుటుంబాలకు (1%) కు ఎయిర్ కండిషన్ మెషీన్లు ఉన్నట్లు స్పష్టమైంది.
- ★ మొత్తం కుటుంబాల్లో 3,24,312 కుటుంబాలు (3%) తాత్కాలిక/ప్లాస్టిక్ షీట్లతో కూడి పై కప్పుల ఇండ్లలో నివసిస్తుండగా,3,24,100 కుటుంబాలు (3%), గుడిసెల్లో 7,41,492 కుటుంబాలు (7%) పెంకుటిళ్లు, సిమెంటు రేకులు, తదితర పైకప్పులు ఉన్న ఇండ్లలో నివసిస్తున్నారు. 46,78,865 కుటుంబాలు (46%) ఆర్‌సీసీ పైకప్పు ఉన్న ఇండ్లలో ఉంటున్నారు. 24,90,594 కుటుంబాలకు (24%) సొంత ఇండ్లు ఉండగా, 24,58,381 కుటుంబాలు (24%) కిరాయి ఇండ్లలో నివాసం ఉంటున్నారు.
- ★ 42,10,019 ఇండ్లలో (41%) లో వ్యక్తిగత మరుగుదొడ్లు లేవు. 14,49,462 ఇండ్లకు (14%) విద్యుత్తు సౌకర్యం లేదు. 45,02,101 కుటుంబాలు (44%) ఒకే గది, 32,25,932 కుటుంబాలు (32%) రెండు గదులు, 12,92,764 కుటుంబాలు (13%) మూడు గదులు, 6,82,699 కుటుంబాలు (7%) నాలుగు గదులు, ఆపై గదులు ఉన్న ఇండ్లలో నివాసం ఉంటున్నారు. 12,30,406 కుటుంబాలు (12%) ప్రభుత్వ సాయంతో ఇండ్ల నిర్మాణం చేసుకున్నట్లు సర్వేలో తేలింది.
- ★ మొత్తం కుటుంబాల్లో 32,65,508 కుటుంబాల (32.04%) కు సొంత భూములు ఉన్నాయి. 69,19,506 కుటుంబాల (67.88%) కు భూమి లేదని, 9,67,418 కుటుంబాల (9.49%)కు ఎకరం లోపు సొంత భూమి ఉన్నట్లు స్పష్టమైంది. 6,83,244 కుటుంబాల (6.70%)కు 1-2 ఎకరాలు, 5,73895 కుటుంబాల (5.63%)కు 2-3 ఎకరాలు, 3,62,222 కుటుంబాల (3.55%)కు 3-4 ఎకరాలు, 3,00,991 కుటుంబాల (2.95%)కు 4-5 ఎకరాల భూమి ఉన్నట్లు గుర్తించారు. 6,84,014 కుటుంబాల (6.71%) కు ఐదెకరాలకు పైగా సొంతభూమి ఉన్నట్లు తేలింది.
- ★ రాష్ట్రంలో మొత్తం కుటుంబాల్లో 1,83,627 కుటుంబాల (2%)కు చెరువుల నీరే శరణ్యంగా మారిందని స్పష్టమైంది. 4,14,149 కుటుంబాల (4%) కు పబ్లిక్ (సామాజిక) బావులు, 9,40,881 కుటుంబాల (9%)కు చేతిపంపులు, 31,58,734 కుటుంబాల (31%)కు రక్షిత మంచినీటి పథకాల సొంత నల్లాలు, 36,07,295 కుటుంబాలకు (35%) పబ్లిక్ నల్లాలు, 3,43,061 కుటుంబాలకు (3%) సొంతబోర్లు, 8,16,502 కుటుంబాలకు (8%) బావులు, 4,48,079 కుటుంబాలకు (4%) క్యాన్ల నీరే దిక్కయింది.
- ★ రాష్ట్రంలో 69,13,458 ఎకరాలకు సాగునీటి సౌకర్యం ఉండగా, ఇందులో 14,03,791 ఎకరాలు (20%) చెరువులు, కుంటలతో... 28,49,489 ఎకరాలు (41%) బోర్ల ద్వారా, 8,97,644 ఎకరాలు (13%) కాల్వల ద్వారా 15,85,353 ఎకరాలు (23%) బావుల క్రింద, 1,77,179 ఎకరాలు (3%) ఎత్తిపోతల పథకాలతో సాగవుతున్నట్లు తేలింది.
- ★ రాష్ట్రంలో మొత్తం 37,62,032 పశువులు, 40,63,594 గొర్రెలు/మేకలు, 1,57,48,975 కోళ్లు, 4,69,489 పందులు, 3,97,881 ఇతర పక్షులు, జంతువులు ఉన్నట్లు తేలింది.

***- జి.ఓ.టి.***



Sthanika_BW_Feb15.indd 4 14/02/15 3:36 PM

# పంచాయితీలకు అధికారాలు వికేంద్రీకరణ

**చేసింది చెప్పుకోవడం చాలా సులభం. కానీ చెప్పింది చేయడం ఎంతో కష్టం. అది అందరికీ సాధ్యమయ్యే పనికాదు. అందుకే మాట ఇచ్చే ముందు అన్ని కోణాల్లో ఆలోచించాలి. అందులోనూ కీలకమైన పదవుల్లో ఉన్నవారు మరింత జాగ్రత్తలు తీసుకోవాలి. పంచాయితీరాజ్ వ్యవస్థలో సమూల మార్పులు చేసి మరింత పటిష్టతకు చర్యలు చేపట్టనున్నట్లు తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు ప్రకటించారు. తదనుగుణంగా అడుగులు వేయాలని సూచించారు.**

పంచాయితీస్థాయిలో గ్రామ ప్రభుత్వాల ఏర్పాటు దిశగా అడుగు వేయడం వాస్తవంగా ఎంతో శుభపరిణామం. ఇందుకోసం కొత్త చట్టాన్ని కూడా రూపకల్పన చేయబోతున్నారు. కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాన్ని అధ్యయనం చేసి క్షేత్రస్థాయి నుంచి వచ్చే సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకొని కొత్త చట్టం తీసుకు రాబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. అది అధికార వికేంద్రీకరణ శ్రీకారం చుట్టబోతున్నట్లు గ్రామాభివృద్ధికోసం పనిచేస్తున్న ఇరవై తొమ్మిది ప్రభుత్వ శాఖల సిబ్బందిని ఉద్యోగులను గ్రామ పంచాయితీ పరిధిలోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

ప్రస్తుతం తెలంగాణాలో దాదాపు ఎనిమిది వేలకు పైగా గ్రామ పంచాయితీలు ఉండగా, మరో 1200 తండాలను గ్రామ పంచాయితీగా మార్చబోతున్నారు. మొత్తం ఈ గ్రామ పంచాయితీలన్నింటిలోనూ గ్రామ ప్రభుత్వాలు ఏర్పాటుకు ప్రయత్నాలు ఆరంభమయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమానికి కొందరికి ఇబ్బంది కలిగించినా, ప్రజాస్వామ్యవాదులు మాత్రం స్వాగతం పలుకుతున్నారు. అయితే గ్రామ ప్రభుత్వాలు ఏర్పాటు ఆచరణలో సాధ్యమేనా? గతంలో విధంగా తమ అధికారాలకు ఎక్కడ ముప్పు వస్తుందనే భయంతో కొందరు ప్రజా ప్రతినిధులు మోకాళ్లడ్డకుండా ఉంటారా? తదితర ప్రశ్నలు సవాళ్ళుగా ఉన్నాయి.

గతంలో చేసిన ప్రయత్నాలన్నీ కాగితాలకే పరిమితమైపోయాయి. రెండు దశాబ్దాల క్రితం ఒకసారి గ్రామ సర్పంచులకు అధికారం ఇచ్చేందుకు పెద్ద ప్రయత్నమే జరిగింది. అధికారాలన్నీ గ్రామాలకు ఇస్తే ఇక తమను ఎవరు అడుగుతారని, తమ ప్రాముఖ్యత పూర్తిగా తగ్గిపోతుందని అది పార్టీకి నష్టం చేస్తుందని కొందరు బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధులే అడ్డుకున్నారు. ఏదిఏమైనా తెలంగాణ ప్రభుత్వం పెద్ద ప్రయత్నమే చేస్తున్నది.

అసలు పంచాయితీరాజ్ వ్యవస్థకు భారతదేశంలో సుదీర్ఘ చరిత్ర ఉంది. చంద్రగుప్తుడి కంటే ముందునుంచే గ్రామాలు, గ్రామ వ్యవస్థ ఏదో ఒక రూపంలో అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామ సభలుండేవి. ఆ సభల నిర్ణయాన్ని ప్రజలు శిరసావహించేవారు. ఆనాటి రాజరికపు వ్యవస్థ కూడా ఎంతో ప్రాముఖ్యతనిచ్చేది. ఎంతోకాలంగా కొనసాగుతున్న ఈ వ్యవస్థను ఆనాటి బ్రిటీష్ పాలకులు గుర్తించి 1882 లో బ్రిటీష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్ రిప్పన్ స్థానిక సంస్థలకు ప్రతిపత్తిని కల్పించారు. గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామ స్వరాజ్య లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు.

1952లో మొదటి పంచవర్ష ప్రణాళికలోనే కేంద్ర ప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దాదాపు 100 గ్రామాలను సుమారు లక్ష జనాభాతో ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసి సామాజికాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇలా కొంతకాలం కొనసాగిన తర్వాత ఏ మేరకు లక్ష్యసాధనలో ఈ ప్రణాళికలు గ్రామీణులకు ఉపయోగడుతున్నాయనే తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు 1957లో ఒక కమిటీని వేశారు. బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన ఈ బృందం దేశంలోని అనేక ప్రాంతాలను పర్యటించి సమగ్రంగా పరిశీలించిన అనంతరం 1958లో ఒక నివేదిక సమర్పించింది.

గ్రామీణాభివృద్ధికి అవసరమైన నిర్ణయాలు తీసుకునే అధికారం, స్వేచ్ఛ, స్థానిక సంస్థలకు ఉండాలని, అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని తదితర స్పష్టమైన సూచనలు చేసింది. ఆ సూచనల మేరకే దేశంలో మొదటిసారిగా రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మూడెంచల విధానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తర్వాత 1964 గ్రామ పంచాయితీల చట్టం, 1985లో సమితిలను రద్దు చేయడం 1978 అశోక్ మెహతా కమిటీ సూచన మేరకు 1986 మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజాపరిషత్ ఏర్పాటు ఇలా పంచాయితీరాజ్ వ్యవస్థలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి.

ఎన్ని కమిటీలు వేసినా, మరెన్ని సూచనలు చేసినా అధికార వికేంద్రీకరణలో మాత్రం మొదటినుంచి అధికారంలో ఉన్న పెద్దలు జాగ్రత్తపడుతూ వచ్చారు. పంచాయితీరాజ్ వ్యవస్థను నామమాత్రంగా చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తూనే వస్తున్నారు. విద్యా కమిటీలు, సాగునీటి సంఘాలు, తదితర కమిటీలను పంచాయితీలకు సమాంతరంగా ఏర్పాటు చేసి సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. ఆశ్చర్యకరంగా గ్రామాభివృద్ధికి ఉద్దేశించిన అనేకపథకాలు వారి ప్రమేయం లేకుండానే జరిగిపోతున్నాయి. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని కేంద్రం ముందు గావు కేకలు పెట్టిన రాష్ట్ర నాయకులు స్థానిక సంస్థలకు అధికారాలు ఇవ్వడానికి వెనుకాడటం ఎంత అసమంజసమో ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా అందరూ చేయూతనివ్వాల్సిన అవసరం ఉంది.

పై అంశాలన్నింటిని గ్రహించి తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి శ్రీ కె. తారక రామారావు నూతన పంచాయితీ రాజ్ చట్టం ద్వారా గ్రామంలో అధికార వికేంద్రీకరణను సాధ్యం చేయడానికి శ్రీకారం చుట్టారు. తద్వారా సమర్థవంతమైన గ్రామ పంచాయితీ వ్యవస్థ ఏర్పడి సుస్థిర అభివృద్ధి దిశలో పయనిస్తుందని ఆశిద్దాం . . .

◆



Sthanika_BW_Feb15.indd 5 14/02/15 3:36 PM

జిల్లా ప్రజాపరిషత్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి, మౌలిక వసతులు సమకూర్చడానికి జిల్లా అభివృద్ధికి జిల్లా ప్రజాపరిషత్ సమావేశాలు ఏర్పాటు చేసి చర్చించి తగు నిర్ణయాలు చేయవలసిన అవసరం ఉంది. జిల్లా అధికారులతో సమీక్షలు నిర్వహించి అమలు జరుగుతున్న పథకాలు తీరు తెన్నులు, చేపట్టవలసిన కార్యక్రమాలు గురించి నిర్ణయాలు చేయడం జరుగుతుంది.

ఈ కార్యక్రమాలు నిర్వహించడం కోసం తరచుగా సమావేశాలు నిర్వహించబడతాయి. అలాగే స్థాయి సంఘాల సమావేశాలు నిర్వహించబడతాయి.

జిల్లా ప్రజాపరిషత్ సమావేశాలకు 1) జిల్లా పరిషత్ సభ్యులను 2) శాశ్వత ఆహ్వానితులను నోటీసు అందజేయడం ద్వారా ఆహ్వానిస్తారు. అధ్యక్షులవారు అవసరాన్ని బట్టి ప్రత్యేక ఆహ్వానితులను కూడా సభకు ఆహ్వానిస్తారు.

✦ జిల్లా కలెక్టర్

✦ జిల్లాలోని మండల ప్రజాపరిషత్ అధ్యక్షులందరు

శాశ్వత ఆహ్వానితులు సమావేశ చర్చలలో పాల్గొనవచ్చును. కానీ ఓటు చేయుటకు హక్కులేదు.

**3) ప్రత్యేక ఆహ్వానితులు (సెక్షను -189)**

ప్రత్యేక ఆహ్వానితులు సమావేశాలలో మాట్లాడటానికి హక్కు ఉంటుంది. కానీ ఓటు చేయటానికి అధికారం లేదు. ఛైర్‌పర్సన్ ఏదేని విషయం గురించి అనుభవం, విషయ పరిజ్ఞానముండి, ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేనటువంటి వ్యక్తిని సంప్రదింపుల కోసం సమావేశానికి ఆహ్వానించవచ్చును.

### జిల్లా ప్రజాపరిషత్ సమావేశాలు

జిల్లా ప్రజాపరిషత్ ముందుగా నిర్ణయించుకున్న తేదీలలో నెలకొకసారి సమావేశమై కార్యక్రమాలను నిర్వహించుకోవాలి. జిల్లా ప్రజాపరిషత్ ఛైర్‌పర్సన్ ఎన్నిసార్లు కావాలనుకుంటే అన్నిసార్లు సమావేశం ఏర్పరచవచ్చు. (రూల్ -2(1))

# జిల్లా ప్రజాపరిషత్ సమావేశాలు - నిర్వహించే విధానం

***(జీ.ఓ.యం.యస్. నెం. 218 పి.ఆర్ & ఆర్.డి. (మండల్-iii) శాఖ తేదీ 31-3-95)***

**జిల్లా ప్రజాపరిషత్ సమావేశాలకు హాజరయ్యే సభ్యులు మరియు ఆహ్వానితులు**

**1) జిల్లా ప్రజాపరిషత్ సభ్యులు (సెక్షన్లు - 177)**

✦ జడ్.పి.టి.సి. సభ్యులు (సెక్షన్ 179) క్రింద ఎన్నుకొనబడిన సభ్యులు)

✦ ఎం.ఎల్.ఎ.లు

✦ పార్లమెంటు సభ్యులు

✦ రాజ్యసభ సభ్యుడు

✦ జిల్లాలో ఓటరుగా నమోదు అయిన శాసనమండలి సభ్యులు

✦ ఇద్దరు కో - ఆప్టెడ్ సభ్యులు

**2) శాశ్వత ఆహ్వానితులు (సెక్షన్లు -188)**

✦ ఛైర్ పర్సన్, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటి

✦ ఛైర్ పర్సన్, జిల్లా గ్రంధాలయ సంస్థ

✦ ఛైర్ పర్సన్, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు

అయితే గత సమావేశం జరిగిన 90 రోజులలోగా తదుపరి సమావేశానికి ఛైర్‌పర్సన్ సమ్మతిని ఇవ్వనిచో, జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి తనకు తానే సమావేశాన్ని ఏర్పాటు చేసి అట్టి నోటీసును సభ్యులకు, శాశ్వత ఆహ్వానితులకు పంపుతూ ఆ సమాచారాన్ని ఛైర్‌పర్సన్‌కు తెలపాలి. (రూల్ -2 (2))

అంతేకాకుండా ముఖ్య కార్యనిర్వహణాధికారి గత సమావేశం జరిగిన 90 రోజులలో తిరిగి సమావేశాన్ని ఏర్పాటు చేయడంలో విఫలమైతే ఆయన అందుకుగాను క్రమశిక్షణా చర్యలకు గురిఅవుతారు. (రూల్ -2 (2))

**ఛైర్ పర్సన్ లేదా ఆ పదవి నిర్వహిస్తున్న వ్యక్తి సమావేశాలను నిర్దిష్ట సమయానికి నిర్వహించక పోయిన పదవిని కోల్పోవుట : (సెక్షన్ -193(6))**

జిల్లా ప్రజాపరిషత్ సమావేశం ప్రతి 90 దినాలలో కనీసం ఒకసారి జరుగునట్లుగా ఆ జిల్లా ప్రజాపరిషత్ సమావేశం ఏర్పాటు చేయటం, ఆ ఛైర్‌పర్సన్ లేక అట్టి వ్యక్తి ఆ కర్తవ్యం నిర్వహించని ఫలితంగా సదరు 90 దినాల కాలపరిమితిలో లేక అట్టి కాలపరిమితికి వెనువెంటనే వచ్చే ముప్పై దినాలలో సమావేశమేదీ జరగనిచో ఛైర్‌పర్సన్‌గా ఉండటానికి



Sthanika_BW_Feb15.indd 6 14/02/15 3:36 PM

అర్హత కోల్పోవును. అట్టి తేదీ నుండి ఒక సంవత్సర కాలం పాటు ఛైర్‌పర్సన్‌గా ఎన్నిక కావటం లేక ఛైర్ పర్సన్ అధికారం విని యోగించటానికి అర్హులు కారు.

అయితే పైన పేర్కొన్న 90 దినాల కాలాన్ని లేక సందర్భానుసారంగా ముప్పై దినాల కాలాన్ని లెక్కించటంలో సాధారణ సెలవు దినాన్ని వదిలివేయాలి.

రాష్ట్ర శాసనసభ గానీ, పార్లమెంటు ఉభయ సభలలో ఏదిగానీ సమావేశం అవుతున్న రోజులలో జిల్లా ప్రజాపరిషత్ ఎట్టి సమావేశం జరపరాదు (రూల్ -3).

అయితే జిల్లా ప్రజాపరిషత్ గత సమావేశం జరిగి, 90 రోజులలో మరొక సమావేశం నిర్వహించబడకుండా కాలం దాటిపోయే సందర్భంలో శాసన సభ గానీ పార్లమెంటు ఉభయ సభలలో ఏదిగానీ సమావేశం జరుగుచున్ననూ జిల్లా ప్రజాపరిషత్ సమావేశం సెలవు దినాలలో ఏర్పాటు చేయవచ్చును.

**సమావేశం నిర్వహించడంలో పాటించవలసిన కొన్ని ముఖ్యమైన విషయాలు:**

- జిల్లా ప్రజాపరిషత్ సమావేశాలు /స్థాయి సంఘాల సమావేశాలు జిల్లా ప్రజాపరిషత్ ప్రధాన కార్యాలయంలోనే నిర్వహించాలి. (రూల్-4 (1))
- సాధారణంగా ప్రభుత్వ సెలవు దినాలలో సమావేశాలు నిర్వహించకూడదు.
- సమావేశం జరిగే తేదీ, సమయం, స్థలం, సమావేశం ఎజెండాతో పాటు నోటీసు ఆయా సమావేశాలకు నిర్దేశించిన గడువులోపు సభ్యులకు ఇవ్వకుండా ఏ సమావేశము నిర్వహించరాదు.

## సమావేశం తేదీ నిర్ణయించడం

సమావేశం జరిగే తేదీ, సమయం, స్థలం ఛైర్‌పర్సన్‌గా నిర్ణయిస్తారు. ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎజెండాతో సమావేశం నోటీసు సభ్యులకు అందజేస్తారు.

**సమావేశం ఎజెండా : (రూల్ -5)**

సమావేశం ఎజెండాను ఛైర్‌పర్సన్‌తో సంప్రదించి ముఖ్య కార్యనిర్వహణాధికారి తయారు చేస్తారు. ఎజెండాకు సంబంధించిన ప్రతి అంశం, ఆ అంశానికి సంబంధించిన నోట్సు ముఖ్య కార్యనిర్వహణాధికారి తెలుగులో తయారు చేసి ఛైర్‌పర్సన్‌తో చర్చించి సమావేశం అజెండా ఖరారు చేస్తారు. ముఖ్య కార్యనిర్వహణాధికారి ఉద్దేశ్యంలో ఏదైనా అంశం జిల్లా ప్రజాపరిషత్ పరిశీలించాలని భావించిన యెడల ఆ అంశాన్ని ఎజెండాలో చేర్చుతారు. ఛైర్‌పర్సన్ తెలియజేసిన ఏ అంశాన్నయినా ఎజెండాలో చేరుస్తారు.

సమావేశం రోజు నిర్వహించవలసి ఉన్న కార్యక్రమాలను క్రింది తెలిపిన క్రమంలో తయారు చేసుకోవాలి. ఇదే సమావేశం ఎజెండా.

**ఎజెండా :**

- అధికారిక సమాధానాలను ఆశించే ప్రశ్నలు
- మొదటిసారి జిల్లా ప్రజాపరిషత్ సమావేశంలో ఉంచే పత్రాలు (వీటిపై ఆ రోజు చర్చ జరగటానికి వీలులేదు)
- జిల్లా ప్రజా పరిషత్‌కు సంబంధించి స్టాండింగు కమిటీల సభ్యుల ఎన్నిక
- అధ్యక్షత వహిస్తున్న సభ్యునిచే ప్రవేశపెట్టబడే కార్యాలయ సంబంధిత విషయాలు
- వ్యవహార క్రమంలో మార్పుకోరుతూ ప్రవేశపెట్టే ఏదైనా తీర్మానం జిల్లా పరిషత్ స్టాడింగ్ కమిటీల ప్రొసీడింగ్స్
- తీర్మానాలు
- ఇతర ఆఫీసు విషయాలు

## వివిధ సమావేశాలు

సమావేశాలు 4 రకాలుగా విభజించవచ్చు. అవి 1) సాధారణ సమావేశం 2) అత్యవసర సమావేశం 3) ప్రత్యేక సమావేశం 4) అభ్యర్థన సమావేశం (రిక్విజషన్ సమావేశం)

***1) సాధారణ సమావేశం :*** సమావేశం జరిగే తేదీ, సమయం, స్థలం తెలుపుతూ అందుతో పాటు సమావేశం ఎజెండాతో సభ్యులకు శాశ్వత ఆహ్వానితులకు ఆరు (6) స్పష్టమయిన (సమావేశంనోటీసు అందిన తేదీ, సమావేశం తేదీ మినహాయించి) రోజుల ముందు నోటీసు ఇవ్వాలి. (రూల్-4 (1)).

***2) అత్యవసర సమావేశం :*** అత్యవసర సందర్భంలో ఛైర్‌పర్సన్ భావించిన యెడల రెండు (2) స్పష్టమయిన రోజుల నోటీసుతో సమావేశం ఏర్పాటు చేయవచ్చును (రూల్ -4 (2))

***3) ప్రత్యేక సమావేశం :*** ఏదైనా ఒక ప్రత్యేక విషయాన్ని చర్చించి నిర్ణయం తీసుకోవడానికి ఏర్పాటు చేసే సమావేశం.

ఉదా॥ 1) బడ్జెట్ 2) ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నిక 3) అ విశ్వాస ప్రకటన. ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయటానికి సభ్యులకు, శాశ్వత ఆహ్వానితులకు ఏడు (7) పూర్తి రోజుల ముందు ఎజెండాతో నోటీసు పంపాలి. స్పష్టంగా ఏడు (7) దినాలు ముందు నోటీసు లేకుండా ఎందు నిమిత్తమై జరుగుతున్నదో తెలుపకుండా స్పష్టంగా స్థలం, సమయంతో సహా సమావేశం తేదీని విడివిడిగా ప్రతి సభ్యునికి సమాచారం ఇవ్వకుండా ఏ ప్రత్యేక సమావేశము నిర్వహించడానికి వీలులేదు.

***4) అభ్యర్థన సమావేశం (రిక్విజిషన్ సమావేశం) : (రూల్ - 6 (1))***

- జిల్లా పరిషత్తులో అప్పుడు ఉన్న సభ్యులతో 1/3 వంతు మంది సభ్యులు సంతకం చేసి లిఖిత పూర్వకంగా అభ్యర్థనతో ఏదైనా ఒక అంశాన్ని చర్చించడానికి తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కోరినప్పుడు ఛైర్‌పర్సన్ అందుకుగాను ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. (రూల్-6(1)
- ప్రత్యేక సమావేశానికి అభ్యర్థన అందిన మూడు రోజులలోగా ఛైర్‌పర్సన్ సమావేశాన్ని ఏర్పాటు చేయనట్లయితే అభ్యర్థనపై సంతకం చేసిన సభ్యులు సమావేశాన్ని రూల్-7 నిబంధనలకు లోబడి తామే ఏర్పాటు చేసుకోవచ్చు. (రూల్-6(3))
- రూల్ -7 ప్రకారం ఏడు దినాల (నోటీసు అందించిన తేదీ, సమావేశం తేది మినహా) ముందు నోటీసు లేకుండా,



Sthanika_BW_Feb15.indd 7 14/02/15 3:36 PM

ఎందునిమిత్తం సమావేశం జరుగుచున్నదో తెలుపకుండా స్పష్టంగా స్థలం, సమయంతో సహా సమావేశం తేదీని విడివిడిగా ప్రతి సభ్యునికి సమాచారం ఇవ్వకుండా ఏ ప్రత్యేక సమావేశం జరగడానికి వీలులేదు. (రూల్ - 7(1))

- ✦ సంతకం చేసి లిఖిత పూర్వక అభ్యర్థన ద్వారా ప్రత్యేక సమావేశాన్ని కోరిన సభ్యులు ఇతర సభ్యులకు విడివిడిగా పంపే డ్రాఫ్టు నోటీసును ముఖ్య కార్యనిర్వహణాధికారి ధృవీకరించాలి. (రూల్ -6(2)
- ✦ సక్రమంగా ఏర్పాటయిన జిల్లా ప్రజాపరిషత్ సమావేశాన్ని మొత్తం సభ్యులలో కనీసం సగం మంది కోరితే తప్ప మరో తేదీకి వాయిదా వేయడానికి వీలు లేదు. (రూల్ -7 (2)

## సమావేశాలకు నోటీసు ఇచ్చే విధానం

*(జీవో.506, తేది 6.8.1994లో వివరించబడినది)*

నోటీసు అందవలసిన సభ్యుడు మండల ప్రజాపరిషత్తు ముఖ్య కార్యస్థానంలో నివసిస్తుంటే సాధారణ సమావేశానికి కనీసం 6 రోజులు ముందు, అత్యవసర సమావేశానికి కనీసం 2 రోజుల ముందు నోటీసు సభ్యునికి స్వయంగా అందించవచ్చు. సభ్యులు లేకపోతే కుటుంబంలో పెద్దలకు గాని, సేవలకు గాని ఇవ్వవచ్చును. ఇంటిలో ఎవరు లేనిచో నోటీసును ఇంటి ఆవరణలో సరిగా కన్పించేట్లు అతికించాలి. నోటీసు అంటించినట్లు ఇద్దరి సాక్షుల సంతకాలు పొందాలి. నోటీసు జారీ చేసిన దానికి రశీదు పొందాలి.

నోటీసు అందవలసిన సభ్యుడు మండల ముఖ్య కార్యస్థానంలో నివసించకపోతే, సాధారణ మరియు ప్రత్యేక సమావేశపు నోటీసులకు కనీసం 10 రోజులు ముందుగా, అత్యవసర సమావేశపు నోటీసుల ను కనీసం 6 రోజులు ముందుగా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సభ్యుని చిరునామాకు పంపాలి.

## సమావేశానికి అధ్యక్షత

- ✦ ప్రతి సమావేశానికి ఛైర్‌పర్సన్ అధ్యక్షత వహించాలి. (రూల్ -8)
- ✦ ఛైర్‌పర్సన్ లేకుంటే వైస్ ఛైర్ పర్సన్ సభకు అధ్యక్షత వహించాలి (రూల్ -8)
- ✦ ఛైర్‌పర్సన్ లేదా వైస్ ఛైర్‌పర్సన్ లేకుంటే సమావేశానికి హాజరయిన సభ్యులు, వారిలో నుండి ఒక సభ్యుని ఎన్నుకొని వారి అధ్యక్షతన సభ నిర్వహించాలి. (రూల్ 8)
- ✦ ఛైర్‌పర్సన్ తాత్కాలికంగా అధ్యక్ష స్థానం వదలవలసి వచ్చినప్పుడు తన స్థానంలో వైస్ ఛైర్‌పర్సన్‌కు పిలవవచ్చు. వారు లేనిచో మరొక సభ్యుని అధ్యక్షత వహించమని కోరవచ్చు (రూల్ -9)

## సమావేశాలకు ప్రజలకు ప్రవేశం

జిల్లా ప్రజా పరిషత్ సమావేశాలన్నింటికి ప్రజలందరికీ ప్రవేశం ఉంటుంది. అయితే విశ్వాస రాహిత్యం ప్రకటించే సమావేశంలో మాత్రం జిల్లా కలెక్టరు ప్రత్యేక పరిస్థితిని బట్టి మొత్తం ప్రజానీకాన్ని గానీ లేదా ప్రత్యేకంగా ఒక వ్యక్తిని గాని సమావేశాన్నుండి బయటకు వెళ్ళ వలసిందిగా ఆదేశించవచ్చును. (రూల్ - 11)

## కోరం

- ✦ సమావేశ కార్యక్రమాలు నిర్వహించటానికి కావలసిన కనీసపు సభ్యుల హాజరు సంఖ్యనే 'కోరం' అంటారు.
- ✦ అప్పటికి జిల్లా ప్రజాపరిషత్ వున్న మొత్తం సభ్యులలో కనీసం 1/3వ వంతు సభ్యులు హాజరయితేనే కోరం ఏర్పడినట్లు పరిగణించాలి. కోరం అయితేనే గానీ సభా కార్యక్రమాలు మొదలు పెట్టరాదు. (రూల్ 14 (1)
- ✦ కోరం కొరకు సభ్యులకు లెక్కించేటప్పుడు శాశ్వత ఆహ్వానితుల ను లెక్కించరాదు.
- ✦ సమావేశం ప్రారంభమయిన అరగంట తర్వాత కూడా కోరం లేనట్లయితే, అధ్యక్షుడు అదే రోజు మరొక సమయానికి గానీ మరుసటి రోజు అదే సమయానికి గానీ వాయిదా వేయాలి.

### *సభలో కోరం లేక వాయిదా (రూల్ -14 (2)*

- ✦ సభ ప్రారంభం నుండి సబ ముగించే వరకు కోరం ఉండాలి.
- ✦ సభ జరుగుతున్నప్పుడు సభలో కోరం లేదని అధ్యక్షుని దృష్టికి వచ్చినప్పుడు వెంటనే కోరం బెల్లు అధ్యక్షుడు మ్రోగించాలి. 15 నిమిషాల లోపు కోరం పూర్తి కానట్లయితే అదే రోజు మరో సమయానికి గానీ లేదా మరుసటి రోజు అదే సమయానికి గానీ సమావేశాన్ని వాయిదా వేయాలి.
- ✦ వాయిదాపడిన సమావేశంలో కూడా కోరం లేనట్లయితే మళ్ళీ క్రొత్తగా సమావేశాన్ని నియమాలననుసరించి ఏర్పాటు చేయాలి. (రూల్ -14 (3))

### *సభలో సభ్యులు మాట్లాడేటప్పుడు పాటించవలసిన నియమాలు (రూల్ - 17)*

- ✦ ఏ సభ్యుడు కూడా మాట్లాడుతూ కోర్టు నిర్ణయించవలసిన విషయంపై వ్యాఖ్యానం చేయరాదు.
- ✦ తోటి సభ్యునిపై గానీ, ఏ ఉద్యోగిపై గానీ వ్యక్తిగత విమర్శ చేయరాదు.
- ✦ పార్లమెంటు, శాసన సభ, జిల్లా ప్రజాపరిషత్తు మరియు మండల ప్రజాపరిషత్తు సమావేశాలు, వాటి ప్రక్రియ విధానం, ప్రొసీడింగులపైన నిందాపూర్వక భాషను ఉపయోగించరాదు.
- ✦ అప్రతిష్ట కలిగించే పదాలను ఉచ్ఛరించరాదు.
- ✦ తనకుగల వాక్ స్వాతంత్ర్యాన్ని జిల్లా ప్రజాపరిషత్ సమావేశాలకు విఘ్నం కలిగించే రీతిలో ఉపయోగించరాదు.
- ✦ సభ్యుడు సమావేశాన్ని ఉద్దేశించి ప్రవేశ పెట్టిన తీర్మానం పై ఒకసారి మాట్లాడిన తరువాత తిరిగి మరోసారి ప్రవేశపెట్టడం గానీ, సెకండు చేయడం గానీ లేదా అట్టి చర్చలో మరోసారి మాట్లాడడానికి వీలులేదు. (రూల్ -18)
- ✦ ప్రవేశ పెట్టబడిన తీర్మానం ఓటింగుకు పెట్టిన తరువాత ఏ సభ్యుడూ ఇక దానిపై మాట్లాడడానికి వీలులేదు. (రూల్ -19)
- ✦ ప్రవేశ పెట్టబడిన తీర్మానంపై ఏ సభ్యుడూ రెండు సార్లు మాట్లాడటానికి వీలు లేదు. కానీ తీర్మానాన్ని ప్రవేశ పెట్టిన సభ్యుడు మాత్రం చర్చకు సమాధానం ఇవ్వడం కోసం



Sthanika_BW_Feb15.indd 8 14/02/15 3:36 PM

రెండవసారి మాట్లాడడానికి అవకాశం ఉంది. సమాధానం ఇవ్వడం ముగిసిన తరువాత ఇక ఏ సభ్యుడూ తీర్మానంపై మాట్లాడకూడదు. తీర్మానం ప్రవేశపెట్టిన సభ్యుడు కూడా సవరణలపై మాట్లాడి ఉంటే, మరల సమాధానం ఇచ్చే అవకాశం కోల్పోవడం జరుగుతుంది. (రూల్ -20)

✦ అధ్యక్షత వహిస్తున్న వారి అనుమతితో తప్ప ఏ సభ్యుడూ కూడా అయిదు (5) నిముషాలకు మించి మాట్లాడరాదు. (రూల్ -21)

✦ అయితే తీర్మానం ప్రవేశ పెట్టే సభ్యుడు మాత్రం తీర్మానం ప్రవేశపెట్టడానికి పది (10) నిమిషాలు సమయం తీసుకోవచ్చు.

*సభా మర్యాద (రూల్ -24, 25 మరియు 26)*

✦ సభాధ్యక్షుడు ఏర్పరచిన వరుస క్రమంలోనే సభ్యులంతా కూర్చోవాలి.

✦ సభ్యులు తమ స్థానాల నుండే మాట్లాడాలి.

✦ సమావేశంలో మాట్లాడదలచిన సభ్యుడు తన స్థానంలో లేచి నిలబడాలి. అప్పుడు అధ్యక్షత వహించే వారు మాట్లాడదలచుకొన్న సభ్యుని పేరు పిలచిన తరువాత అట్టి సభ్యుడు అధ్యక్షుని ఉద్దేశించి మాట్లాడాలి.

✦ ఎక్కువ మంది ఒకేసారి మాట్లాడటానికి లేచి నిలబడితే అధ్యక్షుడు ముందుగా చూచిన సభ్యుని మాట్లాడమని కోరతారు. మిగిలినవారు కూర్చోవాలి.

✦ ఏ సమయంలో గాని అధ్యక్షుడు లేచి నిలబడితే ప్రసంగిస్తున్న సభ్యుడు ప్రసంగాన్ని ఆపి తన స్థానంలో కూర్చోవాలి.

✦ ఏ సభ్యుని అయినా అధ్యక్షత వహిస్తున్నవారు కూర్చోవాలని కోరితే ఆ సభ్యుడు తన స్థానంలో కూర్చోవలసి ఉంటుంది.

✦ సభ్యులు సమావేశానికి హాజరు కాకుండా లేదా ఓటు చేయుటానికి అవకాశం లేని సందర్భాలు (రూల్ -22 (1), (2), (3).

✦ జిల్లా ప్రజాపరిషత్తు పరిశీలిస్తున్న విషయంలో ఆర్థిక సంబంధం కలిగి ఉన్న లేదా కంపెనీలో భాగస్వామిగా ఉన్న సభ్యుడు మాత్రం అట్టి సమావేశంలో పాల్గొనడం గాని, ఓటు చేయడం గానీ చేయకూడదు.

✦ ఏ సభ్యునికైనా చర్చా విషయంలో స్వప్రయోజనము ఉన్నదని సభాధ్యక్షుడు అనుకున్నట్లయితే అట్టి సభ్యుని సమావేశానికి హాజరు కాకుండా చేయవచ్చు లేదా ఆ సభ్యుని సమావేశం నుండి బయటకు పంపించివేయడం ద్వారా చర్చలోను, ఓటింగులోనూ పాల్గొనకుండా చేయవచ్చు.

✦ సమావేశంలో పాల్గొననీయని సభ్యుడు అధ్యక్షత వహిస్తున్న వారి ఉత్తర్వును సవాలు చేయవచ్చును. అధ్యక్షుడు అట్టి సవాలును సభముందు ఉంచితే సమావేశం తుది నిర్ణయం గైకొంటుంది.

*సభాధ్యక్షునికి సభ ముందున్న విషయంలో స్వప్రయోజనం ఉన్నప్పుడు (రూల్ - 22 (4)*

✦ సభ ముందున్న ఏ విషయంలోనైనా అధ్యక్ష స్థానంలో ఉన్న సభ్యునికి స్వప్రయోజనం మిళితమై ఉందని ఏ సభ్యుడైనా అభిప్రాయపడితే ఆ విషయంలో సమావేశంలో అధిక సంఖ్య సభ్యులు ఆమోదించినప్పుడు అధ్యక్షత వహిస్తున్న సభ్యుడు తనకు తానుగా సమావేశం నుండి గైర్హాజరు కావాలి.

*స్వప్రయోజనం ఉన్న సభ్యునికి / అధ్యక్షునికి ఓటు వేయు అధికారం లేదు. (రూల్ -22 (5)*

✦ ఇటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు అలాంటి పరిస్థితిని ఎదుర్కొంటున్న సభ్యుడు గానీ, సభాధ్యక్షుడు గానీ ఓటు చేయుటకు వీలులేదు.

*తీర్మానాలు (రూల్ -32 నుండి 50 వరకు)*

జిల్లా ప్రజాపరిషత్ పరిపాలన, అభివృద్ధి, పనులు మొదలగు విషయాలపైన సభ్యులు చర్చించి తగు నిర్ణయాలు చేయడానికి తీర్మానాలు ప్రవేశ పెడతారు.

✦ జిల్లా ప్రజా పరిషత్ గురించిన పాలనా సంబంధమైన విషయంపై ఏ సభ్యుడైనా తీర్మానం ప్రవేశ పెట్టవచ్చును.

## సమావేశములో తీర్మానాలు అనుమతించడానికి నియమాలు

- ప్రవేశ పెట్టబడిన తీర్మానాలు సక్రమంగా ఉంటేనే అధ్యక్ష స్థానంలో ఉన్నవారు వాటిని అనుమతించడం జరుగుతుంది. వారి అభిప్రాయంలో అట్టి తీర్మానాలు చట్టంలోని రూల్సు, నిబంధనలకు వ్యతిరేకంగా ఉంటే అనుమతి నిరాకరించవచ్చు. సెక్షను 246 నిబంధనలకు లోబడి ఆయన నిర్ణయం తుది నిర్ణయమవుతుంది.
- జిల్లా ప్రజా పరిషత్ పాలనా సంబంధం కాని తీర్మానం అయి ఉండి అట్టి తీర్మానం అనవసర వివాదానికి దారి తీస్తుందని అధ్యక్షత వహిస్తున్న సభ్యుడు భావిస్తే, అట్టి తీర్మానానికి అనుమతి నిరాకరించవచ్చు.
- ప్రతి తీర్మానం స్పష్టంగాను, క్లుప్తంగానూ ఉండి, ఒక నిర్ణయాత్మకమైన విషయాన్ని లేవనెత్తేదిగా ఉండాలి.
- తీర్మానాలలో వాదాలు అభిప్రాయాలు, వ్యంగ్యోక్తులు, నిందలు కలిగి ఉండరాదు.
- ఏ వ్యక్తినీ, అతడు పదవి రీత్యా చేసే పనులపై తప్ప ఇతర వ్యక్తిగత విషయాలను, వ్యక్తిగత నడవడిని ప్రస్తావించరాదు.
- తీర్మానం నిర్మాణాత్మక స్వభావం కలిగినట్టిదై ఉండాలి.
- నోటీసు లిఖిత పూర్వకంగా ఉండాలి. దానిపై ప్రతిపాదకుడు సంతకం చేయాలి.
- తీర్మానం ప్రవేశపెట్టదలచుకున్న సభ్యుడు అందుకు గాను తాను ప్రవేశపెట్టదలచుకున్న తీర్మానం ప్రతిని జతచేస్తూ కనీసం 8 స్పష్టమైన రోజులు ముందుగా పంపాలి.
- అయితే అధ్యక్షునిగా వ్యవహరించే సభ్యుడు తగిన కారణాలు తెలుపుతూ ఏ తీర్మానాన్నయినా 8 రోజుల గడువు లోపల అనుమతించవచ్చు.
- తీర్మానాలలో ఏది ముందు ఏది వెనుక సమావేశాలతో చేపట్ట వలయునన్న ప్రశ్న ఉదయించినప్పుడు అవసరమైతే బ్యాలెట్ పద్ధతి ద్వారా నిర్ణయించాలి. అటువంటి బ్యాలెట్‌లో ఒక సభ్యుడు ప్రతిసారి ఒక్కొక్క తీర్మానానికి ఓటు వేయవలయును.



Sthanika_BW_Feb15.indd 9 14/02/15 3:36 PM

* తీర్మానాలు బ్యాలెట్‌లో వచ్చినా, అవి చర్చకు వచ్చి వాటిపై నిర్ణయం తీసుకోకపోతే, అవి మురిగి పోయినట్టే. అట్లు మురిగిపోయిన తీర్మానాల విషయంలో ఏ సభ్యుడయినా తిరిగి కొత్తగా నోటీసు ఇవ్వవచ్చు.
* బ్యాలెట్ ద్వారా ప్రాధాన్యతా క్రమం ఏర్పరచిన తీర్మానాలు పదింటికి మించకుండా ప్రతి సమావేశానికి నిర్దిష్ట పరచుకోవచ్చు.
* తీర్మానం పిలవగానే ప్రతిపాదకుడు ఆ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి లేదా ఉపసంహరించుకోవాలి.
* తీర్మానం చర్చకు పిలిచిన సమయంలో ప్రతిపాదకుడు గైర్హాజరై ఉంటే అట్టి తీర్మానం ఉపసంహరించుకోబడినట్లుగా భావించబడుతుంది.
* ప్రతిపాదించబడిన తీర్మానం సెకండు చేయబడి ఉండాలి. అలా సెకండు చేయబడిన తీర్మానం ఉపసంహరించుకోబడినట్లుగా భావించబడుతుంది.
* తీర్మానం పై చర్చ హద్దులు దాటకుండా తీర్మానం విషయంపై మాత్రమే జరగాలి.
* స్టాండింగ్ కమిటీ ప్రొసీడింగులు, పిరియాడికల్ స్టేట్‌మెంటులు వంటి దిన చర్యలకు సంబంధించిన విషయాలను అధ్యక్ష స్థానములో ఉన్న సభ్యుడు నేరుగా సభలో ప్రవేశపెట్టవచ్చు.వాటికి ప్రతిపాదన బలపర్చడం వంటి పద్ధతులు పాటించనక్కరలేదు.
* అధ్యక్షత వహించే సభ్యునికి కూడా ఇతర సభ్యుల లాగానే ఏ తీర్మానం లేక ప్రతిపాదన విషయంలోనైనా ప్రతిపాదించడానికి, బలపర్చడానికి, మాట్లాడడానికి హక్కు ఉంటుంది.

## తీర్మానాల రద్దు / మార్పు

* ఒకసారి జిల్లా ప్రజాపరిషత్ ఆమోదించిన తీర్మానాన్ని తీర్మానించిన తేదీ నుండి మూడు (3) నెలలలోపు రద్దు లేదా మార్పు చేయరాదు అలా రద్దు లేదా మార్పు చేయాలంటే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలి.
* జిల్లా ప్రజాపరిషత్ మొత్తం సభ్యులలో కనీసం సగం మంది సభ్యులు బలపరచినట్లయితే అట్టి మార్పు లేదా రద్దు చేయవచ్చు. (రూల్ -15)

***అత్యవసర తీర్మానాలు (రూల్ - 27 నుండి 31 వరకు)***

* ఎజెండాలో లేని విషయాన్ని అధ్యక్ష స్థానంలో ఉన్న సభ్యుని లేదా జిల్లా ప్రజాపరిషత్ అనుమతి లేకుండా ప్రస్తావించరాదు.
* అటువంటి ప్రతిపాదన పెట్టడం కూడా ఒక సమావేశంలో ఒక్కసారి మాత్రమే వీలవుతుంది.
* ఒక ప్రతిపాదనపై ఒక విషయంపై మాత్రమే చర్చించవలసి ఉంటుంది. అది కూడా ఇటీవల జరిగిన విషయమే అయి ఉండాలి.
* జిల్లా ప్రజాపరిషత్ ఒకసారి చర్చించిన విషయాన్ని మూడు మాసములలోగా, ప్రతిపాదన ద్వారా మరల చర్చించరాదు.
* లోగడ ఒకసారి పరిశీలనకు అంగీకరించిన విషయం పైగాని, లోగడే నోటీసు ఇచ్చి ఉన్న విషయంపై గాని ప్రతిపాదన ద్వారా ప్రస్తావించరాదు.
* తీర్మానం ప్రవేశపెట్టలేని విషయంపై ఎట్టి ప్రతిపాదననూ చర్చకు పెట్టరాదు.
* సాధారణ సమావేశాలలో ప్రశ్న సమయం ముగిసిన వెనుక మాత్రమే ప్రతిపాదన చేయడానికి అనుమతి కోరాలి. ఇతర సమయాలలో ఆ రోజు కార్యక్రమం చేపట్టే ముందు గానే అనుమతి తీసుకోవలసి ఉంటుంది.
* ప్రతిపాదన చేయదలచుకున్న సభ్యులు తమ ప్రతిపాదనను వ్రాతపూర్వకంగా ముందుగా అధ్యక్షత వహిస్తున్న సభ్యునికి అందజేయాలి. అంతేకానీ ఆ విషయముపై నేరుగా మాట్లాడడానికి మాత్రం వీలులేదు.
* అధ్యక్షత వహిస్తున్న సభ్యుడు వ్రాతపూర్వకంగా ప్రతిపాదనను అందుకున్న పిదప జిల్లా ప్రజాపరిషత్తు అనుమతి నిమిత్తం చదవాలి. హాజరైన సభ్యులలో అధిక సంఖ్యాకులు అంగీకరిస్తే. ఆ ప్రతిపాదనను ఆ సమావేశంలో చేపట్టడం జరుగుతుందని అధ్యక్ష స్థానంలో ఉన్న సభ్యుడు ప్రకటించాలి.
* అట్టి ప్రతిపాదనపై చర్చ ఆరోజుతోనే ముగిసిపోతుంది. తదుపరి ఆ విషయంపై ఎట్టి ప్రశ్ననూ లేవనెత్తరాదు. (సెక్షను -20 (బి)

***ప్రశ్నలు (రూల్ -51,52)***

* జిల్లా ప్రజాపరిషత్తు పరిపాలన, అభివృద్ధి, జిల్లాలో పథకాల అమలు, మొదలగు విషయాలపైన సభ్యులు ప్రశ్నల రూపంలో అడిగి తగిన సమాచారాన్ని సమాధానాల రూపంలో పొందవచ్చు.
* జిల్లా ప్రజాపరిషత్ సమావేశంలో లేవనెత్తడానికి ఏ సభ్యుడైనా తాను అడగదలచుకొన్న ప్రశ్న ప్రతిని జతపరస్తూ 15 రోజుల ముందుగా నోటీసు ఇవ్వాలి.
* అధ్యక్షుడు 15 రోజుల గడువు లోపలనే ఏ ప్రశ్ననైనా అనుమతించవచ్చును లేదా సమాధానానికి మరికొంత గడవు కోరనూ వచ్చు.
* జిల్లా ప్రజాపరిషత్‌నకు చేరిన ప్రశ్నలను సభాధ్యక్షులవారు పరి శీలించి అట్టి ప్రశ్నలకు అనుమతించడమూ లేక నిరాకరించడమూ నిర్ధారణ చేస్తారు.

***అనుమతించ తగిన ప్రశ్నలు (రూల్ - 53 నుండి 59 వరకు)***

* ప్రశ్నకు అవగాహన చేసుకోవడానికి అనవసరమైన పేరును గాని, ప్రకటనను గానీ ప్రశ్నలో ఇరికించరాదు.
* ఏ స్టేటుమెంటునైనా ప్రశ్నలో ఉటంకిస్తే అట్టి స్టేటుమెంటు యొక్క సత్యా సత్యాల విషయమై బాధ్యత ప్రశ్న అడిగిన సభ్యునిపై ఉంటుంది.
* ప్రశ్నలో వాదోపవాదాలు, సొంత నిర్ణయాలు, వ్యంగ్యోక్తులు, అవమానించే ధోరణులు ఉండకూడదు.
* ప్రశ్న అభిప్రాయసేకరణంగా కానీ, సమస్యా పరిష్కారంగా గానీ, కేవలం సిద్ధాంతమైనదిగా గానీ, ఊహాజనితమైనదిగా గానీ ఉండదు.
* అధికార వ్యవహారాల విషయమై తప్ప ఎవరి వ్యక్తిగత నడవడినీ గానీ, శీలాన్ని గానీ శంకిస్తూ ప్రశ్న ఉండరాదు.
* జిల్లా ప్రజాపరిషత్ సభ్యులు, ఉద్యోగులు లేదా ప్రభుత్వ ఉద్యోగులకు చెందిన వ్యక్తిగత ఆరోపణలకు సంబంధించిన ప్రశ్న ఉండరాదు.



Sthanika_BW_Feb15.indd 10 14/02/15 3:36 PM

- ప్రశ్న అతి దీర్ఘంగా ఉండరాదు.
- ఒకసారి సమగ్రంగా సమాధానం ఇవ్వబడిన ప్రశ్నను మళ్ళీ అడగరాదు.
- సభాధ్యక్షుడు 15 రోజుల గడువు లోపల ఆ ప్రశ్నను లేదా ఆ ప్రశ్నలోని ఏ భాగమైనా జిల్లా ప్రజాపరిషత్ కార్యసరళితో సంబంధం లేదని భావించినప్పుడు అట్టి ప్రశ్నను లేదా ప్రశ్న భాగాన్ని ప్రశ్నల జాబితా నుండి తొలగించవచ్చును.
- ఏ ప్రశ్ననైనా అనుమతించడం అనేది అధ్యక్షునిగా వ్యవహరించే వారి విచక్షణ మీద ఆధారపడి ఉంటుంది. ప్రశ్నించే హక్కు దుర్వినియోగ పరచినట్లుగా కనబడితే లేదా ప్రశ్న చట్ట నిబంధనలకు, రూల్సుకు విరుద్ధంగా ఉన్నట్లు అభిప్రాయ పడితే అధ్యక్ష సభ్యుడు అట్టి ప్రశ్నను అనుమతించడానికి నిరాకరించవచ్చును.
- ప్రశ్నను లేవనెత్తినవారు ఒకరిని నియమించి ఉంటే, అధ్యక్షుడు వారిలో ఏ ఒక్కరినైనా ప్రశ్న అడగడానికి అనుమతించవచ్చు. ప్రశ్న లేవనెత్తినవారెవరూ సభలో లేని ఎడల ఆ ప్రశ్నను సభ చేపట్టరాదు.
- సమావేశంలో ఏ సభ్యుడైనా ఏ సమయం లోనైనా పాయింట్ ఆఫ్ ఆర్డరు లేవనెత్తవచ్చు. అయితే పాయింట్ అడిగి అధ్యక్షుని అభిప్రాయం తెలుసుకోవడానికే పరిమితం కావాలి.

*ప్రశ్నలు ఓటింగుకు పెట్టుట (రూల్ -60 నుండి 61 వరకు)*

- ప్రశ్నపై చర్చ ముగిసిన పిమ్మట అధ్యక్షునిగా వ్యవహరించే సభ్యుడు ఆ ప్రశ్నకు ఓటింగునకు పెట్టవలసి ఉంటుంది.
- ప్రశ్నను ఓటింగునకు పెట్టి, చేతులెత్తడం అందుకు అనుకూల, ప్రతికూల ఓట్లను లెక్కపెట్టి అధ్యక్షునిగా వ్యవహరించేవారు ఫలితాన్ని ప్రకటించాలి.

*క్రమశిక్షణా ఉల్లంఘన (రూల్ -64 నుండి 70 వరకు)*

సమావేశంలో సభ్యులు వ్యవహరించే తీరు, వారి ప్రవర్తన ఆక్షేపణీయంగానూ, సభామర్యాదధిక్కరించేదిగాను ఉన్నప్పుడు క్రమశిక్షణ ఉల్లంఘనగా భావించబడుతుంది.

- సభ్యుడు ఉపయోగించిన పదాలు అభ్యంతరకరమైనదని సభాధ్యక్షుడు డిక్లేరు చేసి ఆపదాలను ఉపసంహరించుకోవాలసిందిగా ఆదేశించినప్పుడు ఆవిధంగా ఉపసంహరించుకోని సభ్యుడు క్రమశిక్షణోల్లంఘనం గావించినట్లే.
- ఏ సభ్యుడైనా అసందర్భంగా మాట్లాడుతున్నా, లేదా తన వాదనలు గాని ఇతరుల వాదనలు పట్ల గాని చెప్పిందే చెప్పి ఊరక కాలయాపన చేసి విసిగిస్తుంటే అధ్యక్ష సభ్యుడు ఆ విషయాన్ని సభ దృష్టికి తెచ్చి అట్టి సభ్యుని ప్రసంగ విరమణం చేయవలసినదిగా ఆదేశించవచ్చును.
- సమావేశంలో ఏ సభ్యుని ప్రవర్తన అయినా క్రమశిక్షణకు భంగకరమైనదిగా ఉన్నదని అధ్యక్ష సభ్యుడు భావించినట్లయితే, అట్టి సభ్యుని వెంటనే సమావేశము నుండి వెళ్ళిపోవలసినదిగా ఆదేశించవచ్చును. అట్టి సభ్యుడు వెంటనే బయటకు వెళ్ళిపోవాలి. ఆ రోజు మిగతా సమావేశానికి హాజరు కారాదు. ఏ సభ్యుని అయినా రెండవసారి అలా బయటకు పంపవలసివస్తే అధ్యక్ష సభ్యుడు అట్టి సభ్యుని 4 నెలలు మించకుండా సమావేశాలకు హాజరు కాకుండా బహిష్కరించవచ్చును. అయితే అట్టి బహిష్కరణ వల్ల సమావేశాలకు హాజరు కాలేని కారణంగా ఆ సభ్యుడు నిరర్హుడు (సభ్యత్వాన్ని కోల్పోవడం) అయ్యే వీలులేదు.

*సమావేశాలకు గైర్హాజరయితే సభ్యత్వము కోల్పోవడము (సెక్షన్- 20 (బి) మరియు సెక్షన్ - 184 (2)*

- జడ్.పి.టి.సి సభ్యుడు, కో - ఆప్టెడ్ సభ్యుడు తాను హాజరయిన కడపటి సాధారణ సమావేశము నుండి తరువాత వరుసగా నిర్వహించిన మూడు సాధారణ సమావేశాలకు గైర్హాజరైన తన సభ్యత్వాన్ని కోల్పోవుదురు. అయితే సభ్యునికి సమావేశపు నోటీసు తెలియజేసిన పద్ధతి ప్రకారం అందించబడి ఉండాలి.
- గర్భిణీ అయిన సభ్యురాలికి లేదా ప్రసవము సమయంలో 4 నెలల వరకు సమావేశాలకు హాజరు మినహాయింపు గలదు. ఏ తేదీ నుండి హాజరు కావడం లేదో జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వ్రాతపూర్వకంగా తెలియజేయాలి.

  సభ్యత్వము పునరుద్ధరణ (రూల్ -21 (2)

పై విధంగా సెక్షను 20 (బి) ప్రకారం సభ్యత్వము కోల్పోయిన సభ్యునకు అట్టి విషయమును ముఖ్య కార్యనిర్వహణాధికారి నోటీసును రిజిష్టరు పోస్టుద్వారా తెలియజేయాలి. అట్టి విషయాన్ని జిల్లా ప్రజాపరిషత్తు కూడా తెలియజేయాలి. ముఖ్య కార్య నిర్వహణాధికారి నోటీసు అందిన 30 రోజులలోగా అనర్హత పొందిన సభ్యుడు సభ్యత్వం పునరుద్ధరణ కోరుతూ జిల్లా ప్రజాపరిషత్తు / సి.ఇ.ఓ.కు దరఖాస్తు చేసుకుంటే అట్టి సభ్యుడు సభ్యత్వాన్ని తిరిగి పొందినట్లే. ఆ విషయాన్ని సి.ఇ.ఓ. జిల్లా ప్రజాపరిషత్‌నకు తెలియజేయాలి.

తిరిగి అదే సభ్యుడు రెండవసారి కూడా అర్హత కోల్పోతే, అట్టి సభ్యుడు పై విధంగా దరఖాస్తు చేసుకొంటే సభ్యత్వము పునరుద్ధరణ జిల్లా ప్రజాపరిషత్ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

*జిల్లా ప్రజాపరిషత్ తీర్మానము రద్దు చేయు లేక సస్పెండు చేసే అధికారం (సెక్షన్ -246)*

ప్రభుత్వము తనంత తానుగా లేక ముఖ్య కార్య నిర్వహణాధికారి తనకు సమర్పించిన సమాచారమును అనుసరించి పరిశీలించిన మీదట వ్రాత పూర్వకమైన ఉత్తర్వుల ద్వారా తగు రీతిలో జిల్లా ప్రజాపరిషత్ లేక జిల్లా ప్రజాపరిషత్ స్థాయి కమిటీ చేసిన తీర్మానమును తమ అభిప్రాయములో-

1) శాసన బద్ధంగా చేయబడనిచో

2) ఆ చట్టం లేదా ఏదేని ఇతర శాసనము ద్వారా గాని, దాని క్రింద గాని ఇవ్వబడిన అధికారములకు మించియున్నచో, లేక అట్టి అధికారములు దుర్వినియోగము చేయబడినచో లేక

దానిని అమలుపరచిన మీదట మనుష్యుల ప్రాణాలకు, ఆరోగ్యాని లేదా భద్రతకు అపాయం కలిగించేదిగా వున్నచో లేక దొమ్మీ, జగడానికి దారితీయగలిగినదిగా ఉన్నచో అట్టి తీర్మానాలను ప్రభుత్వం రద్దు చేయవచ్చు.

ప్రభుత్వము పైచర్యలు తీసుకొనే ముందు జిల్లా ప్రజాపరిషత్ సంజాయిషీ ఇచ్చుటకు అవకాశం ఇవ్వాలి.



Sthanika_BW_Feb15.indd 11 14/02/15 3:36 PM

జిల్లా కలెక్టరు అభిప్రాయములో ఒక తీర్మానము అమలు పరచిన మీదట మనుష్యుల ప్రాణమునకు, ఆరోగ్యమునకు లేదా భద్రతకు అపాయం కలిగించునదిగా వున్నచో లేక దొమ్మీ జగడమునకు దారి తీయగలిగినదిగా ఉన్నచో అట్టి తీర్మానము తక్షణమే సస్పెండ్ చేయుటకు చర్య అవసరమైన జిల్లా కలెక్టర్ ప్రభుత్వమునకు రిపోర్టు చేయవచ్చును. ప్రభుత్వము వ్రాతపూర్వకముగా అట్టి తీర్మానాన్ని సస్పెండు చేయవచ్చు

*మినిట్సు రికార్డు చేయుట (రూల్ -16 (1), (2),(3)*

- జిల్లా ప్రజాపరిషత్ ప్రతి సమావేశపు కార్యక్రమం అంతటినీ నిర్దిష్టంగా ఉంచిన మినిట్సు పుస్తకములో వ్రాసి సమావేశానికి అధ్యక్షత వహించిన సభ్యుడు చివరలో సంతకం చేయాలి.
- మినిట్స్ పుస్తకంలో అన్ని కార్యక్రమాలతో పాటు ఈ క్రింది విషయాలు కూడా రికార్డు చేయాలి
- ఏ సమయంలో అయినా సమావేశం నుండి వాకౌట్ చేసిన సభ్యుల పేర్లు
- సమావేశానికి ఆలస్యంగా వచ్చిన సభ్యులు లేదా ముందుగా వెళ్ళిపోవడమో చేస్తూ అట్టి విషయాన్ని రికార్డు చేయమని సభాధ్యక్షుని కోరినప్పుడు ఆ విధంగా రికార్డు చేయాలి. అట్టి సందర్భంలో సమావేశంలో ఏ అంశంపై చర్చ జరుగుతున్నది. ముఖ్య కార్య నిర్వహణాధికారి రికార్డు చేయాలి.
- ఏదైనా విషయంలో ఎవరైనా సభ్యుడు డిసెంట్ (అసమ్మతి) ప్రకటిస్తే అట్టి డిసెంటును మినిట్స్ పుస్తకంలో రికార్డు చేయాలి.
- చట్టం ప్రొసీడింగ్స్, ప్రభుత్వ ఆర్డర్లు విషయంలో తీసుకున్న ఏ నిర్ణయమైనా ముఖ్య కార్యనిర్వహణాధికారి సలహాలతో సమన్వయం కాకుండా ఉన్నట్లయితే ఆ సలహాను కూడా మినిట్స్‌లో రికార్డు చేయాలి. వారి సలహా సమావేశములో భాగమే అవుతుంది.
- జిల్లా ప్రజాపరిషత్ మినిట్సు కాపీని ముఖ్య కార్యనిర్వహణాధికారి సమావేశం ముగిసిన 7 రోజులలోగా పంచాయితీ కమీషనరుకు పంపాలి.
- సమావేశం ముగిసిన వెంటనే సభాధ్యక్షులు ఆనాటి మినిట్స్ ఆఖరులో సంతకం చేసి, మినిట్స్ క్లోజ్ చేయాలి. (రూల్ -16 (7)

*అధ్యక్షుని మరియు ఉపాధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానము (సెక్షన్ -245) (జి.ఓ.ఎం.ఎస్.నెం. 200. పి.ఆర్ ఆర్.డి. (మండల్ 1) తేది : 28.4.1998*

జిల్లా ప్రజాపరిషత్ ఛైర్‌పర్సన్ లేదా వైస్ ఛైర్‌పర్సన్ సభ విశ్వాసాన్ని కోల్పోయినట్లు సభ్యులు భావించినప్పుడు సభలో ఆ విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టవచ్చు.

జిల్లా ప్రజాపరిషత్ మొత్తం సభ్యులలో 50% సభ్యులకు తగ్గకుండా సంతకం చేసి వ్రాతపూర్వకమైన నోటీసు ఇచ్చుట ద్వారా జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ / వైస్ ఛైర్‌పర్సన్ పైన అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించవచ్చు.

- జిల్లా ప్రజాపరిషత్ మొత్తం సభ్యులలో 50% సభ్యులకు తగ్గకుండా సంతకం చేసి వ్రాతపూర్వకమైన నోటీసు ఇవ్వటం ద్వారా జిల్లా ప్రజాపరిషత్ ఛైర్‌పర్సన్ / వైస్ ఛైర్‌పర్సన్ పైన అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించవచ్చు.
- పదవిలో చేరిన 4 సం.రాలలోపు ఈ ప్రతిపాదన తీసుకొని రాకూడదు.
- పదవీకాలంలో ఒకసారి మాత్రమే ఇట్టి ప్రతిపాదన చేయాలి.
- సమావేశ సమయంలో మొత్తం సభ్యులను లెక్కించేటప్పుడు, ఖాళీగా వున్న సభ్యుల స్థానాలతో సంబంధం లేకుండా అధ్యక్షుని కలుపుకొని, అధ్యక్ష లేదా ఉపాధ్యక్ష పదవికై జరుగు ఎన్నికలలో ఓటు వేయుటకు హక్కుగల సభ్యులనే లెక్కించాలి. సస్పెన్షన్‌లో వున్న సభ్యులను కూడా లెక్కలోనికి తీసుకోవాలి.
- జిల్లా ప్రజాపరిషత్ మొత్తం సభ్యులలో సగానికి తక్కువ కానంత మంది సభ్యులు జి.ఓ.యం.యస్.నెం. 200 తేది. 28-4-98లో ఉన్న ఫారం నెం.1లో సంతకం చేసి కలెక్టర్ గారికి నోటీసు ఇవ్వాలి.
- అట్టి నోటీసుపై సంతకం చేసిన సభ్యులలో ఎవరైనా ఇద్దరు సభ్యులు స్వయంగా ఆ నోటీసును జిల్లా కలెక్టర్ వారికి అందచేయాలి.
- నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులకు మించకుండా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో తీర్మానాన్ని పరిశీలించుటకు సమావేశాన్ని ఏర్పాటు చేయాలి.
- 15 పూర్తి రోజులకు తక్కువ కాకుండా (నోటీసు అందిన తేదీ, సమావేశం తేదీ మినహాయించి) సభ్యులకు నోటీసు ఇవ్వాలి.
- కోర్టు ఉత్తర్వుల ద్వారా నిలిపివేసిన తప్ప తీర్మానం పరిశీలన నిమిత్తం ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఏ కారణం చేతనైనా వాయిదా వేయరాదు.
- సమావేశాన్ని సెలవు రోజున ఏర్పాటు చేయరాదు.
- సమావేశం ఏర్పాటు చేసిన సమయం తర్వాత ఒక గంటలోపల కోరం లేకపోతే సమావేశం రద్దుకావాలి. నోటీసు గడువు ముగుస్తుంది.
- సభ్యులు చేతులు పైకి ఎత్తడం ద్వారా ఓటింగు జరపాలి.
- సమావేశం ముగిసిన తర్వాత ఓటింగ్ ఫలితాన్ని తక్షణం ప్రభుత్వానికి పంపాలి. తీర్మానం ప్రతిని దానిపై జరిగిన ఓటింగ్ ఫలితం ప్రతిని జిల్లా ప్రజాపరిషత్‌లోని ప్రతి సభ్యునికి కూడా పంపాలి.
- ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వడం ద్వారా ఛైర్‌పర్సన్ / వైస్ ఛైర్‌పర్సన్‌ను పదవి నుండి తొలగిస్తారు.
- మొత్తం సభ్యుల సంఖ్యలో మూడింట రెండు వంతులను (2/3) తగ్గని సభ్యులు తీర్మానాన్ని సమర్థిస్తే, ప్రభుత్వం సంబంధిత వ్యక్తిని పదవి నుండి తొలగిస్తూ నోటిఫికేషన్లు జారీ చేస్తుంది.
- మొత్తం సభ్యుల సంఖ్యలో సగం మంది సభ్యుల సంఖ్యను నిర్ణయించడంలో వచ్చిన ఏదైన భిన్నాంశం 0.5 కంటే తక్కువగా ఉంటే వదిలివేయాలి. మరియు 0.5 కంటే ఎక్కువగా ఉంటే ఒకటిగా పరిగణించాలి.
- సస్పెన్షన్‌లో వున్న సభ్యులు కూడా ఈ సమావేశంలో ఓటు హక్కు కలిగి ఉంటారు.

*- సి.డి.పి.ఎ*



Sthanika_BW_Feb15.indd 12 14/02/15 3:36 PM

మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి పేదరిక నిర్మూలన కోసం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో పథకాలను, కార్యక్రమాలను అమలు చేస్తూ కొన్ని కోట్ల రూపాయలను ఖర్చు పెడ్తోంది. సమాజంలో అనేక మార్పుల వల్ల, అనేక కారణాల వల్ల గ్రామాల్లో పరిస్థితులు మారుతూ వచ్చాయి.

ఈ క్రమంలో ప్రజలు ఉపాధి కొరకు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళడం జరుగుతోంది. కాయకష్టం చేసే ప్రతి వ్యక్తికి పని కల్పించడం అనేది ప్రభుత్వం బాధ్యత. ఆ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం పనిహక్కును గుర్తిస్తూ సెప్టెంబర్, 2005లో 'జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం -2005'ను అమల్లోకి తెచ్చింది. దీనిని అనుసరించి మన రాష్ట్రంలో ఫిబ్రవరి 2వ తేదీన 2006 నుండి ఉపాధి హామీ పథకం అమలు కావడం జరుగుతోంది.

పేద ప్రజలు గ్రామాల నుండి పనుల కొరకు వలసలు వెళ్ళకుండా సులభతరం కావడమే కాకుండా నూతనంగా వచ్చే మార్పులు, పని డిమాండ్ పెరిగింది. ఆ వేతనాల చెల్లింపులు మొదలైనవి సులభతరం అయ్యాయి.

గ్రామాల్లో సహజవనరులను కాపాడుకోవడానికి సుస్థిర ఆస్తుల రూపకల్పన చేసుకోవడానికి పెద్ద మొత్తంలో ఈ పథకం ఉపయోగపడింది.

ఈ పథకం మరింత పకడ్బందిగా, పటిష్టంగా అమలు పరచడానికి సంస్థాగతంగా ఎన్నో మార్పులు తెచ్చారు. కంప్యూటర్ ఆన్‌లైన్ విధానంలో లాగానే సాఫ్ట్‌వేర్, ఇ.ఎమ్.ఎమ్.ఎస్, ఇ.ఎఫ్.ఎమ్.ఎస్, ఆధార్ మ్యాపింగ్, నెట్‌వర్కింగ్, వెబ్‌రిపోర్టు మొదలైన వాటి ద్వారా పథకం అమలులో విప్లవాత్మక మార్పులు వచ్చాయి.

శ్రమశక్తి సంఘాల ఏర్పాటు, సమైఖ్యం ఏర్పాటు ఈ పథకం సమర్థవంతంగా అమలు కావడానికి దోహదపడ్తున్నాయి. దేశం మొత్తంలోనే జవాబుదారీతనానికి, పారదర్శకతకు ఉదాహరణగా ఈ పథకం నిలుస్తోంది. ఈ పతకం ఖచ్చితంగా అమలు కావడానికి, పనుల నాణ్యత, కూలీరేట్ల చెల్లింపులు సక్రమంగా జరిగేటట్లు, అవినీతిని అరి కట్టేందుకు సామాజిక తనిఖీ ఈ పథకానికి ఎంతగానో తోడ్పడుతోంది.

# పేదల జీవన ప్రమాణాన్ని పెంచే ఎం.జి.ఎన్.ఆర్.జి.ఎస్

ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన, పనికి ఆహార పథకం, వాటర్‌షెడ్ పథకం మొదలగునవి. కాని వీటి ద్వారా ఆశించిన ఫలితాల ను సాధించ లేకపోవడం వలన వీటిలో గల ప్రయోజనకరమైన అంశాలను పరిగణలోకి తీసుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చారు.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయడంలో మన రాష్ట్రం దేశంలోనే ధీటుగా నిలిచిందనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. కూలీలకు చట్టపరంగా లభించే హక్కులను, సదుపాయాలను పరిరక్షించడానికి పథకాన్ని పకడ్బందీగా అమలు చేశారు.

దేశ చరిత్రలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒక మైలురాయి లాంటిది. ఈ కార్యక్రమ అమలుకు మన రాష్ట్రం ఎంతో పారదర్శకంగాను, సమర్థవంతంగాను అమలు చేస్తుంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని 100 శాతం ఈ కార్యక్రమ అమలులో ఉపయోగించబడింది. తద్వారా ఈ పథకం అమలు మరింత

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో వలసలు తగ్గాయి, గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయి, కుటుంబ ఆదాయం పెరిగింది. వచ్చే ఆదాయం ద్వారా మెరుగైన విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి వాటిపై కూలీ కుటుంబాలు ఖర్చు పెడ్తున్నారు. ఎమ్.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. ద్వారా గ్రామాల్లో స్కూల్‌కు వెళ్ళే పిల్లల సంఖ్య పెరిగింది, కూలీల్లో ఆత్మస్థైర్యం పెరిగింది, వారి సామాజిక ఆర్థిక స్థితిగతులు మారాయి. మెరుగైన జీవితం జీవించడానికి కూలీలకు ఈ పథకం ఎంతగానో తోడ్పడుతోంది.

గాంధీజీ కలలు కన్న సమగ్ర గ్రామీణాభివృద్ధికి ఈ పథకమే ఒక గొప్ప ఉదాహరణ.

పేద ప్రజల జీవన ప్రమాణాలు పెరగడం, గ్రామీణ సహజవనరులు, సుస్థిర ఆస్తుల రూపకల్పన వంటివి ఈ పథకం ద్వారా ఏర్పడుతున్నాయి. దీనిని మనమందరం మరింత సమర్థవంతంగా నిర్వహించి ఇంకా బలోపేతం చేసి గ్రామీణాభివృద్ధికి తోడ్పడదాం...

*- శ్రీమతి విద్యుల్లత, ఝాన్సీరాణి*
*శిక్షణాధికారులు, అపార్డు*



Sthanika_BW_Feb15.indd 13 14/02/15 3:36 PM

# అపార్డ్‌లో జెండర్ బడ్జెటింగ్‌పై 3 రోజుల శిక్షణా కార్యక్రమం

మహిళలు, బాలికల సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలలో ఉన్న బడ్జెట్‌ను కేటాయించడం ద్వారా జరిగే లింగ వివక్షతను నిర్మూలించడమే జెండర్ బడ్జెటింగ్ ముఖ్య ఉద్దేశ్యం.

దీనిపై జిల్లా అధికారులకు జెండర్ బడ్జెటింగ్‌పై 3 రోజుల శిక్షణా కార్యక్రమం అపార్డ్‌లో జరిగింది.

వ్యవసాయ, ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ, పశుసంవర్ధక శాఖ, సాంఘిక సంక్షేమం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, రూరల్ వాటర్ సరఫరా, మైక్రో ఇరిగేషన్, సోషల్ ఫారెస్ట్రీ, జిల్లా శిశు సంక్షేమ శాఖల నుండి హాజరయ్యారు.

ఈ శిక్షణలో లింగ వివక్షత కారణంగా ఆడపిల్లలకు ఎదురవుతున్న సమస్యల గురించి రిసోర్స్ పర్సన్స్ వివరించారు. ప్రభుత్వ పథకాలు, వాటిలో ఉన్న బడ్జెట్‌ను మహిళలకు, బాలికలకు కేటాయించడం వల్ల నేడు వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఎలా అధిగమించవచ్చో ఈ శిక్షణలో పాల్గొన్న అధికారులకు సవివరంగా చెప్పటం జరిగింది.

పథకాల నిధులు దుర్వినియోగం కాకుండా జెండర్ బడ్జెటింగ్ ఆవశ్యకత గురించి శిక్షణాధికారులు తెలియచెప్పారు. దీనికి సి.డబ్ల్యు. సి.డి. సెంటర్ హెడ్ హరిప్రియ కోర్స్ డైరెక్టర్‌గా ఉన్నారు.

◆

## ఆరు బయటకెళ్లకురా అయ్యా!

అర్జంటు పనిఉంది అయ్యా!
నే నారుబయటకెళ్తాను అయ్యా!

అర్జంటు పని అయితే కొడుకా!
ఆరుబయటకాదురా కొడుకా!
నువ్వు మరుగుదొడ్డే వాడారా కొడుకా!

స్నేహితులతో వెళ్తాను అయ్యా!
సరదాగా కబుర్లాడుకుంటాను అయ్యా!
నువ్వు సరదాగా స్నేహితులతో కొడుకా!

గుడికెళ్ళు, బడికెళ్ళు, ఆటపాటకెళ్ళు కొడుకా!
నువ్వు మరుగుదొడ్డే వాడారా కొడుకా!

చెరువు గట్టుకెళ్తాను అయ్యా!
నే పోలాలెంట పోతాను అయ్యా!

నేలమ్మను, నింగమ్మను, గంగమ్మను కొడుకా!
చెడపకురా చెడేవు కొడుకా!
నువ్వు మరుగుదొడ్డే వాడరా కొడుకా!

ఆరు బయటకెళ్ళనులే అయ్యా!
నే మరుగుదొడ్డే వాడతాను అయ్యా!

*- మాధురి పిన్నింటి*
*సిడబ్ల్యూయస్ -అపార్డ్*



Sthanika_BW_Feb15.indd 14 14/02/15 3:36 PM

# రాష్ట్ర ఆర్థిక సంఘం

రాజ్యాంగ 73వ సవరణ చట్టంలోని ముఖ్యమైన అంశం రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు. పంచాయితీ రాజ్ సంస్థకు ఆర్థిక పరిపుష్టి కల్పించుటకు ఆర్థిక సంఘం ఏర్పాటు చేయబడినది. ఎన్నికల సంఘం ఎన్నికలు జరిపించి, ఏర్పరచిన పంచాయతీరాజ్ సంస్థలు ఎలా మనుగడ సాగించాలో, తమ విధుల నిర్వహణలో భాగమైన నిధులను ప్రభుత్వం నుండి ఏ మేరకు పొందవచ్చునో రాష్ట్ర ఆర్థిక సంఘం సూచిస్తుంది.

అనగా పంచాయతీ రాజ్ సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఏర్పాటు చేయబడినది రాష్ట్ర ఆర్థిక సంఘం. ఈ సంఘం రాష్ట్ర రాబడులలో స్థానిక సంస్థలకు, రాష్ట్రానికి మధ్య నిధుల పంపకానికి సూచికలను సిఫార్సు చేస్తుంది. ఈ సంఘాన్ని ప్రతి ఐదు సంవత్సరాలకు నియమించాలి.

**ఈ సంఘానికి నిర్దేశించిన అంశాలు:**

★ పంచాయతీరాజ్ సంస్థల ఆర్థిక పరిస్థితిని సమీక్షించుట.

★ రాష్ట్ర ప్రభుత్వం విధించే పన్నులు, సుంకాలు, రుసుంలు వంటి నికరాదాయాలను రాష్ట్రం, పంచాయతీరాజ్ సంస్థల మధ్య పంపకం మరియు కేటాయింపుకు సంబంధించి వర్తింపజేసే సూత్రాలను సిఫార్సు చేస్తుంది.

★ రాష్ట్ర సంచిత నిధి నుండి పంచాయతీ రాజ్ సంస్థలకు గ్రాంట్లు మంజూరీ చేయటం, వాటి వినియోగం కోసం మార్గదర్శకాలు సూచించటం.

★ పంచాయతీ రాజ్ సంస్థల ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి పరుచటానికి అవసరమైన చర్యలు.

★ పంచాయతీరాజ్ సంస్థల సుస్థిరతకు, ఆర్థిక పరిపుష్టికి సంఘ పరిశీలనకు పంపిన ఇతర విషయాలు పరిశీలించటం.

రాజ్యాంగ ప్రతిపత్తి గల రాష్ట్ర ఆర్థిక సంఘం పంచాయతీరాజ్ సంస్థలకు ఆర్థిక పరిపుష్టి కల్గించి అవి సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు ఇతోధిక సేవలందించే ఏకైక లక్ష్యంతో ఏర్పాటు చేయబడినది. కావున ఆ సంఘం సమర్పించిన సిఫార్సులతో కూడిన నివేదికను, ప్రభుత్వం శాసనసభలో కూలంకుషంగా చర్చించి సాధ్యమైన వాటిని యధాతథంగా ఆమోదించి, అమలు చేస్తేనే ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేసిన లక్ష్యం నెరవేరుతుంది.

రాష్ట్రంలో వలెనే కేంద్రంలో కూడా ఒక ఆర్థిక సంఘం ఏర్పాటు చేయబడింది. ఈ సంఘం చేసిన సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం యధాతథంగా ఆమోదిస్తూ వస్తుంది.

ప్రతి సంవత్సరం 13వ ఆర్థిక సంఘం నిధులు రెండు విడతలుగా జూలై మరియు జనవరి నెలల్లో విడుదల చేయబడతాయి. ఈ నిధులు 70:10:20 నిష్పత్తిలో గ్రామ పంచాయతీ, మండల, ప్రజా పరిషత్ జిల్లా ప్రజా పరిషత్‌లకు జనాభా ప్రాతిపదికన విడుదల చేయబడతాయి.

జిల్లా ప్రజాపరిషత్‌కు విడుదల చేయబడిన నిధులు దిగువ తెల్పిన పనుల నిమిత్తం మాత్రమే ఖర్చు చెయ్యాలి.

★ సిపిడబ్ల్యూఎస్ స్కీముల నిర్వహణ

★ జిల్లా ప్రజా పరిషత్ భవనాల నిర్వహణ

★ గ్రామీణ రోడ్ల నిర్వహణ

★ వ్యవసాయ ఆధారిత మరియు ఆహార ప్రాసెసింగ్ మొదలైన పరిశ్రమల వృద్ధి కొరకు

ప్రత్యేక ప్రాంతీయ అభివృద్ధి గ్రాంటు (స్పెషల్ ఏరియా డెవలప్‌మెంట్ గ్రాంటు) 5వ షెడ్యూలు ఏరియాలోని గ్రామ పంచాయతీలకు మంచినీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, మురుగుకాలువలు మరియు ఘన వ్యర్థాల నిర్వహణ వంటి ముఖ్యమైన సేవల కొరకు మాత్రమే వినియోగించాలి.

గడిచిన సంవత్సరం 13వ ఆర్థిక సంఘం నిధుల వినియోగ ధృవ పత్రాన్ని ప్రస్తుత సంవత్సరం జూన్ 1వ తేదీన సమర్పించాలి. జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజా పరిషత్‌లకు విడుదల చేయబడిన నిధుల వినియోగ ధృవ పత్రాలను సమర్పించటానికి జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి జిల్లా మొత్తానికి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు.

ఈ నిధులకు సంబంధించి ఆమోదించబడిన బడ్జెట్‌ను జనవరి 15వ తేదీ లోపల ప్రతి సంవత్సరం సమర్పించాలి. రాష్ట్ర ఆర్థిక సంఘం పంచాయితీరాజ్ వ్యవస్థల అభివృద్ధిలో తమదైన ముద్ర వేయటానికి అడుగులు వేస్తుంది.

*– సి.డి.పి.ఎ*



Sthanika_BW_Feb15.indd 15 14/02/15 3:36 PM

# హరిత హారం తెలంగాణకు బంగారు మణిహారం



తెలంగాణకు హరిత హారము అనే కార్యక్రమాన్ని 'తెలంగాణకు బంగారు మణిహారము' మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా భారతదేశంలోనే ఈ బృహత్తర కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో మార్గదర్శకాలు నిర్దేశించడం జరిగింది. గ్రామీణ నిరుపేద కూలీ కుటుంబాలకు, రైతు కుటుంబాలకు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న చిన్న, సన్నకారు రైతుల అదనపు ఆదాయ మార్గాలను సమకూర్చటానికి, ఉత్పాదక ఆస్తులను పెంపొందించడం, శాశ్వత ప్రాతిపదికపై ఆర్థిక సుస్థిరత కల్పించి పర్యావరణ సమతుల్యతను సాధించటానికి ప్రణాళికలు సిద్ధం చేసింది.

అభివృద్ధి పేరుతో మానవుడు ప్రకృతి సంపదమీద నిరంతరం దాడుల వల్ల భూగర్భ జలాలు తరిగిపోతున్నాయి. అడవులు నరికి వేయడం, శిలాజ ఇంధన వనరులు ఇష్టారాజ్యంగా వాడేస్తుండటం మరియు పరిశ్రల నుండి పెద్ద ఎత్తున విడుదలయ్యే కాలుష్యాల వలన పర్యావరణ సమతుల్యం లోపించడమే కాకుండా, మానవాళి మనుగడకు అడుగు అడుగున రకరకాల అవరోధాలు ఏర్పడుతున్నాయి.

*'పెరుగుతున్న జనాభా దూరదృష్టి లేని భూ వినియోగ పద్ధతులు, ప్రజల భాగస్వామ్యం లేని అభివృద్ధి విధానాల మూలంగా సేద్యయోగ్యమైన భూమి శాతం క్షీణించిపోవడం జరుగుతుంది.'*

అంతర్జాతీయ వేదికలపై పర్యావరణ సమతుల్యతను కాపాడడానికి ఐక్యరాజ్య సమితి ముసాయిదా సదస్సుల ద్వారా భారీ కసరత్తులు జరుపుతూనే ప్రజల భాగస్వామ్యాన్ని కోరుతున్నది. ఆ కృషిలో భాగంగానే తెలంగాణ రాష్ట్ర మఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఉమ్మడి లక్ష్యాల సాధనలో గ్రీన్ క్లైమేట్ పెంపొందించటానికి ఒక సామాజిక ఉద్యమంగా ప్రజల భాగస్వామ్యంతో అంతరించిపోతున్న అటవీ వనరుల కనీస శాతాన్ని 33 శాతానికి పెంచటానికి ప్రభుత్వం వారధిగా ముందుకు సాగుతుంది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 230 కోట్ల మొక్కలు నాటడానికి జిల్లాల వారీగా ప్రతిపాదనలు చేయడం జరిగింది. కరీంనగర్ జిల్లాలో 8 కోట్ల మొక్కలు నాటటానికి గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖల సహకారంతో అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఉద్యానవన శాఖ నర్సరీలు, డ్వామా నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కలు సరఫరా చేస్తోంది. తద్వారా ప్రభుత్వ సంస్థల భూములకు, దేవాదాయ శాఖ భూములకు, రోడ్లకిరువైపుల చెట్లు పెంచడం, రైతు కుటుంబాలకు 100% రాయితీ లభంచడమే కాకుండా, నిర్వహణ వ్యయం కూడా ప్రభుత్వం ద్వారా ఆర్థిక ప్రోత్సాహ సహకారం లభిస్తుంది.

తెలంగాణకు హరితహారంలో టేకు మొక్కలతో పాటు సపోటా, జామ, మామిడి, నిమ్మ, బత్తాయి, సీతాఫలం మొదలైన పండ్ల జాతి మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుంది. చెట్లు పెరిగి ఏపుగా అయిన తర్వాత వాటి నుండి లభించే కలప, పండ్లు మార్కెట్‌కు విక్రయించే వెసులుబాటు ఆయా రైతులకు మాత్రమే ఉంటుంది.

కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలో అక్టోబర్ 10, 2014 తెలంగాణకు 'హరిత హారం - అవగాహన సదస్సు'ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా నీటి నిర్వణ సంస్థ అదనపు పథక సంచాలకులు శ్రీ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి గ్రామ పంచాయితీలో 40,000, అదే విధంగా ప్రతి నియోజకవర్గానికి 40 లక్షల చొప్పున మొక్కలు నాటించాలి అని సూచించారు.

ప్రత్యేకంగా రైతులకు అదనపు ఆదాయ మార్గాలు, గ్రీన్ క్లైమేట్ పెంపొందించడమే కాకుండా, పర్యావరణ ప్రాధాన్యతపై నియోజవర్గ / మండల స్థాయి అధికారులకు, ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పిస్తూ మొక్కలను నాటించడం జరిగింది.

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల క్షేత్రస్థాయి సిబ్బందే కాకుండా యువజన సంఘాలు, స్వచ్ఛంద సేవా సంఘాలు, రాష్ట్ర సాంస్కృతిక శాఖ, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి సిబ్బంది వరకు ప్రధాన భూమిక పోషించినపుడే ఈ 'హరిత హారం' అనే కార్యక్రమం తెలంగాణకు బంగారు మణిహారంగా విరాజిల్లుతుంది. పర్యావరణ సమతుల్యతను కాపాడి, భావితరాలకు భవిష్యత్‌ను కల్పించడం మనందరి కర్తవ్యం.

*- **శ్రీనివాస్ దుర్గం,** కార్యక్రమ అధికారి*
*ఎం.జిఎన్.ఆర్.ఇ.జి.ఎస్. తెలంగాణ*



Sthanika_BW_Feb15.indd 16 14/02/15 3:36 PM



# తెలంగాణ జిల్లాల్లో పారిశ్రామికాభివృద్ధికి చర్యలు

**రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి ప్రక్రియలో రెండోదశ ప్రారంభమైంది. వివిధ పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు అనువైన ప్రాంతాల ఎంపిక కార్యక్రమం మొదలైంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు మహబూబ్‌నగర్ జిల్లాలో ఆమన్‌గల్, ముచ్చర్ల, రాచకొండ పరిసర ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు.**

ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ భూముల పరిస్థితి, ఏఏ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం అనే విషయాలపై అధ్యయనం జరిపారు. పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి ప్రదీప్ చంద్ర ఈ పర్యటన వివరాలు వెల్లడిస్తూ రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ముచ్చర్ల సమీపంలో ఫార్మా, బల్క్, డ్రగ్స్ పరిశ్రమలను నెలకొల్పేందుకుగాను 2747 ఎకరాల ప్రభుత్వ భూమి అనుకూలంగా ఉందని తెలిపారు.

అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లాలోని అమన్‌గల్‌లో కూడా 4 వేల ఎకరాల ప్రభుత్వ భూములున్నాయని చెప్పారు. ఈ భూములపై త్వరలో ఇరు జిల్లాల అధికారులు సమగ్రమైన నివేదికను అందజేయనున్నారని ఆయన వివరించారు.

రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అగ్రగామిగా నిలపాలన్న లక్ష్యంతో అత్యంత ఆకర్షణీయమైన పారిశ్రామిక విధానం ప్రకటించిన ముఖ్యమంత్రి 24 గంటలు కూడా గడవక ముందే అధికారులను పార్కుల ఎంపికపై సర్వే కోసం పంపించారు.

ఫార్మా ఎడ్యుకేషన్, సినిమా సిటీల వంటివి ఉంటాయని గతంలోనే కెసీఆర్ ప్రకటించారు. వాటితో పాటు ప్లాస్టిక్, ఏరోస్పేస్, మెడికల్ డివైస్ ఉత్పాదక కేంద్రాలను కూడా అందుబాటులోకి తీసుకొస్తామని పారిశ్రామికవేత్తల సదస్సుల్లో హామీ ఇచ్చారు. ఇపుడు ఆ హామీలన్నింటికీ కార్యరూపం ఇచ్చే కార్యక్రమం చేపట్టారు.

రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలు ఇప్పటికే సేకరించిన ప్రభుత్వం ఆ భూములను తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (టీఎస్ఐఐసీ) అధీనంలోకి తీసుకు రానున్నది. అలాగే పారిశ్రామిక వాడల ఏర్పాటుకు టీఎస్ఐఐసీ, రెవెన్యూ, హెచ్ఎండీఏ, డీటీసీపీ (డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్) తదితర శాఖల అధికారులు పలుమార్లు భేటీ అయ్యారు. టీఎస్ఐఐసీ రూపొందించిన ప్రాథమిక ప్రతిపాదనల్లో సాధ్యాసాధ్యాలను స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పరిశీలించారు.

## రాచకొండలో సినిమా సిటీ

తెలంగాణలో సినిమా రంగాన్ని సుస్థిరం చేయడంతో పాటు ప్రపంచపటంలో గుర్తింపు పొందేలా 2 వేల ఎకరాల్లో సినిమా సిటీ ఏర్పాటు చేస్తామని సీఎం కేసిఆర్ ప్రకటించారు. తాజాగా ఆ సినిమాసిటీకి రాచకొండ అనుకూలమైందని అధికారులు ప్రతిపాదించారు. డిసెంబర్ 3న కేసీఆర్ ఏరియల్ సర్వే జరిపారు.

నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల మధ్య ఉన్న రాచకొండ గుట్టలు సినిమా సిటీకి చాలా అనుకూలంగా ఉంటాయని భావిస్తున్నారు. ఈ భూముల పరిస్థితిపై టీఎస్ఐఐసీ ఇప్పటికే నల్లగొండ జిల్లా కలెక్టర్‌ను



Sthanika_Color_Feb15.indd 9 14/02/15 3:34 PM



# రంగారెడ్డి, అదిలాబాద్ & ఖమ్మం జడ్‌పిటిసిలకు ఎ.ఎమ్.ఆర్.-అపార్డులో శిక్షణ

**ప్రజా ప్రతినిధులు ప్రజావసరాలను తీర్చేందుకు జడ్‌పిటిసిలు వారి నియోజవర్గాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వారి పాత్ర చాలా కీలకమైనది. తదనుగుణంగా వారి నైపుణ్యాలను, సామర్థ్యాలను పెంపొందించడానికి ఎ.ఎమ్.ఆర్.-అపార్డ్ శిక్షణలను అందిస్తోంది.**

మూడు జిల్లాలు - ఖమ్మం, రంగారెడ్డి, అదిలాబాద్‌ల జడ్‌పిటిసి శిక్షణా తరగతులను ఎ.ఎమ్.ఆర్ - అపార్డ్ జాయింట్ డైరెక్టర్ శ్రీ కె. యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంచాయతీరాజ్ వ్యవస్థలో జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ ప్రతినిధులుగా మంచి పాత్రను నిర్వహించి పేరు తెచ్చుకోవాలని, ఈ శిక్షణలో తమకున్న పాత్రను గ్రామాభివృద్ధికి జనవరి 19వ తేదీ నుండి 21 వరకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో వివిధ అంశాలపై నిపుణులు ఇచ్చిన సూచనలు, సలహాలను పాటిస్తూ సమన్వయంతో పనిచేయవలసిన అవసరం ఉందన్నారు.

శిక్షణలో భాగంగా నాయకత్వంపై మాజీ అపార్డ్ కమీషనర్ కె. చంద్రమౌళి మాట్లాడుతూ, నాయకుడు ప్రజాభివృద్ధి చేయాలంటే పదవులే అవసరం లేదు. గాంధీ ఏ పదవులు లేకున్నా దేశానికి సేవలు చేసి మహాత్ముడు అయ్యారు. అదే విధంగా నాయకులు తమ సేవలను ప్రజలకు అందించవలసిన అవసరం ఎంతో ఉందని, అభివృద్ధి క్రమంలో నాయకత్వం కీలకమైనదని శ్రీ కె. చంద్రమౌళి అన్నారు.

రంగారెడ్డి, ఖమ్మం, అదిలాబాద్ జడ్‌పిటిసిలు తమ విధులు, అధికారాలు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు. కాని జడ్‌పిటిసిలు తమకంటూ ఒక ఆఫీసు వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు. అందుకు అనుగుణంగా తమ స్థితి మెరుగు పరుచుకోవాల్సిన అవసరం ఉందని శిక్షణాధికారులు అభిప్రాయపడ్డారు.

మూడు రోజుల శిక్షణలో పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి రేమండ్ పీటర్ ఐ.ఎ.ఎస్, మూడు జిల్లాల నుండి దాదాపు 86 మంది జడ్‌పిటిసిలు ఈ శిక్షణలో పాల్గొన్నారు.

*- ఎమ్&పి*

వివరాలు అడిగింది. ఆ ప్రాంతంలోని కొంత భూమిని డిఫెన్స్ ఫైరింగ్‌కు కేటాయించారు. అయితే సినిమా సిటీ ఏర్పాటుకు ఈ ప్రాంతం అనుకూలమని నిర్ధారణకు ఇస్తే ఆ భూములను సేకరించడం పెద్ద కష్టమేమీ కాదన్న అభిప్రాయం ఉంది.

## 5 వేల ఎకారల్లో ఫార్మాసిటీ

ప్రాథమిక నిర్ణయం ప్రకారం 5 వేల ఎకరాల్లో ఫార్మాసిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనికోసం రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల మధ్య ముచ్చెర్లను ఎంపిక చేశారు. ఇక్కడ 2700 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉన్నట్లు సమాచారం. దానికి 1.2 కి.మీ. దూరంలోనే మరో 1200 ఎకరాల వరకు ఉంది. వీటినే ఏరియల్ సర్వే చేశారు. అలాగే ప్లాస్టిక్ మ్యానుఫాక్సరింగ్ క్లస్టర్‌ను 250 ఎకరాల్లో, ఎడ్యుకేషన్ పార్కును 450 ఎకరాల్లో ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలున్నాయి. వీటి ఏర్పాటుకు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వెలిమినేడు, కందుకూరు మండలం తిమ్మాపూర్, మీర్‌ఖాన్‌పేటపై దృష్టి సారించారు.

రంగారెడ్డి జిల్లా షాబాద్ ప్రాంతంలో దేవాదాయ శాఖ ఆధీనంలోని 2 వేల ఎకరాల్లోనూ అనుకూలమైన పార్కును ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదించారు. గతంలో ఇక్కడ నానోకార్ల ఉత్పత్తి కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలకున్నప్పుడు స్థానికుల వ్యతిరేకత ఎదురైంది. ఈసారి ప్రజలకు ఉపాధి అకాశాలు పుష్కలంగా కల్పించే పార్కును ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు.

అలాగే పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రస్తుతం టీఎస్ఐఐసీ ఆధీనంలోని స్థలాల్లో ఏయే రంగాలను ఏర్పాటు చేయవచ్చో అధ్యయనం చేస్తున్నారు. హెచ్ఎండీఏ పరిధిలో శంషాబాద్, సైబరాబాద్ జోన్లల్లో ఖాళీగా ఉన్న స్థలాల్లో ఏర్పాటు చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నారు.

*- ఐ & పిఆర్*



Sthanika_Color_Feb15.indd 10 14/02/15 3:34 PM



# ఆడపిల్లను కాపాడండి - ఆడపిల్లను చదివించండి

**ఆడశిశువులను తల్లి గర్భంలో ఉండగానే చంపివేసే సంస్కృతిని మానసికవ్యాధిగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివర్ణించారు. ఈ నీచానికి పాల్పడేవాళ్లను 18వ శతాబ్దం కన్నా వెనుకటి మనుష్యులుగా పేర్కొన్నారు. 'బేటీ బచావో భేటీ పఢావో' (ఆడపిల్లను కాపాడండి - ఆడపిల్లను చదివించండి) అనే పథకాన్ని స్త్రీ, పురుష నిష్పత్తి అతితక్కువగా ఉన్న రాష్ట్రాల్లో ఒకటైన 'హరియాణాలోని పానిపట్‌లో మోదీ జనవరి 23న ప్రారంభించారు.**

ఆడశిశువుల భ్రూణహత్యలకు సహకరించే వైద్యులపైన ప్రధాని విరుచుకుపడుతూ... "మీరు చదువుకున్నది ఈ పని చేయటం కోసం కాదు. డబ్బుల కోసమే మీరు ఈ పని చేస్తున్నట్లయితే ఆ పాపం సమాజానికి ద్రోహం చేయటంతో సమానం" అని చెప్పారు.

బాలికలకు భద్రతను, ప్రగతిని అందించే బాధ్యతను వైద్యులు నిర్వర్తించాలని కోరారు. భారతీయ సమాజంలో కుమారులకు విపరీతమైన ప్రాధాన్యం ఇవ్వటం, కుమార్తెలను వేరే ఇంటికి వెళ్లిపోయే వ్యక్తులుగా పరిగణిస్తూ వివక్ష చూపించటాన్ని ప్రస్తావిస్తూ, ఈ వివక్షత హర్యానాలో పరిమితం కాలేదని, దేశవ్యాప్తంగా ఉందని ప్రధాని చెప్పారు.

కుమారులుంటే వృద్ధాప్యంలో చూసుకుంటారన్న భావన మనదేశంలో బలంగా ఉందని, అదే నిజమైతే గత 50 ఏళ్లకాలంలో బోలెడన్ని వృద్ధాశ్రమాలు ఎందుకు ఏర్పాటయ్యాయని ప్రశ్నించారు. కుమారులున్నా కూడా సంతోషంగా లేని తల్లిదండ్రులు ఎంతోమంది ఉన్నారని చెప్పారు.

2006లో బోరుబావిలో పడిన ఓ ఐదేళ్ల బాలుడిని సురక్షితంగా బయటకు తీసుకురావటానికి 50 గంటల పాటు శ్రమించినప్పుడు యావత్‌దేశం ఆ బాలుడి కోసం ప్రార్థనలు చేసిందని ప్రధాని గుర్తుచేశారు. అదేవిధంగా చుట్టూ ఎంతోమంది ఆడశిశువులు హత్యకు గురవుతుంటే ఎందుకు స్పందించకుండా ఉంటున్నారని నిలదీశారు. ఇకనైనా ఈ దురాచారాన్ని నిలిపివేద్దామని పిలుపునిచ్చారు.

"ఈ దేశ ప్రధానమంత్రి ఒక యాచకుడిలాగా మీ ముందుకొచ్చాడు. కూతుళ్ల ప్రాణాల కోసం యాచిస్తున్నాడు" అని విజ్ఞప్తి చేశారు.

అంతరిక్షంలోకి ప్రయాణించిన తొలి భారతీయ మహిళ కల్పనా చావ్లాకు జన్మనిచ్చిన హరియాణా రాష్ట్రంలో మరెందరో కల్పనాచావ్లాలు వారి తల్లుల గర్భంలోనే ప్రాణాలు కోల్పోవటం ఎంతో బాధాకరమని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆడశిశువుల భ్రూణహత్యలకు అంతం పలుకుతామని. బాలికలపై వివక్ష చూపబోమని సభకు హాజరైనవారితో ప్రధాని ప్రతిజ్ఞ చేయించారు.

సభకు కేంద్రమంత్రులు మేనకాగాంధీ, రవిశంకర్ ప్రసాద్, స్మృతీ ఇరానీ, జేపీ నడ్డాతోపాటు హరియాణా గవర్నర్, ముఖ్యమంత్రి తదితరులు హాజరయ్యారు.

'భేటీ బచావో భేటీ పఢావో' ప్రచారకర్తగా నియమితులైె ప్రముఖ సినీనటి మాధురీదీక్షిత్ కూడా సభలో ఉన్నారు. మనదేశంలో ప్రతిరోజూ దాదాపు 2,000 ఆడశిశువుల భ్రూణహత్యలు జరుగుతున్నాయని మేనకాగాంధీ తెలిపారు. సమాన స్త్రీ, పురుష నిష్పత్తిని సాధించే గ్రామానికి రూ. కోటి ప్రోత్సాహకం ఇస్తామని ప్రకటించారు.

ఈ క్రమంలోనే ప్రతి ఏటా భారతదేశంలో జనవరి 24న మన దేశ 'జాతీయ బాలికల దినోత్సవం'గా జరుపుకోబోతున్నందుకు అందరం ఆనందపడదాం.

*- సిఎంపి*

## సుకన్య సమృద్ధి యోజన

- బాలికల సంఖ్య తక్కువగా ఉన్న రాష్ట్రాల్లో (తొలిదశలో 100 జిల్లాల్లో) అమలు.
- ఈ పథకం కింద పదేళ్లలోపు బాలిక పేరిట రూ. 1000 కనీస మొత్తంతో బ్యాంకు/పోస్టాఫీసు ఖాతాను తెరవవచ్చు.
- ఈ ఖాతాలో జమ చేసే సొమ్ముపై ఏటా 9.1 వడ్డీ, ఆదాయపుపన్ను రాయితీ లభిస్తుంది.
- అమ్మాయికి 18 ఏళ్లు వచ్చేవరకూ ఖాతాలోంచి సొమ్ము తీయటానికి వీల్లేదు.
- చిన్న వయసులోనే పెళ్ళి చేసి, ఖర్చుల కోసం ఈ ఖాతాలోని సొమ్ము తీయకూడదు.
- 18 ఏళ్లు నిండాక ఉన్నత చదువుల కోసం ఖాతాలోంచి సగంమొత్తం తీసుకోవచ్చు.
- అమ్మాయికి 21 ఏళ్ల వయసు వచ్చేవరకూ లేదా వివాహం జరిగే వరకూ (18 ఏళ్ల తర్వాతే) ఈ ఖాతా కొనసాగుతుంది.



Sthanika_Color_Feb15.indd 11 14/02/15 3:34 PM

కాకతీయులు పాలించిన వరంగల్‌కు పూర్వవైభవం తీసుకొచ్చి రాష్ట్రంలో ఒక అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖరరావు చెప్పారు. రాష్ట్రంలో హైదరాబాద్ తరువాత అతి పెద్ద నగరం వరంగల్, పట్టణాభివృద్ధి అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వేగంగా అభివృద్ధి చెందే వరంగల్‌ను భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది.

ఇప్పుడు ఈ నగర జనాభా 10 లక్షలు. రేపు అన్ని విధాలా పరిశ్రమలు, విద్యాలయాలు ఏర్పాటు చేస్తే, పెరిగే జనాభాకు అనుగుణమైన సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు.



# గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ (GWMC) గా వరంగల్ పట్టణం

వరంగల్‌ను వస్త్ర పరిశ్రమకు కేరాఫ్‌గా సూరత్, బీవండి, షోలాపూర్, తిర్పూర్ వంటి ప్రాంతాలకు దీటుగా దేశం గర్వించే విధంగా తీర్చిదిద్దేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి తన నాలుగు రోజుల పర్యటన ఉద్దేశాన్ని తన దార్శనికతను విలేకరుల సమావేశంలో పంచుకున్నారు. ఈ సందర్భంగా 'విజన్ వరంగల్' ను ఆవిష్కరించారు. హైదరాబాద్ బాగా కిక్కిరిసిపోయిందని, వరంగల్ ఆ విధంగా మారిపోకముందే రహదారుల వెడల్పు కార్యక్రమాలు, మురికి వాడలలో పేద ప్రజలకు పక్కా ఇండ్ల నిర్మాణం, మొక్కల పెంపకం, పార్కులతో కాకతీయ పురి కళకళలాడే విధంగా తయారు చేస్తామన్నారు.

## అన్ని వస్త్రాలు ఇక్కడే...

వరంగల్‌ను టెక్స్‌టైల్ హబ్‌గా మార్చాలన్నది తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రస్తుతం దేశంలో చీరెలు, చద్దర్లు, గార్మెంట్స్, స్పిన్నింగ్, వీవింగ్, ప్రింటింగ్, డైయింగ్ లాంటి ఉత్పత్తులు సూరత్, షోలాపూర్, బీవండి, తిర్పూర్ లాంటి భిన్న ప్రాంతాల్లో ఉన్నాయని, ఆ పరిశ్రమలన్నీ ఒకే చోట అదీ వరంగల్‌లో ఏర్పాటు చేయాలని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తుందన్నారు.

సూరత్, బీవండి, షోలాపూర్ ప్రాంతాల్లో దాదాపు నాలుగు లక్షల మంది జిల్లా వాసులు ఉన్నారని వారంతా ఉద్యమ సమయం



నుంచి మన దగ్గర పరిశ్రమ పెడితే తిరిగి ఇక్కడికి వస్తామని మాట ఇచ్చారని చెప్పారు. మన వాళ్లు వలస వెళ్లడం తిరిగి వారిని వెనక్కు తీసుకు రావాల్సిన బాధ్యత కూడా ఉందన్నారు.

గత ప్రభుత్వాల హయాంలో ప్రజలకు ఏం ఒరిగిందో తన బస్తీ పర్యటనల్లో బయటపడిందని అన్నారు. ఇవాళ నాయకులు, అధికారులు ఏం చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. వాళ్లకు నమ్మకం పోయిందని కేసీఆర్ అన్నారు. అందుకే వాళ్లలో ప్రభుత్వం మీద విశ్వాసం నెలకొల్పేందుకు తాను నాలుగురోజులు ఇక్కడే ఉండి ఇచ్చిన హామీ మేరకు ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశానని అన్నారు. మురికి వాడలలో ఇళ్ల నమూనాను హైదరాబాద్‌లో తయారు చేసి త్వరలోనే పంపిస్తానని తెలిపారు. వరంగల్‌ను ఒక ఆదర్శవంతమైన, సుందరమైన నగరంగా, మురికివాడలు లేని నగరంగా తీర్చి దిద్దాలంటే ముందు ఆ దిశగా ప్రజల్లో ఒక నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పించాల్సి ఉంటుందని తన నాలుగు రోజుల పర్యటన గురించి వివరించారు.

## నగరాభివృద్ధి

నగరాన్ని తీర్చిదిద్దేందుకు ప్రజలు కూడా ముందుకు రావాలని కేసీఆర్ అన్నారు. ఇక్కడ రహదారుల విస్తరణ కూడా అవసరమని చెప్పారు. నగరంలో ఉన్న సెంట్రల్ జైలు, ఆటోనగర్‌లను ఊరికి బయటకు మార్చాల్సి ఉందన్నారు. అలాగే కంతనపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా వచ్చే నీటిని నిల్వ చేసి అవసరమైనప్పుడు వినియోగించుకునేందుకు మూడు నాలుగు రిజర్వాయర్లు నిర్మించేందుకు ఆదేశాలు జారీ చేశానన్నారు. తాను మళ్ళీ వచ్చినప్పుడు ఎంజీఎం పరిస్థితిని అధ్యయనం చేస్తానని తెలిపారు.

జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జి. పద్మ, శాసనమండలి సభ్యులు బోడకుంటి వెంకటేశ్వర్లు, శాసనసభ్యులు దాస్య వినయ్‌భాస్కర్, కొండా సురేఖ, శంకర్‌నాయక్, ఆరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, డిఎస్ రెడ్యానాయక్ ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొన్నారు.



Sthanika_Color_Feb15.indd 12 14/02/15 3:34 PM

# జన్మభూమి - మా ఊరు

ప్రజల అభివృద్ధి, సంక్షేమే ధ్యేయంగా స్థూల అభివృద్ధి అజెండాతో ఉద్యమ స్ఫూర్తితో ప్రారంభించిన కార్యక్రమమే 'జన్మభూమి–మా ఊరు'. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కమ్యూనిటీ బేస్ట్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు ప్రతిరోజు ఒక గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించడంతో పాటు గ్రామ స్థాయిలో అమలు పరచవలసిన ముఖ్యమైన కాంపెయిన్లపై అవగాహన కల్పిస్తారు.

**పెన్షన్లు :** అర్హులను గుర్తించి, నమోదు చేసుకోవటం, అనర్హులను తొలగించటం.

**హెల్త్ క్యాంప్స్ :** ప్రాథమిక ఆరోగ్య తనిఖీ మరియు రెఫరల్ సేవలు

**వెటర్నరీ క్యాంప్స్ :** పశువులకు ఆరోగ్య తనిఖీ, టీకాలు మరియు

**ఈ క్రింది 5 కాంపెయిన్లపై ప్రజలకు అవగాహన కల్పించడం.**

* పేదరికంపై గెలుపు
* పొలం పిలుస్తోంది
* బడి పిలుస్తోంది
* నీరు - చెట్టు * స్వచ్ఛ ఆంధ్ర

అంతేగాక ప్రాథమిక, సామాజిక సాధికారిత, నైపుణ్యాభివృద్ధి సూక్ష్మ ప్రణాళికలో భాగంగా ఉండే విధంగా అవగాహన కల్పించడం, గ్రామ/వార్డు కార్యాచరణ ప్రణాళిక మరియు విజన్ తయారీకి సంబంధిత సమాచారాన్ని సేకరించి తయారు చేసుకోవడం మరియు మిషన్ బేస్ట్ అభివృద్ధి వ్యూహంలో భాగంగా సర్వతోముఖాభివృద్ధికి ఈ క్రింది 7 మిషన్లను ఏర్పాటు చేయడం జరిగింది.




### 1. ప్రాథమిక రంగ మిషన్

మైక్రో ఇరిగేషన్, మైక్రో న్యూట్రియెంట్లు, ఉద్యానవన తోటల పెంపకంలో దుబారాను అరికట్టడం, శీతల గిడ్డంగుల ఏర్పాటు మొదలైనవి.

### 2. సామాజిక సాధికారతా మిషన్

వైద్య, విద్యా సేవలను మరింత మెరుగ్గా అందించటం, బలహీన వర్గాల అభివృద్ధికై ప్రత్యేక శ్రద్ధ, తద్వారా సమానత్వ సాధన.

### 3. విజ్ఞానం మరియు నైపుణ్యాభివృద్ధి మిషన్

యువత నాణ్యమైన విద్యతోపాటు జీవనోపాధిని పొందటానికి అవసరమైన నైపుణ్యాల అభివృద్ధి.

### 4. పట్టణాభివృద్ధి మిషన్

3 మెగా సిటీలు, 10 స్మార్ట్ సిటీలు ఏర్పాటు చేయటంతో పాటు సుస్థిరమైన పట్టణాభివృద్ధి సాధన.

### 5. పారిశ్రామిక రంగ మిషన్

అనుత్పాదక రంగాన్ని బలోపేతం చేయడం, ప్రత్యేక ప్రాంతీయ ఇండస్ట్రియల్ పార్కుల అభివృద్ధి, ఎలక్ట్రానిక్స్ తయారీ హబ్ ఏర్పాటు.

### 6. మౌలిక వసతుల మిషన్

పరిశ్రమల అభివృద్ధి, రహదారి సౌకర్యాలు, రవాణా సౌకర్యాలు, రాష్ట్ర-స్థాయి గ్రిడ్ల ఏర్పాటు

### 7. సేవారంగ మిషన్

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా స్థూల ఆదాయ ఉత్పత్తిని పెంపొందించటం.

## గ్రిడ్స్

1. *మంచినీటి గ్రిడ్* (Water Grid) : ఎన్.టి.ఆర్ సుజల పథకం క్రింద అన్ని గ్రామాలకు 365 రోజులు మంచినీరు సరఫరా చేయటం.

2. *విద్యుచ్ఛక్తి గ్రిడ్* (Power Grid): ఆంధ్రప్రదేశ్‌లో అత్యుత్తమమైన విద్యుచ్ఛక్తి గ్రిడ్ కలదు. నెమీటరింగ్ సోలార్ పాలసీ ద్వారా వినియోగదారులకు కూడా మరింత మెరుగైన సేవలు అందించడం.

3. *సహజ వాయు గ్రిడ్* (Gas Grid) : ఇండస్ట్రియల్ అవసరాలకు మరియు వినియోగదారుల అవసరాలకు కావలసిన గ్యాస్‌ను సక్రమంగా సరఫరా చేయటం.

4. *ఫైబర్ ఆప్టిక్ గ్రిడ్* (Fiber Optic Grid) : మండల స్థాయి నుండి ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోనికి ఆప్టికల్ల ఫైబర్ నెట్‌వర్క్ ఏర్పాటు

5. *రహదారి గ్రిడ్* (Road Grid) : అన్ని జాతీయ రాష్ట్రీయ రహదారి మార్గాల నుండి మారుమూల ప్రాంతాలకు కూడా రహదారి సౌకర్య కల్పన.

◆



Sthanika_Color_Feb15.indd 13 14/02/15 3:34 PM

# నీతి ఆయోగ్ ఆవిర్భావం

కేంద్ర ప్రభుత్వ కేబినెట్ తీర్మానంతో మార్చి 15, 1950 వ సంవత్సరంలో ప్రణాళిక సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దేశంలో నూతనంగా స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వాలకు పరిపాలనానుభవం లేనందున ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పథకాలు చేపట్టేందుకు మార్గదర్శనం చేయడానికి ఆ పథకాల అమలును సమీక్షించడానికి ఒక ఉన్నతస్థాయి సంస్థ అవసరమని భావించిన ఆనాటి ప్రధానమంత్రి నెహ్రూ ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేయడంలో ప్రముఖ భూమికను పోషించారు.

ఈ కారణంగానే ప్రణాళికా సంఘాన్ని ఆయన మానసపుత్రికగా అభివర్ణించడం జరిగింది. స్వాతంత్ర్యానంతరం మౌలిక సదుపాయాల సృష్టికి, వ్యవసాయ, పారిశ్రామికాభివృద్ధికి భారీ పెట్టుబడులను సమీకరించే స్థితిలో ప్రైవేటు రంగం లేని కారణంగా ప్రభుత్వరంగం ఆ బృహత్తర కార్యాన్ని నిర్వహించవలసి వచ్చింది. ఇందుకోసం సోవియట్ యూనియన్ తరహా పంచవర్ష ప్రణాళికలను అమలు చేయడం జరిగింది. 2015 జనవరి మొదటి తేదీన ప్రణాళికా సంఘం స్థానంలో నీతి ఆయోగ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.



రద్దయిన ప్రణాళికా సంఘం ఆధ్వర్యంలో 12వ పంచవర్ష ప్రణాళికలు అమలు చేయబడ్డాయి. ఇవికాక ఆరు వార్షిక ప్రణాళికలను కూడా అమలు చేయడం జరిగింది. ప్రస్తుతం 12వ పంచవర్ష ప్రణాళిక అమలులో ఉంది.

మొదటి పంచవర్ష ప్రణాళికా కాలం నుండి 11 వ పంచవర్ష ప్రణాళికా కాలం వరకూ జరిగిన పారిశ్రామికాభివృద్ధిని సమీక్షిస్తే కొన్ని ఒడుదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ మనదేశం మిగితా అభివృద్ధి చెందుతున్న దేశాల కంటే ఎక్కువ పారిశ్రామికాభివృద్ధి 1951వ సంవత్సరం నుండి ఇప్పటివరకూ పారిశ్రామికాభివృద్ధి ఒక్కో రకంగా జరుగలేదు.




ప్రారంభంలో 1951-1965 సంవత్సరాల మధ్య పారిశ్రామికంగా ఎనిమిదిశాతం అభివృద్దిని సాధించాం. ఆ తరువాత పారిశ్రామికాభివృద్ధిలో హెచ్చుతగ్గులు సంభవించాయి. మనదేశంలో పారిశ్రామికాభివృద్ధి అన్ని ప్రాంతాలలో ఒకేరకంగా జరగలేదు. ఉన్న పరిశ్రమలలో 39.3 శాతం పరిశ్రమలు మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు రాష్ట్రాలలో నెలకొల్పడం జరిగింది.

వెనుకబడిన రాష్ట్రాలయిన మధ్యప్రదేశ్, బీహార్, ఒరిస్సా వంటి రాష్ట్రాలలో కొన్ని ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించినప్పటికీ ఈ ప్రాంతాలలో గణనీయమైన పారిశ్రామికాభివృద్ధి జరుగలేదు. దేశంలో పేదరికం, ఆకలి, అవిద్య, అనారోగ్య నిర్మూలనలో ప్రణాళికా సంఘం విఫలమయింది.

## సూపర్ క్యాబినెట్‌గా ఎదిగిన ప్రణాళికా సంఘం

ప్రణాళికా సంఘం కేవలం సిఫారసు చేసే 'స్టాఫ్ ఏజెన్సీ' అయినా రాష్ట్రాలకు నిధుల కేటాయింపును నియంత్రించే సంస్థగా మారింది. 2014 ఫిబ్రవరిలో ఏర్పాటైన స్వతంత్ర మదింపు కార్యాలయం ఈ విషయాన్ని స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని 280 వ ప్రకరణ ప్రకారం నిర్ధిష్ట ఫార్ములను అనుసరించి రాష్ట్రాలకు నిధుల కేటాయింపు అధికారం, కేంద్ర ఆర్థిక కమీషన్‌కు చెందుతుంది.

ప్రణాళికా సంఘం ఆర్థిక కమీషన్ అధికారాలను హరిస్తూ నిర్ణయాలు గైకొనడం గమనార్హం. ఈ కారణంగానే ఆనాటి ఆర్థికమంత్రి జాన్ మత్తాయ్ ప్రణాళికా సంఘాన్ని 'సూపర్ క్యాబినెట్'గా అభివర్ణించారు. ప్రణాళికా సంఘంలో రాష్ట్రాలకు కనీసం ప్రాంతాల వారీగా కూడా సభ్యత్వం కల్పించకపోవడం, కేంద్రం ఒంటెద్దు పోకడలను అనుసరించడం సమైక్య స్ఫూర్తికీ పూర్తిగా విరుద్ధం.

ప్రణాళికా సంఘం రూపొందించిన ప్రణాళికలను సమీక్షించి, ఆమోదం తెలపడం కోసం 1952వ సంవత్సరంలో జాతీయ అభివృద్ధి మండలిని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రధానమంత్రి అధ్యక్షతన, రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఏర్పడిన సంస్థ ప్రణాళికా సంఘం విధివిధానాలపై ప్రభావం చూపలేకపోయింది.

ప్రణాళిక సంఘం, జాతీయ అభివృద్ధి మండలి రాజ్యాంగబద్ద సంస్థలుగాని, చట్టబద్ద సంస్థలుగానీ కావు. ప్రణాళికా సంఘం అనుసరించిన కేంద్రీకరణ విధానాల వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయం కోసం ప్రణాళికా సంఘాన్ని సూచించవలసిన పరిస్థితి ఏర్పడింది.



Sthanika_Color_Feb15.indd 14 14/02/15 3:34 PM

## పెరిగిన ప్రయివేటు రంగం పాత్ర

సోవియట్ యూనియన్ పతనం ప్రణాళికా విధానాన్ని ప్రశ్నార్థకంగా మార్చింది. 1989వ సంవత్సరం నుండి ఆర్థిక సరళీకరణ చేపట్టిన కమ్యూనిస్టు చైనా ప్రణాళికా అనే పదాన్ని మార్గదర్శక నియమావళిగా మార్చివేసింది. ప్రణాళికా సంఘానికి జాతీయ అభివృద్ధి సంస్కరణల సంఘం అని పున:నామకరణం చేసింది.

కేంద్రీకృత సోషలిస్టు ప్రణాళికా వ్యవస్థకు బదులుగా వికేంద్రీకృత సరళీకరణ వ్యవస్థను చేపట్టడం ద్వారా చైనా నేడు ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించింది. స్వాతంత్ర్యానంతరం సుమారు 50 సంవత్సరాలకాలం ప్రభుత్వరంగ పరిశ్రమలు భారత ఆర్థిక వ్యవస్థలో కీలకమైన పాత్రను పోషించాయి. 1951 వ సంవత్సరంలో మొదటి పంచవర్ష ప్రణాళికను ప్రారంభించినప్పుడు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల సంఖ్య ఐదు కాగా, 1984-85 సంవత్సరం నాటికి ఈ సంఖ్య 221 కి పెరిగింది. ఇవికాక వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తమ సొంత ప్రభుత్వరంగ సంస్థలను నెలకొల్పుకోవడం జరిగింది.

ప్రభుత్వరంగ సంస్థలు ఆశించిన ఫలితాలను సాధించడంలో విఫలమయ్యాయని భావించిన ఆనాటి పి.వి. నరసింహారావు ప్రభుత్వం 1991వ సంవత్సరంలో ఉదారవాద ప్రయివేటీకరణ విధానాన్ని ప్రకటించింది. తదనంతరం పారిశ్రామిక రంగం నుండి ప్రభుత్వరంగం వాటాలను క్రమక్రమంగా ఉపసంహరించుకోవడం జరుగుతోంది. ప్రయివేటు రంగం ప్రాముఖ్యం పెరుగుతున్న దృష్ట్యా ప్రస్తుత సంస్కరణల యుగంలో ప్రణాళిక సంఘం సహజంగానే తన ప్రాముఖ్యాన్ని కోల్పోయింది. ప్రణాళికాసంఘం దళితుల సాధికారత, భూసంస్కరణల అమలు, దారిద్ర్య నిర్మూలన, ప్రాంతీయ అసమానతలను రూపుమాపడంలో విఫలమయ్యింది. ప్రణాళికల రూపకల్పనలో పూర్తిగా కేంద్రీకృత ధోరణులను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను హరించింది.

ఈ కారణాల దృష్ట్యానే ప్రణాళికా సంఘాన్ని రద్దు చేయాలన్న విషయం తెరపైకి వచ్చింది. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రణాళిక సంఘంతో తనకు చేదు అనుభవం ఉన్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంగీకరించారు. బహుశా ఈ కారణంగానే ఆయన ప్రణాళికా సంఘాన్ని రద్దు చేస్తున్నట్లు తన స్వాతంత్ర్య దిన ప్రసంగంలో ప్రకటించి ఉండవచ్చు.

ప్రణాళికా సంఘాన్ని రద్దు చేసే విషయాన్ని చర్చించడం కోసం2014 డిసెంబర్ 12 న ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కాంగ్రెసు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మినహా, మిగతా రాష్ట్రాల ముఖ్యమంత్రుల ప్రణాళికా సంఘం పనిచేసిన తీరు పట్ల అసమ్మతిని వ్యక్తపరచడమే కాక, దాన్ని రద్దు చేయాలన్న ప్రతిపాదనకు అనుకూలంగా స్పందించడంతో ప్రణాళికా సంఘాన్ని రద్దు చేయాలన్న మోదీ నిర్ణయానికి మద్దతు లభించినట్లయింది. ప్రణాళికా సంఘం స్థానంలో ఏ రకమయిన సంస్థను ఏర్పాటు చేయాలన్న విషయంలో ముఖ్యమంత్రులు ఒక నిర్ణయానికి రాలేకపోయారు.

## నీతి ఆయోగ్ ఆవిర్భావం

ముఖ్యమంత్రుల సమావేశం జరిగిన మూడు వారాల తరువాత రద్దయిన ప్రణాళికా సంఘం స్థానంలో కేంద్రప్రభుత్వం 2015 జనవరి మొదటి తేదీన 'నీతి ఆయోగ్' ను ఏర్పాటు చేసింది. ఈ సంస్థ ప్రధానమంత్రి అధ్యక్షతన పనిచేస్తుంది. ఒక పూర్తి కాలం ఉపాధ్యక్షుడు కార్యనిర్వహణాధికారిగా పనిచేస్తాడు.

నీతి ఆయోగ్‌లో నలుగురు కేంద్రమంత్రులు పదవీ రీత్యా సభ్యులు, వీరు కాక ఐదుగురు పూర్తి కాల సభ్యులు, ఇద్దరు పాక్షిక కాల సభ్యులు ఉంటారు. ఇద్దరు పాక్షికుల సభ్యులను ప్రముఖ విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థల నుండి ఎంపిక చేసుకుంటారు.

'నీతి ఆయోగ్' మొదటి ఉపాధ్యక్షుడుగా భారతీయ అమెరికా ప్రముఖ స్వేచ్ఛా వాణిజ్య ఆర్థికవేత్త అరవింద్ పనగడియా నియమింపబడ్డారు. పనగడియా అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్ర ఆచార్యుడు. అంతకుముందు ఆయన ఆసియన్ అభివృద్ధి బ్యాంక్ ప్రధాన ఆర్థిక వేత్తగా, మేరీ ల్యాండ్ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ ఆర్థిక శాస్త్ర కేంద్రం ఆచార్యుడిగా, కో డైరెక్టరుగా పనిచేసేవారు.

ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ వాణిజ్య సంస్థ యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్‌ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్‌లో వివిధ హోదాలలో పనిచేశారు. రాజస్థాన్ విశ్వవిద్యాలయం నుండి పట్టా పొందిన పనగడియా ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయం నుంచి అర్థశాస్త్రంలో డాక్టరేటు పట్టాను పొందారు.

ఆర్థిక రంగంలో అపార అనుబంధమున్న అరవింద పనగడియా 'నీతి ఆయోగ్' ఆశయాల సాధనకు ఆ వ్యక్తి పూర్తికాలపు సభ్యుడిగా నియమితులైన సబిబేక్ డే బ్రాయ్ కేంబ్రిడ్జ్‌లో చదువుకొన్నారు. కేంద్ర ప్రభుత్వంలో వివిధ హోదాల్లో పనిచేశారు.

మరోపూర్తికాల సభ్యుడు వి. కె. సారస్వత్ రక్షణ శాఖ మంత్రికి ప్రధాన శాస్త్ర సలహాదారునిగా పనిచేశారు. పృథ్వీ క్షిపణి తయారీ కార్యక్రమంలో దాన్ని సైన్యం అమ్ముల పొదలోకి చేర్చడంలో కీలక పాత్ర పోషించారు.

ఈయన హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరు పట్టాను పొందారు. కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అరుణ్ జైట్లీ, సురేష్ ప్రభు, రాధా మోహన్ సింగ్‌ల సం 'నీతి ఆయోగ్' అధికార రీత్యా సభ్యుల గాను నితిన్ గడ్కరీ, స్మృతి జుబిన్ ఇరానీ, థావర్ చందర్ గెహ్లాట్‌ను ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారు.

ప్రణాళికా సంఘంలో రాష్ట్ర ముఖ్యమంత్రులకు స్థానం కల్పించలేదు ఇందుకు భిన్నంగా 'నీతి ఆయోగ్'లో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లకు సభ్యత్వం కల్పించడం స్వాగతించాల్సిన నిర్ణయం.

భారత రాజ్యాంగ నిర్మాతలు భారతదేశాన్ని 'రాష్ట్రాల కలయిక'గా అభివర్ణించారు. రాష్ట్రాలు బలోపేతంగా ఉంటేనే కేంద్రం బలోపేతమవుతుంది. 'నీతి ఆయోగ్'లో రాష్ట్ర ముఖ్యమంత్రులను భాగస్వాములను చేయడం వలన సమైక్య భావన బలోపేతమవుయింది.

దేశ, రాష్ట్రాల ప్రణాళికల రూపకల్పనలో ముఖ్యమంత్రులకు స్థానం కల్పించడం సమర్థనీయం. మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా విధాన నిర్ణయాలను చేసి భారతదేశ సమగ్ర ఆర్థిక సామాజిక అభివృద్ధికి 'నీతి ఆయోగ్' కృషి చేస్తుందని ఆశిద్దాం.

*- డా॥ పులకంటి మోహన్ రావు*

*అసోసియేట్ ప్రొఫెసర్, రైల్వే డిగ్రీ కళాశాల, సికింద్రాబాద్*



Sthanika_Color_Feb15.indd 15 14/02/15 3:34 PM





సూర్యపేట మండలం, తాళ్ల ఖమ్మం పహాడ్ బి.ఎన్.వి.లకు, గ్రామస్థులకు మద్యపానంపై
అవగాహన కలిస్తున్న పోలీస్ అధికారులు

# భారత్ నిర్మాణ్ వాలంటీర్ల





'స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో పాల్గొన్న బట్వారం మండలం భారత్ నిర్మాణ్ వాలంటీర్లు





రాజీవ్ గాంధీ స్వసక్తీకరణ్ అభియాన్‌పై విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన
సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ అధికారులు

Stha_FebSpread.indd 2 14/02/15 3:39 PM





'స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం మండలం
అమీర్‌పేట గ్రామ భారత్ నిర్మాణ్ వాలంటీర్లు

# అపూర్వ విజయాలు





రాజీవ్ గాంధీ పంచయితీ స్వసక్తీకరణ్ అభియాన్‌పై జరిగిన
ఎస్సీ, ఎస్టీ సర్పంచ్‌ల ప్రత్యేక శిక్షణలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులు





కేంద్ర ప్రభుత్వ పథకాల అవగాహన సదస్సులో పాల్గొన్న
రంగారెడ్డి జిల్లా మొమిన్‌పేట భారత్ నిర్మాణ్ వాలంటీర్లు

Stha_FebSpread.indd 3 14/02/15 3:39 PM




# నిడదవోలు సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు జనవరి 18 ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా స్మార్ట్ విలేజ్, స్మార్ట్ వార్డ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం పార్టీ విజయానికి బాటలు వేసిన పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలులో ప్రారంభమైంది.



Sthanika_Color_Feb15.indd 16 14/02/15 3:34 PM

ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు 18 కి.మీ. పాదయాత్ర నిర్వహించి, నిడదవోలు చేరుకున్నారు. అక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ, నిడదవోలులో ఎన్టీఆర్ వర్ధంతిని ప్రజల సమక్షంలో జరుపుకోవడం ఒక అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు, ఒక వ్యవస్థ అని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచమంతా చాటిచెప్పిన ఏకైక నాయకుడు నందమూరి తారక రామారావు అని, ఆయన ఏ ఆశయాల కోసం పోరాడారో ఆ ఆశయాల సాధన కోసం అందరూ మరోసారి పునరంకితం కావలసిన అవసరం ఉందన్నారు.

స్మార్ట్ గ్రామం, స్మార్ట్ వార్డ్ ఎక్కడ ప్రారంభించాలన్న ఆలోచన వచ్చినపుడు తెలుగుదేశం పార్టీకి పూర్తిగా సహకరించిన జిల్లా పశ్చిమ గోదావరి 15 మంది ఎంపీలు, ఎంఎల్ఏలను, అన్ని మునిసిపల్ ఛైర్మన్ స్థానాలను గెలిపించారు. ఒకటి రెండు స్థానాలు తప్ప జిల్లా పరిషత్‌లో దాదాపు అన్ని స్థానాలకు తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించారు. ఇంతటి అభిమానం జిల్లా అయిన పశ్చిమగోదావరికి తన జీవితాంతం మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు.

రాజకీయాల్లో కష్టపడి పనిచేసేది ప్రజలు కూడా అర్థం చేసుకోవాలని పనిచేస్తాం. ప్రజలలో ముఖ్యమంత్రిగా ఒక చైతన్యం తీసుకురావాలని, అదే విధంగా సమాజంలో కొందరు ముఖ్యమైన వ్యక్తులకి బాధ్యత గుర్తుచేయాల న్నారు.

ఆ రోజు అందరూ ఉద్వేగంతో ఉన్నారని, రాష్ట్ర ప్రజానీకం ఆందోళనలో ఉన్నారని, అభద్రతాభావంతో ఉన్నారన్నారు. అందుకే తిరుపతికి వచ్చిన ప్రధానమంత్రిని కలిశానని, ఎవరూ భయపడవలసిన అవసరం లేదన్నారు. తను ఢిల్లీలో ఎన్డీఏ తరపున ఉంటానని ఇక్కడ టీడీపీ తరపున శ్రీ చంద్రబాబునాయుడు గారున్నారని, అందర్నీ ఆదుకుంటామని శ్రీ నరేంద్రమోడీగారు భరోసా ఇచ్చిన విషయం కూడా గుర్తు చేశారు.

తను కూడా ఒక హామీ ఇచ్చానని, మరేం భయపడవలసిన అవసరం లేదన్నారు. తను కష్టపడతానన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది తనేనని, ప్రపంచపటంలో హైదరాబాద్ పెట్టినట్లే, మళ్లీ ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేసే బాధ్యతను తీను తీసుకుంటానని హామీ ఇచ్చానని, ఆ రోజున నమ్మి మళ్ళీ ఈ రాష్ట్రం అభివృద్ధి కావాలని, నూతన రాష్ట్రంలో సవాలక్ష సమస్యలు ఉన్నాయని, అందుకనే అందరూ ఆలోచించి ఈ ప్రభుత్వం రాష్ట్రాన్ని బాగు చేస్తారని అందరూ నమ్మి అవకాశమిచ్చారు. ఈ విషయం జీవితంలో ఎపుడూ మర్చిపోలేనని, ఈ రోజు నూతన సంవత్సరంలో సంక్రాంతి జరుపుకుంటున్నామని, సంక్రాంతి తెలుగు వారికి ముఖ్యమైన పండుగ, పండగంటు ధనవంతుల కే పండుగ కాదు, పేదవాళ్ళ కళ్లల్లో ఆనందం చూడాలని, వాళ్లు కూడా పండగ చేసుకొని ఆత్మగౌరవంతో బ్రతకాలని పండగనాడు పప్పన్నం, నెయ్యితో పేదవారు భోజనం చేయాలని తలచి 100 గ్రా నెయ్యితో సహా ఆరు వస్తువులను ప్రభుత్వం ఉచితంగా అందించిందన్నారు.

ఈ ఘనత ఈ ప్రభుత్వానిదేనని, దీనివలన ఆత్మ విశ్వాసం, ఆత్మగౌరవం పెరిగిందన్నారు. పేదవారికొక ధైర్యం కావాలని, వారిని కూడా కాపాడుకోవాలన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న అందరి కష్టాలు చూసి, సమస్య ఎంతదైనా ఫర్వాలేదని, ఆ ఉద్దేశ్యంతోనే ఈ రోజు ఈ కార్యక్రమం చేశానన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలైందని, అనేక సమస్యలు, సవాళ్ళు ఉన్నాయని అన్నారు.

ప్రతి పేదవానికి వృద్ధాప్య పింఛను రూ. 1000 ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పింఛను 5 రెట్లు పెంచామని, పేదవారిలో భరోసా పెరిగిందని, ఆత్మ విశ్వాసం పెరిగిందని అన్నారు

విద్యుత్ విషయంలో కొన్ని నిర్ణయాలు తీసుకున్నామన్నారు. దీనివలన ఇళ్లకూ, పరిశ్రమలకు 24 గంటలూ విద్యుత్, వ్యవసాయానికి 7 గంటలు కరంటు ఇచ్చే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోగలిగామన్నారు.

రైతుల ఋణ విముక్తి ధైర్యంగా అమలు చేశామన్నారు. కోటయ్య కమిటీ రూ. 1 లక్ష ఇవ్వమంటే, రూ. 1.50 లక్ష ఇచ్చామన్నారు.

రైతులతో ఈ ప్రభుత్వం ఉంటుందని, వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తుందని, కౌలు రైతులను ఆదుకునే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. డ్వాక్రా సంఘాలు పెట్టి, పొదుపు ఉద్యమం



తనే నేర్పించానన్నారు. ఆ రోజుల్లో అందరినీ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, ఇండస్ట్రీస్ పెట్టి అందర్ని ముందుకు తీసుకుపోయానన్నారు.

డ్వాక్రా సంఘాలకు కూడా హామీ ఇస్తున్నాని, ఏదైతే వడ్డీ కడుతున్నారో వారు కట్టవలసిన పని లేదని, డ్వాక్రా సంఘాలకు ఈ మధ్యన వేసిన వడ్డీని భరించే బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుందన్నారు. ఒక్కో సభ్యురాలికి రూ. 10 వేలు చొప్పున సంఘంలో 14 మంది ఉంటే ఒక్కో సంఘానికి రూ. 1.40 లక్షలు చొప్పున సహాయం చేసే బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుందన్నారు.

ఒక ప్రక్క అభివృద్ధి చేయాలని, మరో పక్క సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసి, ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. దీనికి మరింత సమయం పడుతుందని, అందుకే ప్రజల భాగస్వామ్యం అవసరమని, భారతదేశంలో ఎక్కడాలేని 934 కి.మీ పొడవైన సముద్ర తీరం ఆంధ్రప్రదేశ్‌లో ఉందన్నారు. విదేశాలతో ఎగుమతులు, దిగుమతులు చేసుకోవచ్చన్నారు. పెద్ద ఎత్తున పరిశ్రమలు పెట్టుకోవచ్చన్నారు. ఇంకో పక్క ఖనిజ సంపద ఉందని, ఉన్న వనరులని ఉపయోగించుకుని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ముందంజలో ఉండాలని రైతు రుణా మాఫీ ముఖ్యమని శ్రీ చంద్రబాబు పేర్కొన్నారు.



Sthanika_Color_Feb15.indd 17 14/02/15 3:34 PM



# మహా నగరి – నవ్యాంధ్ర

**నవ్యాంధ్ర రాజధాని నగరం పరిధి 122 కిలోమీటర్లు. ఈ మహానగరిని నిర్మించే రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (క్రీడ) విస్తీర్ణం 7068 చదరపు కిలోమీటర్లు. ఇది దేశంలోనే మూడో అతి పెద్ద పట్టణాభివృద్ధి సంస్థ. ఊహించిన దానికన్నా ఎక్కువ విస్తీర్ణంలోనే నవ్యాంధ్ర రాజధానిని నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం తొలి అడుగు వేసింది. సీమాంధ్రకు రాజధాని లేకుండానే రాష్ట్రాన్ని విభజించారని ఆందోళన చెందుతున్న ప్రజానీకానికి ఊరట కలిగించేలా భారీ అంచనాలతో క్రీడ చట్టాన్ని తెచ్చింది.**

క్రీడ బిల్లుకు గవర్నర్ నరసింహన్ ఆమోద ముద్ర వేశారు. ఆ వెంటనే న్యాయశాఖ దీనిని చట్టంగా పేర్కొంటూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. అప్పటి నుంచి క్రీడ చట్టం అమల్లోకి వచ్చినట్లు అయింది. గుంటూరు, కృష్ణా జిల్లాల్లో దాదాపు సగం ప్రాంతాలను క్రీడ పరిధిలోకి తీసుకొచ్చారు. చట్టం అమల్లోకి రావడంతో - ఇప్పటివరకూ గ్రామాలు, పంచాయతీలుగా ఉన్న ఊళ్లు ఇక నుంచి అర్బన్ పరిధిలోకి రానున్నాయి. ఈ రెండు జిల్లాల్లో కలిపి 80 మండలాలు క్రీడ పరిధిలో ఉంటాయి. క్రీడ ఏర్పాటుతో విజయవాడ, గుంటూరు, తెనాలి, మంగళగిరి (వీజీటీఎం) పట్టణాభివృద్ధి సంస్థ రద్దయింది. ఈ మేరకు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

చట్టంలోని సెక్షన్(4) లోని సబ్ సెక్షన్ (1) ప్రకారం వీజీటీఎం-ఉడా రద్దు అధికారం క్రిందకు ఉంది. దీంతో కృష్ణా, గుంటూరు జిల్లాల్లో దాని పరిధిలోని ప్రాంతాలన్నీ క్రీడ పరిధిలోకి వచ్చాయి. ఇప్పటి వరకూ మంగళగిరికి ఇటు విజయవాడ, అటు గుంటూరు వేర్వేరుగా అభివృద్ధి చెందుతూ రెండు నగరాలుగా మారాయి. తుళ్ళూరు కేంద్రంగా రాజధాని అభివృద్ధి చెందితే ఈ రెండు నగరాలకు దీటుగా అటు అమరావతి నుంచి ఇటు తెనాలి వరకూ మరో కొత్త నగరం రూపుదిద్దుకోనుంది.

విజవాడ, గుంటూరు, తెనాలి, తుళ్ళూరు అంతా కలిపి భవిష్యత్‌లో ఓ మహా నగరంగా మారినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. రాజధాని పరిధిలో మెట్రో రైలు, అఖిల భారత సంస్థలు, భారీ పరిశ్రమలు ఏర్పాటైతే మహానగరం వాతావరణం వస్తుందని చెబుతున్నారు. క్రీడ బిల్లుకు గవర్నర్ ఆమోదంతో, దాని ఆవశ్యకత, ప్రాధాన్యాలను వివరిస్తూ ఏపి ప్రభుత్వం ఆరు ఉత్తర్వులను జారీ చేసింది.




Sthanika_Color_Feb15.indd 18 14/02/15 3:34 PM

## క్రీడ ఆవశ్యకత . . . ప్రాధాన్యాలు

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన అనంతరం రాజధాని కూడా లేని రాష్ట్రానికి నూతన రాజధాని నిర్మాణం అవసరమని భావించిన ఏపీ ప్రభుత్వం పట్టణాభివృద్ధి, ప్రభుత్వం సంస్థల నిపుణులతో పలు దఫాలుగా భిన్న కోణాల్లో సంప్రదింపులు జరిపింది. వారి సూచన సలహాలను పరిగణనలోకి తీసుకుని నూతన రాజధాని ఏర్పాటుకు విజయవాడ పరిసర ప్రాంతాలను ఎంపిక చేసుకుంది. ఈ మేరకు సిఎం గత అసెంబ్లీలో ప్రకటన చేశారు. దీనికి అసెంబ్లీ ఆమోదం కూడా లభించింది. ఇటీవల ముగిసిన అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో రాజధాని ప్రాంత అభివృద్ధి అథారిటీ (క్రీడ) బిల్లు వేయడంతో తక్షణమే చట్టంగా రూపాంతరం చెంది అమల్లోకి వచ్చింది. రాష్ట్ర జనాభా, సమర్థపాలన సౌలభ్యంతోపాటు రాష్ట్రంలోని నలుమూలలకూ అందుబాటులో ఉండేందుకు వీజీటీఎం పరిధిని రాజధానిగా ఎంపిక చేశారు.

## క్రీడకు ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి



రాజధాని ప్రాంత అభివృద్ధి అథారిటీ (క్రీడ)కి ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వైస్ ఛైర్మన్‌గా ఉంటారు. ఆర్థిక మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, ఇంధన, మౌలిక సదుపాయాల కల్పన శాఖ ముఖ్య కార్యదర్శి, అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి, పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి సభ్యులుగా, క్రీడ కమీషనర్ సభ్య కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

క్రీడ చట్టంలోని సెక్షన్-4లోని క్లాజ్(ఐ), (కె)లోని సబ్ సెక్షన్ (2) ప్రకారం కొంతమంది నిపుణులతో కూడిన అథారిటీని కూడా నియమించుకునే అవకాశం ఉంది. అలాగే, క్రీడ చట్టం మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, క్రీడ కమిషనర్‌తో కార్యనిర్వాహక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వివిధ శాఖల అధిపతులు, నిపుణులు ఈ కమిటీకి ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు.

## రాజధాని అవసరాల కోసం భూ సమీకరణ

రెండు జిల్లాల్లో విస్తరించే 'క్రీడ'లో ఏర్పాటు చేసే రాజధాని నగర నిర్మాణానికి అవసరమైన భూమిని ల్యాండ్ పూలింగ్ (భూ సమీకరణ) ద్వారా సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. రైతుల నుంచి భూమిని సమీకరించి అభివృద్ధి పథకం పేరుతో దానిని అభివృద్ధి చేసి అందులో నుంచి కొంత రైతులకు ఇచ్చి, మిగతా భూమిని ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకునేలా క్రీడ చట్టంలోని చాప్టర్ తొమ్మిదిలో పేర్కొన్నారు. భూ సమీకరణకు రైతులు స్వచ్ఛంధంగా ముందుకు వస్తే దానిని అభివృద్ధి చేసి రైతులకు కొంత ఇచ్చి మిగతా ప్రభుత్వ అవసరాలకు ఉపయోగిస్తారు.

## 'క్రీడ' కమిషనర్‌గా శ్రీకాంత్

క్రీడ ప్రత్యేక కమిషనర్‌గా కొనసాగుతోన్న ఐఏఎస్ అధికారి నాగులపల్లి శ్రీకాంత్ హోదాను కమిషనర్‌గా ఉన్నతీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. క్రీడ చట్టం అమల్లోకి వచ్చిన నేపథ్యంలో దానిని అమలు చేసేందుకు కమినర్ హోదా ఉండాల్సిన ఆవశ్యకతను గుర్తించిన ప్రభుత్వం ప్రత్యేక కమిషనర్ నుంచి కమిషనర్‌గా పదోన్నతి కల్పించింది.

## మూడో భారీ పట్టణాభివృద్ధి సంస్థ

దేశంలోనే మూడో అతి పెద్ద పట్టణాభివృద్ధి సంస్థ 'క్రీడ' అని అధికార వర్గాలు చెబుతున్నాయి. దేశంలోనే అతి పెద్ద పట్టణాభివృద్ధి సంస్థ కర్ణాటకలో ఉంది. బెంగుళూరు మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధి 8005 చదరపు కిలోమీటర్లు. దాని తర్వాతి స్థానం హెచ్ఎండీఏది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధి 7100 చదరపు కిలోమీటర్లు. తాజాగా క్రీడ పరిధి 7068 చదరపు కిలోమీటర్లు. హైదరాబాద్, సికింద్రాబాద్ కలిసి జంటనగరాలు రూపుదిద్దుకుని ఆ తర్వాత సైబరాబాద్ ఏర్పాటుతో చుట్టుపక్కల ప్రాంతాలకు విస్తరించి ఇప్పుడు హైదరాబాద్ మహానగరంగా మారిన సంగతి తెలిసిరే. అలాగే, గుంటూరు, విజయవాడ నగరాల మధ్య ఏర్పడే కొత్త నగరం ఈ రెండు నగరాలతో కలిసి మహా నగరంగా రూపుదిద్దుకునే అవకాశం ఉంది.

## వీజీటీఎం ఉడా రద్దు

రాజకీయ అవసరాల కోసమే వీజీటీఎం ఉడాను రద్దు చేశారని రద్దయిన ఉడా ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి విమర్శించారు. 'క్రీడ' చట్టం అమల్లోకి రావడంతో ఇప్పటివరకు వీజీటీఎం - ఉడా ఛైర్మన్‌గా ఉన్న ఆయన తన బాధ్యతల నుంచి తప్పుకున్నారు. 'క్రీడ' బిల్లుపై గవర్నర్ సంతకం చేశారని తెలియగానే వీజీటీఎం- ఉడా కార్యాలయంలో వివిధ శాఖల ఉద్యోగులతో ఆయన సమావేశమయ్యారు. ఇంతకాలం తన నేతృత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించినందుకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. క్రీడను రాజధాని పరిధిలో ఏర్పాటు చేసి ఉంటే చాలా సంతోషించి ఉండేవాడినని వీజీటీఎం- ఉడాను రద్దు చేయటం బాధాకరంగా ఉందని అన్నారు. ◆



Sthanika_Color_Feb15.indd 19 14/02/15 3:34 PM



# చెరువుల పునరుద్ధరణతో పండిన పంటలు

ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ మిషన్ కాకతీయ చెరువుల పునరుద్ధరణ లక్ష్యంగా పెట్టుకొని మార్గం సుగమం చేయడానికి ఈ గ్రామం ఆదర్శంతంగాను, ఉదాహరణగాను నిలబడుతోంది.

ఇదొక చెరువు కథ, రైతు గుండె చెరువయ్యే కథ... మనిషి బతకడానికి శరీరంలో గుండె ఎంత కీలకమో, ప్రతీ ఊరికి చెరువు అంతే. ఐదేళ్ళ క్రితం నిండుగా నీళ్ళతో రైతులకు అండగా ఉన్న ఆ చెరువు ఎండిపోయింది. దానిని పునరుద్ధరించడానికి గ్రామీణులు చేసిన కృషి.



వ్యవసాయం ప్రధానమైన తెలంగాణాలో సాగునీటి లభ్యత అంతంత మాత్రవేం. కాలువల ద్వారా కేవలం 13 శాతం నీరు అందుతోంది. విపరీతమైన ఖర్చుతో భూగర్భజలాలు తోడి పంటలను సాగు చేస్తున్నారు. రాష్ట్రంలో దాదాపు 69 శాతం భూములకు భూగర్భజలాలే దిక్కు. ఒకప్పుడు తెలంగాణ రైతాంగానికి ప్రధాన నీటి వనరుగా ఉన్న చెరువులు, కుంటలు నేడు 15 శాతం సాగుకు మాత్రమే నీరు అందించ గలుగుతున్నాయి ఈ నేపథ్యంలో సంప్రదాయ నీటివనరులైన చెరువులను పునరుద్ధరించాలనే తపనతో రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం, ముచ్చెర్ల గ్రామస్తులు ఐకమత్యంగా చేతులు కలిపి తమ భూములకు నీరందిస్తున్న నిజాం కాలం నాటి 'పావోని చెరువు'లో పూడికతీయాలని నిర్ణయించుకున్నారు.

'పూడికతీస్తే చెరువుకు ఆరోగ్యం, ఆ మట్టిని పొలాల్లో వేస్తే రైతుకు సౌభాగ్యం. చేయి చేయి కలిపి రండి. వట్టిపోయిన చెరువులను పునరుద్దరించుదాం' అంటూ ప్రజలంతా ఉత్సాహంగా పూడికతీత పనుల్లో పాల్గొన్నారు. 2009లో వానలు విపరీతంగా కురవడం వల్ల ఈ చెరువు నిండా నీళ్ళతో కళకళలాడుతూ ఉండేది. అప్పటి భారీ వర్షాలకు చుట్టూ ఉన్న కొండల మీద నుండి కొట్టుకు వచ్చిన సారవంతమైన మట్టి చెరువులో చేరి పూడిక ఏర్పడింది. అయినప్పటికీ ఈ చెరువు చుట్టూ పది కిలోమీటర్ల దూరంలో ఉన్న 80కి పైగా బోర్లు నిండాయి. ఆ బోర్లలో నిండిన నీరే ఇప్పటికీ పంటలు పండటానికి దోహదపడ్తున్నాయి..



### గత చరిత్ర

రంగారెడ్డి జిల్లాలో అతి పురాతమైనది పావోని చెరువు. దీని విస్తీర్ణం దాదాపు వంద ఎకరాలు. దీని ఆయకట్టు కింది 90 ఎకరాలకు పైగా సాగు చేస్తున్నారు. 40 మంది రైతులకు ప్రత్యక్షంగా, వందలాది మందికి పరోక్షంగా ఈ చెరువుపై ఆధారపడి ఉన్నారు. ముచ్చెర్ల ప్రజలకు ఈ చెరువు తరతరాలుగా జీవజలాన్నిచ్చిందని అక్కడి పెద్దలంటారు. వందేళ్ళ క్రితం నిజామ్ సుల్తాన్‌లు ఈ చెరువు గట్టుమీద షికారుకి వచ్చేవారని చెబుతారు.

ఈ చెరువు వల్ల వందలాది జాలరులు ఉపాధి పొందేవారు. ఐతే ఇటీవల వర్షపాతం సరిగ్గా లేకపోవడంతో ఈ చెరువులో అక్కడక్కడా నీటి జాడ మాత్రమే కనిపిస్తుంది.



Sthanika_Color_Feb15.indd 20 14/02/15 3:34 PM

### పూడికపనులు ఎలా ...?

చెరువులో పూడిక తీయాలని ముచ్చెర్ల గ్రామ పంచాయితీలో తీర్మానం చేశారు. అయితే వంద ఎకరాల చెరువులో పూడిక తీయాలంటే చాలా ఖర్చవుతుంది. దీనికేమిటి మార్గమని గ్రామస్తులు ఆందోళన పడుతున్న సమయంలో ఆ ఊరికి గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేయించే అధికారులు వచ్చారు. మీరేం కంగారుపడొద్దు, ఉపాధి హామీలో చెరువులను బాగుచేసుకునే అవకాశం ఉందని వారికి భరోసా ఇచ్చారు.

2012-13లో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేయడానికి జిల్లా అధికారులు అంచనాలు రూపొందించారు. అర్హులైన 750 మంది గ్రామస్తులకు జాబ్‌కార్డులు ఇచ్చి 388 రోజుల పాటు చెరువులో పూడిక తీత పనులు చేపట్టారు. తమ గ్రామం సస్యశ్యామల మవుతుందనే ఉత్సాహంతో పని ఎక్కడా ఆపకుండా నిరంతరం కృషి చేశారు. పూడికపనులు చేసినందుకు రూ. 5,60,363 కూలీగా చెల్లించారు.

### మారిన ముచ్చెర్ల....

కందుకూరు మండలానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న ముచ్చర్లలో నేడు ఎక్కడ చూసినా రైతులు సంతోషంగా కనిపిస్తున్నారు. దానికి కారణం వారి పంటల దిగుబడిలో వచ్చిన మార్పు, చెరువులో పూడికతీసిన ఒండ్రుమట్టిని ఎడ్లబండ్లు, ట్రాక్టర్లలో తరలించి తమ పొలాల్లో వేశారు. దీని వల్ల ఎక్కువ ఎరువులు వాడనక్కరలేకుండానే పంటలు బాగా పండుతున్నాయి. మామిడి తోటలు ఏపుగా పెరుగుతున్నాయి.

| పావోని పూడిక తీయకముందు | పావోని పూడిక తీసిన తరువాత |
|---|---|
| వరి ఒక పంట మాత్రమే పండించేవారు | 2 పంటలు వేస్తున్నారు |
| ఎకరానికి 25 బ్యాగ్‌లు దిగుబడి | 35 బ్యాగుల దిగుబడి |
| పశుగ్రాసం లేదు | పశుగ్రాసం పండిస్తున్నారు |
| కూరగాయల సాగు తక్కువ | కూరగాయల సాగు పెరిగింది. |







ఒండ్రు మట్టిని పొలాలకు వాడటం వల్ల గతంలో కంటే ఈ ప్రాంతపు రైతులు వరితో పాటు మొక్కజొన్న పండిస్తున్నారు. కూరగాయలు కూడా బాగా పెంచుతున్నారు. టమాటా, వంకాయ, ముల్లంగి అధికంగా పండిస్తున్నారు. ముచ్చెర్లలో ముల్లంగి పండిస్తున్న ఒక మహిళా రైతు కూరగాయల సాగు పెరగడం వల్ల ఇక్కడి ప్రజలకు పోషకాహారం అంది, ఆరోగ్యంగా ఉంటున్నారని, వారి తలసరి ఆదాయం కూడా పెరిగి, ఎండాకాలంలో కూడా పశువులకు నీరు అందుతోందని సంతోషంగా చెప్పింది.

### వందకు పైగా బోర్లు నిండాయి

ముచ్చెర్ల పంచాయితీ సర్పంచ్ కాస నర్సింహ మాట్లాడుతూ, "ఒండ్రుమట్టిని పొలాలకు తరలించడమే కాక, చెరువు గట్టును కూడా వెడల్పుగా బలంగా చేసుకున్నాం. వర్షాలకు చెరువు నిండినా గట్టు కాపాడుతుంది. దీనిలో నీళ్లు ఉన్నపుడే పల్లపు ప్రాంతంలోని వందకు పైగా బోర్లు నిండాయి. ఇప్పటికీ నీటికి లోటు లేదు. ఆ నీరుతో సాగు చేసుకుంటున్నాం. ఒండ్రుమట్టి వల్ల భూమి సారవంతమైంది" అని అన్నారు.

ప్రజలంతా ఏకమై తమ చెరువును బాగుచేసుకొని, గ్రామాన్ని సస్యశ్యామలం చేయడం ద్వారా మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలబడుతున్నారు.

*- శ్యాంమోహన్,*
*రూరల్ మీడియా. 94405 95858*



Sthanika_Color_Feb15.indd 21 14/02/15 3:34 PM

# తెలంగాణ సంస్కృతికి చిహ్నాలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు, ఆచారాలను, వున్న ప్రకృతి వనరులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర చిహ్నాలను ప్రకటించింది. వాటిలో తంగేడు పువ్వు (రాష్ట్ర అధికార పుష్పంగాను), జమ్మిచెట్టు (రాష్ట్ర అధికార వృక్షంగాను), జింక (రాష్ట్ర అధికార జంతువుగాను), పాలపిట్ట (రాష్ట్ర అధికార పక్షిగా) ప్రకటించింది.

## తంగేడు పువ్వు - మన రాష్ట్ర అధికార పుష్పం



తెలంగాణ పల్లెలన్నీ పూలవనాలుగా మారిపోయే బతుకమ్మ పండుగలో మన ఆడపడుచులు ఎక్కువగా సేకరించే పూలు తంగేడు, గునుగు. తెలంగాణ ప్రాంతంలో ప్రకృతిసిద్ధంగా, అత్యంత విరివిగా దొరికేవి తంగేడు పూలు. బంగారు వర్ణంతో భాసించే పసిడి పువ్వులు ఇవి. తంగేడు పువ్వులు లేనిదే బతుకమ్మ పండుగ జరుగదు.

## జమ్మిచెట్టు - మన రాష్ట్ర అధికార వృక్షం

మారేడు, పనస, కదంబం ఇలాంటివి దేవతా వృక్షాలు. రావి, మర్రి, జువ్వి, మేడి, జమ్మి వృక్షాలను పంచమయా వృక్షాలుగా మన పురాణాలు పేర్కొన్నాయి. ఇందులో శమీ వృక్షాన్ని (జమ్మిచెట్టు) మిక్కిలి పవిత్రమైందిగా మన ఋషులు ప్రవచించారు.

తెలంగాణ ప్రజలు అత్యుత్సాహంగా జరుపుకునే దసరా పండుగలో ఒక భాగం జమ్మిచెట్టు. ఇది మన సంస్కృతికి నిదర్శనం. జమ్మిచెట్టును



పూజించి, తాము దాచుకున్న ఆయుధాలను స్వీకరించి పాండవులు విజయం సాధించారు. కాబట్టి, ఈ చెట్టు విజయానికి చిహ్నం. విజయచిహ్నమైన జమ్మిచెట్టు మన 'రాష్ట్ర అధికారిక వృక్షం' అయింది.

## జింక - మన రాష్ట్ర అధికార జంతువు



క్రూర జంతువులైన పులులు, సింహాలు సులభంగా వేటాడే అమాయకపు జంతువు జింక. కాని జింక ప్రతిభ, తెలివితేటలు, విజ్ఞత, చురుకు, మంచితనం, పరోపకారానికి పెట్టింది పేరుగా ఉంటుంది. అందుకే సుందరమైన జింకను తెలంగాణ రాష్ట్ర అధికార జంతువుగా ప్రకటించారు. సుందరమైన 'జింక' ను రాష్ట్ర జంతువుగా ప్రకటించడం కేసీఆర్ విజ్ఞతకు నిదర్శనం.

## పాలపిట్ట - రాష్ట్ర అధికార పక్షి



అంతరించిపోతున్న పక్షుల జాతిలో పాలపిట్ట ప్రధానమైంది. ఇప్పుడు ఇది చాలా అరుదుగా కనిపిస్తోంది. విభిన్న రంగుల సమ్మేళనంతో ఆకర్షవంతంగా వుండే అందమైన పక్షి పాలపిట్ట. దసరా పండుగ రోజు జమ్మిచెట్టును పూజించి పరస్పరం బంగారం (జమ్మి ఆకులు) సమర్పించుకొని శుభాకాంక్షలు తెలుపుకొని ప్రత్యేకంగా పాలపిట్టను దర్శించుకుంటాం.

పాలపిట్టను దర్శించుకోవడం శుభసూచకంగా, విజయసూచకంగా తెలంగాణ ప్రజలు నమ్ముతారు. ఈ స్ఫూర్తితో 'రాష్ట్ర అధికారిక పక్షి'గా పాలపిట్టను ప్రకటించడం హర్షణీయం. ◆



Sthanika_Color_Feb15.indd 22 14/02/15 3:34 PM

**అ**ధికారంలోకి రాకముందు అన్ని పార్టీలదీ గ్రామ పంచాయితీల ఉద్ధరణ ఉవాచే. తీరా అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయితీల ఊసెత్తితే ఒట్టు. ఎవరు ఒప్పుకోకపోయినా 50 ఏళ్ళ నాటి పరిస్థితులే ఇప్పటికి మన రాష్ట్రంలోని గ్రామ పంచాయితీల్లో దర్శనమిస్తున్నాయి. గ్రామ పంచాయితీల స్వయంపాలన స్వయం సమృద్ధి – అధికారాల బదిలీ అనే అంశాలు అందమైన నినాదాలుగా మిగిలిపోయాయి. వర్గ కక్షలకు అతీతంగా పంచాయితీ ఎన్నికల్లో ఏకగ్రీవాలను ప్రోత్సహించడం ఒక శుభసూచకమే అయినా ప్రకటించిన నగదు బహుమతిని సంవత్సరాల తరబడి ఇవ్వకపోవటం ఏకగ్రీవ ఎన్నిక స్ఫూర్తిని దెబ్బతీస్తోంది.

రాష్ట్రం విడిపోకముందు అంటే 2013 జూన్‌లో గ్రామ పంచాయితీ ఎన్నికలు జరిగాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి 1835 గ్రామ పంచాయితీలకు ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. ప్రభుత్వం ప్రకటన మేరకు మేజర్ పంచాయితీ కూడా ఏకగ్రీవం కాకపోవటంతో 1835 మైనర్ పంచాయితీలకు 7 లక్షల రూపాయల చొప్పున 129 కోట్ల రూపాయలు చెల్లించాలి. కాని ఈ రోజు వరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఊసే ఎత్తటం లేదు. దీనికి తోడు కేంద్రం నుండి వచ్చే పంచాయితీ గ్రాంటుల

మహిళా సర్పంచ్‌ల భర్తలు, తండ్రులు, కొడుకులు ఉప సర్పంచ్‌లు అయ్యారంటే గ్రామ పరిపాలన భవిష్యత్‌ను అర్థం చేసుకోవచ్చు.

ఇప్పుడు విద్యావంతులు, 30 సంవత్సరాలలోపు వారు 25 శాతం మంది సర్పంచ్‌లు ఎన్నికైన కారణంగా గ్రామ పంచాయితీల ఆదాయ వనరులు పెంచడానికి కృషి చేయాలి. చాలా గ్రామ పంచాయితీలు గ్రామ పెద్దలకు భయపడి వారి విశాలమైన భవంతులకు తక్కువ ఇంటిపన్ను వసూలు చేస్తున్నారు. వారి నుండి పన్నులు వసూలు చేసే సాహసం చేయటంలేదు, ఇక వాహన పన్ను జోలికి అయితే అసలే వెళ్ళటం లేదు. చాలా గ్రామాలలో వృత్తిపన్ను వసూలు జరగటంలేదు. తన గెలుపుకు సహకరించిన వర్గాల నుంచి ఏ విధంగా పన్ను వసూలు చేయగలమని సర్పంచ్‌లు ప్రశ్నిస్తున్నారు.

ఇక సంతల నుండి ఆదాయం వసూలు చేయటం లేదు. సైకిళ్ళపై వీధులలో వ్యాపారం చేసేవారి నుండి పన్ను వసూలు కూడా అంతంతం మాత్రమే. పచ్చిక బయళ్ళ వేలం పాటలు రోడ్డుమార్జిన్‌లలోను చెరువు గట్లపైన గల ఫలవృక్షాల వేలం పాటల్లో అక్రమాలు సర్వసాధారణమై పోయాయి. ధాన్యం, అపరాల అమ్మకంపై కనీస కొలగార రుసుం వసూలు చేయడం లేదు. ముఖ్యంగా చేపల చెరువుల వేలం పాటల్లో

# గ్రామ పంచాయితీలకు నిధుల సేకరణ – సర్పంచ్‌ల పాత్ర

ను కూడా వెంటనే విడుదల చేయకుండా గ్రామ పంచాయితీలకు ఆర్థిక ఇబ్బందులు కలుగజేస్తుంది. మరీ విడ్డూరం ఏమిటంటే పంచాయితీ విద్యుత్ బిల్లులు అంటూ కొంతమేరకు నిధుల మళ్ళింపుకు కూడా పూనుకుంటోంది. దీంతో ఇటు మేజర్ అయి మైనర్ పంచాయితీలు ఆర్థికంగా నలిగిపోతున్నాయి.

గ్రామ పంచాయితీల సర్పంచ్‌లకు చెక్ పవర్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆదాయ వనరుల విషయంలో సరైన దిశానిర్దేశం చేయకపోవటంతో గ్రామ పంచాయితీలు సమస్యల వలయంలో చిక్కుకుపోతున్నాయి. ఆదాయం విషయం అధికారులు చూసుకుంటారు. ఖర్చుల విషయం మనం చూసుకుంటే సరిపోతుందని అధిక శాతం సర్పంచ్‌లు భావించటం వల్ల రోజు రోజుకి పంచాయితీల ఆదాయం దిగజారి పోతుంది.

మన సర్పంచుల్లో 50 శాతం మంది పాత్ర నామమాత్రమేనన్నది గతం చెబుతున్న చేదు వాస్తవం. ప్రస్తుతం మహిళా రిజర్వేషన్ల కారణంగా ఆ సంఖ్య 70 శాతానికి పెరిగిందని అంచనా. మన సర్పంచ్‌ల వ్యవస్థ గ్రామ పంచాయితీల ఆదాయ వనరులను ఏ మాత్రం మెరుగుపర్చేదిగా లేదు. సర్పంచ్‌లు ఒక ఉద్రేకపూరిత వాతావరణంలో జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన వారిగానే మిగిలిపోతున్నారు. వారిలో చాలామంది పరి పాలనకు దూరంగా ఉంటున్నారు. నెగ్గటం ద్వారా తమ కుల, వంశ గౌరవం లేదా తను నమ్మిన పార్టీ గౌరవం నిలబెట్టామా లేదా అన్నదే ప్రధాన అంశంగా మిగిలిపోతోంది. ఈసారి ఎన్నికల్లో 50 శాతం మంది మహిళలకు కేటాయించడం బాగున్నా, వారికి కావలసిన నైపుణ్యాలను, సామర్థ్యాలను ప్రభుత్వం అందించాల్సిన అవసరం ఉంది. అనేక చోట్ల

అయితే నూటికి 80 శాతం అక్రమాలు జరుగుతున్నాయి. బలమైన చేపల సంఘాల వత్తిళ్ళను సర్పంచ్‌లు తట్టుకోలేకపోతున్నారు.

పంచాయితీకి లక్ష కట్టే బదులు పదివేలతో సర్పంచ్‌ని మేనేజ్ చేయవచ్చుననే దృక్పథం పెరిగిపోయింది. మరొక ముఖ్యమైన విషయం గ్రామాలలోని కిరాణ షాపులు, ఎరువుల షాపులు, హోటళ్ళు నుండి ఏ విధమైన పన్నులు ఎప్పుడూ వసూలు చేయటంలేదు. ఇటీవలకాలంలో పట్టణాలకు 30-40 కిలోమీటర్ల దూరంలోని గ్రామాలలో కూడా ఇళ్ళ స్థలాల లే-అవుట్లు వేస్తున్నారు. వాటికి సంబంధించి భూమి కన్వర్షన్ ఫీజులు వసూలు చేయటంలో అక్రమాలు జరుగుతున్నాయి.

గ్రామాల్లో ఇళ్ళ నిర్మాణానికి కూడా నామమాత్రపు రుసుం వసూలు చేయాలి. సర్పంచ్‌ల మొహమాటం కారణంగా ఈ వసూళ్ళు 90 శాతం గ్రామాలలో జరగటంలేదు. ఇసుకబట్టీలు, కృత్రిమ చేపల చెరువుల తవ్వకం, పాడిపరిశ్రమ శీతలీకరణ కేంద్రాలు, ఆయిల్ మిల్లులు, పప్పుల మిల్లులు, రైసు మిల్లులకు సంబంధించి కూడా పన్నుల వసూళ్ళు జరగటంలేదు. మేజర్ పంచాయితీల్లోని సినిమాహాళ్ళు, ఐస్‌క్రీమ్ సెంటర్లు, హోటళ్ళు, పాన్‌షాపులు, మిక్చర్‌బండ్లు, తాకట్టు వ్యాపారుల నుండి, సెల్‌టవర్ల నుండి, వీడియోగేమ్ సెంటర్ల నుండి, ఇటుకబట్టీల నుండి కూడా పన్నులు వసూలు చేయటం లేదు. నిర్ణీత పన్నులు వసూలు చేయని సర్పంచ్‌లను కూడా అనర్హులను చేయాలి. అప్పుడే గ్రామ పంచాయితీల ఆదాయ వనరులు మెరుగవుతాయి. తద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయి.

– **పుట్టా సోమన్న చౌదరి,** *గొడారిగుంట, కాకినాడ*



Sthanika_BW_Feb15.indd 17 14/02/15 3:37 PM



# సోయా చిక్కుడు విత్తన తేమను నియంత్రించి నిల్వచేసే క్రొత్త విధానం

నేటి ప్రస్తుత కాలంలో సోయాచిక్కుడు నూనె మరియు పప్పుదినుసు పంటగా ప్రాశస్త్యాన్ని పొందుతుంది. ఈ పంట ఉత్పత్తులు వివిధ రూపాలలో మానవ ఆరోగ్య మరియు పోషణకు సహకరిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ పంటను ప్రత్యామ్నాయంగా 1993వ సంవత్సరంలో ప్రవేశపెట్టినప్పటి నుండి క్రమేపి సాగు విస్తీర్ణం పెరుగుతూ వస్తుంది. ముఖ్యంగా అదిలాబాద్ మరియు నిజామాబాద్ జిల్లాల్లో ఈ పంట వాణిజ్యపరంగా పండించబడుతూ రైతులకు అధిక నికర ఆదాయాన్ని గడిస్తుంది.



సోయా చిక్కుడు సాగులో విత్తన కొరత ప్రధాన సమస్యగా గుర్తించ బడినది. అధిక విత్తన మోతాదు, త్వరగా మొలక శక్తిని కోల్పోవడం, రబీలో విత్తనోత్పత్తి చేయకపోవడం అనే ప్రధాన కారణాల వలన, విత్తనోత్పత్తి మరియు సరఫరా మన రాష్ట్రంలో ఆశించిన రీతిలో జరగడం లేదు. సోయా చిక్కుడు సాగును మరింత లాభసాటిగా చేయడానికి, నాణ్యమైన విత్తనోత్పత్తి మరియు సరఫరాని అధికం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది

విత్తనోత్పత్తి పంటలలో కోత తర్వాత విత్తనాన్ని నూర్చి ఆరబెట్టి సరియైన పద్ధతిలో నిల్వచేయకపోతే విత్తన నాణ్యత అనగా రంగు, పుష్టి తగ్గి, శిలింధ్రాల వ్యాప్తి పెరిగి, మొలకెత్తే శక్తి మరియు మొలక శాతం తగ్గి తద్వారా విత్తనం నిర్జీవమైపోతుంది. కావున విత్తన పంటను నూర్చిన వెంటనే రైతులు సరియైన పద్ధతిలో నిల్వచేసుకోవాలి.

విత్తనం నాణ్యత, నిల్వశక్తి దాని తేమ శాతంపై ఆధారపడి ఉంటుంది. వివిధ పంటల విత్తనాలలో తేమశాతం ప్రమాణాలకు అనుగుణంగా పాటించినట్లయితే, విత్తన నాణ్యతను అధిక ప్రమాణాలతో చాలాకాలం పాటు నిల్వ చేసుకోవచ్చును.

ఉదా: 12 శాతం గింజధాన్యాలలో, 9 శాతం నూనె గింజలలో, 7 శాతం కూరగాయలలో తక్కువ తేమశాతం పాటించినట్లయితే



Sthanika_BW_Feb15.indd 18 14/02/15 3:37 PM

చాలాకాలం పాటు విత్తనాలను నిల్వచేసుకోవచ్చు. మన రైతు సోదరులు పంటకోతల తర్వాత కొంత భాగం శుభ్రం చేసుకొని వచ్చే కాలానికి లేదా సీజన్‌కి గోనె సంచులలో గానీ, గాలి, వెలుతురు సోకే కుండలలో గాని నిల్వచేస్తూ ఉంటారు.

అందువలన ఇటువంటి విత్తనాలు నాణ్యతను త్వరగా కోల్పోతాయి. ఎందుకనగా విత్తన తేమశాతం, గాలిలోని తేమ శాతం అనుగుణంగా మారుతూ ఉంటుంది. అనగా నిల్వచేసిన విత్తన తేమశాతం గాలిలోని తేమశాతం మీద ఆధారపడి ఉంటుంది.

ఉదా: గాలిలో తేమశాతం 75 ఉన్నట్లయితే వివిధ రకాల పంటల విత్తనాలలో తేమశాతం 13-15శాతం వరకు మారుతూ ఉంటుంది. ఈ తేమ శాతం దగ్గర విత్తనాలను నిల్వ చేసినట్లయితే, నాణ్యతను కోల్పోతాయి.

ఉష్ణ వాతావరణం కలిగినటువంటి ప్రాంతాలలో సాధారణంగా గాలిలో తేమ 75 శాతం మరియు ఉష్ణోగ్రత 30 డిగ్రీ సెంటిగ్రేడ్ పైగా నమోదవుతుంది. ఫలితంగా, కొన్ని నెలలోనే విత్తనాలు మొలకెత్తే శక్తిని మరియు మొలకశాతాన్ని కోల్పోతాయి.



అంతేకాక నదీ, సముద్రతీర ప్రాంతాలలో తేమశాతం 80కి పైగా నమోదవుతూ ఉండడం వలన రైతులు నిల్వచేసిన విత్తనాలలో నాణ్యతను కోల్పోతుంటారు. కావున ఇటువంటి వాతావరణ పరిస్థితులలో తక్కువశాతం గాలిలో తేమ మరియు ఉష్ణోగ్రతను అందించే కృత్రిమ సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలంటే ఎక్కువ పెట్టుబడి, ఇతర ఖర్చులు అవసరమవుతాయి.

కావున పైన ఉదాహరించిన పరిస్థితులను అధిగమించేందుకు, అతి తక్కువ ఖర్చుతో కూడిన ఒక క్రొత్త శాస్త్రీయ పద్ధతిని హార్ట్ సిఆర్ఎస్‌పి యుఎస్ఎఐడి సహకారంతో యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, డేవిస్ అమెరికా మరియు ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాదు వారు సంయుక్తంగా రూపొందించారు. ఈ పద్ధతి ద్వారా రైతు సోదరులు, ఎటువంటి వాతావరణ పరిస్థితలలలోనైనా, ఏ ప్రాంతాలలో అయినా విత్తన తేమశాతం 7 కంటే తక్కువగా నమోదు చేసుకుని తమ విత్తనాలను నాణ్యత కోల్పోకుండా చాలాకాలం వరకు నిల్వచేసుకోవచ్చు.

ఈ పద్ధతి చాలా సులభమైనది. అతి తక్కువ ఖర్చుతో కూడినది. కావున సామాన్య రైతులు, విత్తన రైతులు మరియు సీడ్ కంపెనీలు సైతం అనుసరించి తమ విత్తనాలను నాణ్యత కోల్పోకుండా భద్రంగా నిల్వచేసుకోవచ్చును.

### ఈ విధానానికి కావలసిన పరికరాలు

జియోలైట్స్ బీడ్స్ (గుండ్లు) గాలి సోకకుండా సీలు చేయబడిన ప్లాస్టిక్ డబ్బా, ఒవెన్ (ఎలక్ట్రిక్ బట్టి) మరియు పేపర్ బ్యాగ్ లేదా పలుచని వస్త్రం లేదా మూతలేని డబ్బా.

జియోలైట్ బీడ్స్ (గుండ్లు) అనునవి అల్యూమినో సిలకేట్ అనే రసాయన పదార్థంతో తయారుచేయబడతాయి. వీటిలో ఉన్న అతి సూక్ష్మ రంధ్రాలు తేమను గ్రహించే సామర్థ్యం కల్గి ఉండి విత్తన తేమశాతాన్ని నియంత్రిస్తాయి. ఈ గుండ్లు ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రతను కల్గినటువంటి ప్రదేశాలలో తేమను త్వరగా పీల్చుకొంటాయి. కావున విత్తనాలను ఎక్కువకాలం పాటు నిల్వచేసుకోవచ్చును.

జియోలైట్ గుండ్లు గాలిలోని తేమను త్వరగా పీల్చుకుంటాయి. కనుక వీటిని ఎక్కువ సమయం బయటి వాతావరణంలో ఉంచకూడదు. వీటిని గాలి సోకని డబ్బాలో మాత్రమే భద్రపరచుకోవాలి. ఒకసారి సమకూర్చుకున్న ఈ గుండ్లు 20,000 సార్లు మళ్ళీ, మళ్ళీ చాలా సంవత్సరాల పాటు అన్ని రకాల పంటల విత్తనాలకు వినియోగించుకోవచ్చు.

కాని వాడిన ప్రతిసారి ఈ గుండ్లను 200 డిగ్రీ సెంటిగ్రేడ్ వద్ద ఓవెన్‌లో ఒక గంటపాటు వేడి చేసి గాలి సోకని డబ్బాలో వెంటనే భద్రపరుచుకోవాలి. లేనట్లయితే గాలిలోని తేమను అతితక్కువ సమయంలోనే పీల్చుకొని విత్తనంలోని తేమను గ్రహించుశక్తి కోల్పోతాయి. కావున ఈ నిల్వచేసే విధానంలో రైతులు తగు జాగ్రత్తలు వహించి విత్తనాలను ఎక్కువ కాలంపాటు నిల్వచేసుకోవచ్చు.

విత్తన తేమను నియంత్రించి నిల్వచేయటానికి ఈ క్రింద వివరించిన క్రమవిధానాన్ని అనుసరించాలి.

1. ఎంత విత్తనం నిల్వచేయదలచుకున్నామో దీనికి సమపాళ్ళలో జియోలైట్ గుండ్లను అంతే మోతాదులో వినియోగించాలి.

   ఉదా: 1 కేజీ విత్తనానికి 1 కేజీ జియోలైట్ గుండ్లను వాడాలి.

- ★ జియోలైట్ గుండ్లను 200 డిగ్రీ సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద ఒక గంట ఒవెన్ వేడిచేసి గాలిసోకని డబ్బాలోకి మార్పిడి చేసి వాటిని చల్లార్చాలి.
- ★ ముందుగా తగు పరిణామంలో తీసుకున్న విత్తనాలను ఒక ప్లాస్టిక్ డబ్బాలో పోసుకోవాలి.
- ★ అంతే పరిమాణంలో వేడిచేసి చల్లార్చిన జియోలైట్ గుండ్లను మూతలేని డబ్బాలో గాని, పలుచని గుడ్డలో గాని, రంధ్రాలు చేయబడిన కాగితం లేదా ప్లాస్టిక్ సంచిలో కాని పోసి విత్తనాల ప్లాస్టిక్ డబ్బాలో ఉంచి మొత్తంగా సీలు చేయాలి.
- ★ ఈ ప్లాస్టిక్ డబ్బాను మీ ఇంట్లోని ఏదైనా ఒక ప్రదేశంలో ఉంచి విత్తనాలను ఎక్కువ కాలంపాటు నిల్వచేసుకోవచ్చును.

*- యం. మాధవి, యన్. నాగలక్ష్మి*
*ఎన్.జి. రంగా విశ్వవిద్యాలయం*



Sthanika_BW_Feb15.indd 19 14/02/15 3:37 PM

పంచాయితీరాజ్ కార్య నిర్వాహక ఇంజనీరు చేపట్టే విధులు, వాటికి సంబంధించిన జి.వోలోని అంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

### ఎ) క్షేత్ర విధులు

* పనులు తనిఖీ చేసి, పనుల నాణ్యతను పెంచే చర్యలు తీసుకోవటం, అన్ని స్కీముల పనులు సకాలంలో సక్రమంగా పూర్తయ్యేటట్లు చూడాలి.
* పనులు సందర్శన సమయాల్లో క్రిందిస్థాయిలో పనిచేసే ఇంజనీర్ల క్షేత్ర ఇబ్బందులను నివృత్తి చేయటం.
* విచారణలకు ఆదేశించిన పనులను విశ్లేషణ చేయటం.
* సాంకేతిక మంజూరి జారీ చేయకముందే సదరు స్థలాలను తనిఖీ చేయటం.

### బి) కార్యాలయ విధులు

* మినిస్టీరియల్ సిబ్బంది మరియు సాంకేతిక సిబ్బందిపైన మొత్తం నియంత్రణ కలిగి ఉండటం.
* ప్రజా పరిషత్తుకు పర్యవేక్షక ఇంజనీరుకు పంపించటం, డివిజనల్ అకౌంట్సు అధికారిపై పర్యవేక్షణాధికారం కల్గియుండుట.
* మేజరుమెంటు పుస్తకాల రిజిస్ట్రేషను, సరఫరా, వాటి లెక్కలు నిర్వహించటం.
* వివిధ స్కీములకు సంబంధించి రిలీజు కాబడిన సొమ్ములను సకాలంలో జమ చేయించుకొనే బాధ్యత వహించి సక్రమ లెక్కలు నిర్వహించటం, ఆ గ్రాంటులను సక్రమంగా వినియోగించుకోవటం. రీవాలిడేట్ చేయించటం.
* అర్హత గల కాంట్రాక్టరుకు వారి డిపాజిట్లను చెల్లించుట.
* ప్రపంచ బ్యాంకు, నాబార్డు మొదలగు బయటి సంస్థల నుండి సహాయం మరియు అప్పుగా సహాయం పొందటానికి అనువైన ప్రాజెక్టులకు రూపకల్పన చేసి ఆ వివరాలు వారికి తెలియపర్చి సహాయం పొందటానికి ప్రయత్నించుట.
* కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు పొందటానికి అనువైన ప్రాజెక్టులకు రూప కల్పన చేయటం.
* అసెంబ్లీ ప్రశ్నలకు (LAQ) మరియు అసెంబ్లీలో ఇచ్చిన

# జడ్.పి కార్యనిర్వహాక ఇంజనీరు విధులు

*(సి.ఇ.(పి.ఆర్.) ఎ.పి.(ఆర్) గారి సర్క్యులర్ మెమో నెం. 23645/టి2-74 తేది. 23.5.74)*

* వివిధ కేటగిరీలకు చెందిన ఉద్యోగుల రిజిష్టర్లు కేటగరీ వారీగా నిర్వహించటం.
* పొరపాట్లు (తప్పిదాలు) చేయు ఉద్యోగులందరిపైనా, ఆ తప్పిదం స్థితిని బట్టి, తన అధికార పరిధికి లోబడి క్రమశిక్షణ చర్యలు గైకొనటం.
* శిక్షణ కొరకు హెచ్.ఆర్.డి. లోకల్ ఫండు మొదలైన సంస్థలకు పంపే సిబ్బందిని ఎంపిక చేయటం.
* అవసరమైన అధిక సిబ్బంది కోసం ప్రపోజల్సు పంపించటం.
* అకౌంటెంటు జనరలు, కార్యాలయం వారు తన కార్యాలయాలు, మరియు తన పరిధిలోని క్రింది కార్యాలయాల తనిఖీలో చూపిన ఆడిట్ పేరాలకు, లోకల్ ఫండు ఆడిట్ అభ్యంతరాలకు సమాధానాలు రాసి పంపించటం.
* తన కార్యాలయపు అమానత్ రిజిష్టరు, కంటింజెంటు రిజిష్టర్లు నిర్వహించుట.
* తమ డిపార్టుమెంటు లెక్కలను ట్రెజరీ లెక్కలతో సరిచూచి, ట్రెజరీ నుండి రికన్సిలియేషన్ సర్టిఫికెట్ పొంది, చీఫ్ ఇంజనీరుకు ప్రతినెలా పంపించటం.
* జమా ఖర్చులు, మిగులు నిధులు స్టేట్‌మెంటును ప్రతినెలా జిల్లా అస్సూరెన్సుకు రిపోర్టులను సమర్పించాలి.
* సిబ్బందితో నెలవారీ రివ్యూ సమావేశాలు నిర్వహించి, పథకాలు పూర్తి చేయటానికి కాల వ్యవధిని నిర్ణయించాలి.
* అవసరమైన సమాచారాన్ని కోరినప్పుడు, ప్రభుత్వానికి ఇంజనీరింగ్ చీఫ్ మరియు చీఫ్ ఇంజనీర్లకు పర్యవేక్షక ఇంజనీరులకు, జిల్లా ప్రజాపరిషత్తుకు, జిల్లా కలెక్టరుకు ఎప్పటికప్పుడు పంపించాలి.
* ఆదాయ వనరులను పెంపొందించుకోటానికి అనువైన కొత్త విధానాలను కనుగొనుట.
* పనులు నిర్వహించు విషయాల్లో ఉపకార్యనిర్వహక ఇంజనీర్లకు మార్గదర్శక సలహాలిచ్చుట.
* పనులు తనిఖీ రిపోర్టులను జారీ చేయుట.
* తాను గాని, పర్యవేక్షక ఇంజనీరుగాని, కాంట్రాక్టర్లతో చేసుకొన్న అగ్రిమెంటు సమయాన్ని పొడిగించటానికి సంబంధిత అధికారి నుండి ఉత్తర్వులు పొందటం.
* ప్రభుత్వం వారిచే నిర్దేశించబడిన అన్ని రిజిష్టర్లను నిర్వహించుట.
* పనులకు సంబంధించిన యస్.యస్.ఆర్. రేట్లు నిర్ణయించటానికై సంవత్సరానికొకసారి ఆర్&బి, ఇరిగేషను పర్యవేక్షక ఇంజనీర్లు తన



Sthanika_BW_Feb15.indd 20 14/02/15 3:37 PM

సర్కిల్లో ఏర్పాట్లు చేయు సమావేశాలకు హాజరగుట.

* రైల్వేకు చెందిన చెరువులకు విఘాతం జరిగే విషయమై చర్యల గూర్చి రైల్వే అథారిటీ వారు నిర్వహించే సభలకు హాజరగుట.

* జిల్లా అధికారులు ఏర్పాటు చేసే అన్ని రివ్యూ మీటింగులకు, కరువు, తుఫానుల నివారణ కోసం ఏర్పాటు చేసిన సమావేశాలకు హాజరగుట.

* పనులు జరుగుతున్నప్పుడు ప్రాంతీయంగా నున్న పరిస్థితుల ననుసరించి వర్కింగా ఎస్టిమేట్లను తయారు చేయుట.

* ఉప కార్యనిర్వహక ఇంజనీరు చేసిన చెక్ మెజరుమెంట్లను ప్రతినెలా రివ్యూ చేయటం.

* పనులకు ఫైనలు పేమెంటు చేయటానికి ముందు, వాటి పటిష్టత, పరిమాణాల గూర్చి తాను తృప్తి చెందాలి.

## సి) చట్టపరమైన విధులు

* ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ (సిసిఎ) రూల్సు ప్రకారం క్రింది ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు గైకొనుట.

* డిపార్టుమెంటులోని సిబ్బంది, స్కీంలలో పనిచేసే సిబ్బందికి ( తన పరిధిలో) సాంవత్సరిక బడ్జెటును తయారు చేసి జిల్లా ప్రజా పరిషత్తుకు సమర్పించుట.

* ప్రైవేటు అద్దె భవనాల్లో పనిచేసే కార్యాలయాల అద్దె చెల్లించటానికి అనుమతి మంజురు చేయుట.

* పబ్లిక్ అకౌంట్సు కమిటీ పేరాలకు సమాధానాలు పంపించుట.

* తాను అందుకొన్న గ్రాంటులకు వినియోగ ధృవపత్రాలను సమర్పించుట.

* తన డివిజను సాంవత్సరిక పరిపాలనా నివేదికను జిల్లా ప్రజాపరి షత్తుకు సమర్పించుట.

* తన డివిజను పరిధిలోని సబ్ డివిజను కార్యాలయాలను ప్రతి సంవత్సరం తనిఖీ చేయుట.

* తన డివిజనులో పని చేసే సిబ్బందికి జీత భత్యాలు చెల్లించుట.

* తన కార్యాలయ సిబ్బందికి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లకు, సెక్షన్ ఆఫీసర్లకు ఇంక్రిమెంట్లను మంజూరు చేయుట.

* చెల్లింపు చేయబడిన ఓచర్లు, రికార్డులను లోకల్ ఫండు వారిచే ఆడిట్ చేయించుట.

* పనులకు సంబంధించిన బిల్లులతో సహా అన్ని రకముల చెల్లింపులు చేయుట.

* కేష్ బుక్కు, చెక్ బుక్కులను నిర్వహించుట.

* నగదు రికార్డు స్టోర్సుకు సరఫరా అయ్యే వుస్తువులకు సంబంధించిన రికార్డులు, సరియైన విధవగా నిర్వహించటానికి, ఖర్చుకు సంబంధించిన పూర్తి ఓచర్లు సమర్పించటానికి బాధ్యత కలిగి ఉండును. పనులకు సంబంధించిన డివిజనల్ అకౌంట్సు అధికారి, సక్రమమైన లెక్కలు చూసే బాధ్యత వహించాలి.

* ఆయన జిల్లా ప్రజాపరిషత్‌కు సాంకేతిక సలహాదారుగా వ్యవహరించాలి.

* జిల్లా పరిషత్తు మరియు డి.డి.ఆర్.సి సమావేశాలకు హాజరు కావాలి.

* తన పరిధిలో ఏదైన స్థిరాస్థికి ప్రమాదం సంభవించి నష్టం వాటిల్లిననూ, అసాధారణ పరిణామం జరిగిననూ వెంటనే అది సూపరింటెండెంటు ఇంజనీరు ద్వారా చీఫ్ ఇంజనీరుకు, జిల్లా కలెక్టరుకు తెలియజేయాలి.

* పంచవర్ష ప్రణాళికలకు, వార్షిక ప్రణాళికలకు, డిపార్టుమెంటుచే చేయబడు అన్ని రకాలైన పనులకు కార్యాచరణ ప్రణాళికలను తయారు చేయాలి.

* ప్రాథమిక అంచనాలకు, సవరించిన అంచనాలకు మరియు 2 లక్షల నుండి 10 లక్షల విలువ వరకు గల వర్కింగ్ ఎస్టిమేట్లకు సాంకేతిక మంజూరీ ఇచ్చుట.

* 5 లక్షలకు పైబడి 10 లక్షల పనులకు టెండర్లు పిలవటం.

* 10 లక్షల విలువ వరకు గల పనులకు, అంచనాలపై 5% ఎక్కువ మొత్తములో టెండర్లను ఆమోదించుట.

* ఏవైనా దుర్భిక్ష పరిస్థితులు, కరువులు సంభవించినపుడు, అవసరమైన కంటింజెంటు ప్లానులు తయారుచేసి పర్యవేక్షక మరి యు చీఫ్ ఇంజనీరుకు సమర్పించుట.

* క్లాస్ III, IV, V కాంట్రాక్టర్లను రిజిష్టరు చేయుట.

* ఫర్నిచరు, స్టేషనరీ కొనుగోళ్ళు చేయుటకు తనకు దాఖలు చేయబడిన పరిమితుల మేర మంజూరు ఇచ్చుట.

* పనులు చేయటానికి అగ్రిమెంటు తీసుకున్న షరతులు, పనులు పూర్తికి నిర్ణయించుకొన్న సమయం ఖచ్చితంగా పాటించునట్లు చూచుట.

* తనకు సక్రమించిన అధికారాల మేరకు వాహనాల రిపేరుకు మంజూరు ఇచ్చుట.

* ఏ పనియైనా పూర్తయిన తర్వాత దాని అకౌంట్లు ముగించి, ముగింపు రిపోర్టు ఆమోదించు అధికారిచే ఆమోదింప చేసుకొనుట.

* పనులకు ఫైనలు పేమెంటు చేయటానికి ముందు, పటిష్టత, పరిమాణాల గూర్చి తాను తృప్తి చెందాలి.

* పనులు చేయించుకున్న సమయంలో అచ్చటి ప్రజలకు అసౌకర్యాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకొనుట.

* పెద్ద ప్రాజెక్టులకు పునాదులు మరియు బి.టి. రోడ్లు గ్రానైటు చిప్పు వేసిన రీ ఇన్‌ఫోర్సుమెంటు వివరాలను వ్రాయుట, చెక్కు మంజూరు చేయుట.

* భవనాలు, రోడ్లు, వంతెనలు, రక్షిత మంచినీటి పథకాలు, ఇసుక ఫిల్టరు పనులు చేసినపుడు, అవి పూర్తయ్యే సమయాల్లో సూపర్ చెక్కు చేసి వివిధ వివరాలు ఏకీకృతం చేయాలి.

* తన ఆధీనంలో పనిచేసే క్రింది ఉద్యోగుల పెన్షను గ్రాట్యూటీ ప్రపోజల్సును తయారు చేయాలి.

◆



Sthanika_BW_Feb15.indd 21 14/02/15 3:37 PM

# స్వైన్ ఫ్లూ పై అవగాహన

స్వైన్ ఫ్లూ. నిజానికి దీని గురించి కంగారు పడాల్సిన పనేమీ లేదు. ఫ్లూ జ్వరాలు మనకు కొత్తేం కాదు. కాకపోతే ఇతరత్రా ఆగర్యో సమస్యలున్న వారు, పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది..

ఈ స్వైన్ ఫ్లూ వైరస్ చలి గాలులకు తొందరగా సోకే అవకాశం ఉంది కనుక అప్రమత్తంగా ఉండాలని ప్రజల్లో రాష్ట్ర ప్రభుత్వాధికారులు, వైద్యశాఖ ప్రజలకు సూచించడం జరిగింది. స్వైన్ ఫ్లూ వ్యాధిపై ప్రజలలో పూర్తి అవగాహన కల్గించి భయాందోళనకు గురి కావద్దని అధికారులు ప్రకటనలు జారీ చేశారు.

## వ్యాధి ముఖ్య లక్షణాలు

జ్వరం, జలుబు, దగ్గు, నొప్పితో కూడిన గొంతువాపు, ఒళ్ళు నొప్పులు, ఒంటిపై బొబ్బలు, తలనొప్పి, నీరసం, వణుకు, వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, శ్వాస తీసుకోలేకపోవడం, ముక్కు దిబ్బడ, ముక్కు, కండ్ల నుంచి నీరు కారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

## ఇలా వ్యాపిస్తుంది

వ్యాధిగ్రస్తులు తుమ్మడం, దగ్గడం ద్వారా వెలువడే సూక్ష్మ తుంపర్ల నుంచి వైరస్ వ్యాపిస్తుంది వ్యాధిగ్రస్తులతో భుజించినా నిద్రించినా, ఆలింగనం చేసుకున్నా వ్యాపిస్తుంది.



## నివారణ మార్గాలు

- ⭑ వ్యాధిగ్రస్తులు బయట తిరగకుండా ఉండాలి.
- ⭑ దగ్గినపుడు, తుమ్మినపుడు నోటికి అడ్డంగా చేతిరుమాలు అడ్డుపెట్టుకోవాలి.
- ⭑ చేతులు తరచుగా నీళ్ళతో శుభ్రం చేసుకోవాలి.
- ⭑ నోరు, ముక్కుకు మాస్కులు ధరించాలి.



- ⭑ పిల్లలకు జలుబు, దగ్గు ఉంటే పది రోజుల పాటు పాఠశాలలకు పంపకుండా ఉండడం మంచిది. వేడుకలకు సైతం దూరంగా ఉండాలి.
- ⭑ జలుబు ఎంతకీ నయం కాకుండా ఒళ్ళు నొప్పులు. తీవ్ర జ్వరం ఉంటే వెంటనే వైద్యున్ని సంప్రదించాలి.
- ⭑ వ్యాధిగ్రస్తులు ఆరుబయట వాతావరణంలో తిరగకుండా ఖచ్చితంగా చేతి రుమాలును వినియోగించాలి. అర్ధగంటకోసారి చేతులను శుభ్రం చేసుకోవాలి.
- ⭑ ఎక్కువగా నిద్ర పోయేట్లుగా చూడాలి. దీనివల్ల రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధి దగ్గడానికి అవకాశం చాలావరకుంది.
- ⭑ ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.
- ⭑ వ్యాధి సోకిన వారిని ప్రత్యేకంగా వేరే గదిలో ఉంచాలి. బ్రాత్రూంకు, బెడ్‌షీట్లకు, దిండు కవర్లను ఎప్పటికప్పుడు సబ్బుతో కాని డెటాల్‌తో శుభ్రం చేయాలి.
- ⭑ వారికి సపర్యలు చేసేవారు సబ్బుతో చేతులు కడుక్కోవాలి.
- ⭑ ఆరుబయట తిరిగేటప్పుడు, సినిమాహాళ్ళు, జనసంఖ్య ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో తుమ్మినా, దగ్గిన చేతి రుమాలును ఉపయోగించాలి.

## విస్తృత అవగాహన

స్వైన్ ఫ్లూ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి రాజీవ్‌శర్మ జిల్లా కలెక్టర్స్‌ను



Sthanika_BW_Feb15.indd 22 14/02/15 3:37 PM

ఆదేశించారు. దీనిపై సచివాలయం నుండి కలెక్టర్స్‌తో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. గ్రామ పంచాయతీల్లో, మున్సిపాలిటీలలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి ఎన్ఎంతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రచార సామాగ్రిని జిల్లాలకు పంపినట్లు అది ప్రజలకు చేరువయ్యేట్లు వాటిని చూడాలన్నారు.

నివారణ చర్యలకు నిధులు కొరత లేదని తక్షణమే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించారు.

2009లో స్వైన్ ఫ్లూ అనుమానిత కేసులు నమోదయినట్లు వాటిలో 595 మందికి నిర్ధారణ అయింది. వీరిలో 54 మంది మృతి చెందారు. 2010లో 3,598 కేసులు నమోదయ్యాయి. 728 మంది పాజిటివ్‌గా తేలగా వీరిలో 56 మంది మృతి చెందారు. 2011లో 309 నమూనాలు సేకరించగా 11 పాజిటివ్‌గా తేలగా ఇద్దరు చనిపోయారు. 2012లో 1,504 నమూనాలలో సేకరించగా 320 మంది పాజిటివ్‌గా తేలగా 9 మంది చనిపోయారు. 2013లో 1,045 నమూనాలు సేకరించగా 67 పాజిటివ్‌గా తేలగా, 9 మంది చనిపోయారు.

2014లో 852 నమూనాలు సేకరించగా, 81 పాజిటివ్‌గా తేలగా నలుగురు చనిపోయారు. 2015లో 400 నమూనాలు సేకరించగా 138 పాజిటివ్‌గా తేలగా, ఇప్పటిదాక (25-1-2015) వరకు 10 మంది మృతి చెందారు.

స్వైన్ ఫ్లూను ఆరోగ్యశ్రీలో చేర్చారు. ప్రతి జిల్లా, ఏరియా దావఖానాలలో స్వైన్‌ఫ్లూ మందులను అందుబాటులో ఉంచారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ వ్యాధి వలన జరిగే నష్టాలను తగ్గించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

*-సిఎంపి*

# స్థానిక ప్రభుత్వాల బలోపేతానికి రాజ్యాంగపరమైన ఏర్పాట్లు

కేంద్రప్రభుత్వం స్థానిక స్వపరిపాలనా వ్యవస్థకు రాజ్యాంగ బద్ధత కల్పించడానికి 73వ రాజ్యాంగ సవరణకు శ్రీకారం చుట్టింది. ఈ సవరణ చట్టం ఏప్రిల్ 24, 1993 నుండి అమలులోనికి వచ్చింది.

***73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయితీరాజ్ వ్యవస్థలో వచ్చిన ప్రధాన మార్పులు :***


- ✻ 243 ఎ ఆర్టికల్ ప్రకారం గ్రామ పంచాయతీలలో ప్రతి సంవత్సరం కనీసం రెండు సార్లు తప్పనిసరిగా గ్రామసభ నిర్వహించాలి. ప్రస్తుతం గ్రామసభను సంవత్సరానికి 4 సార్లు జరుపవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 791 తేది. 07.11.2013 ద్వారా ఆదేశాలు జారీ చేయబడినవి.
- ✻ 243 బి ఆర్టికల్ ప్రకారం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో మూడు స్థాయిలలో పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు చేయబడినది.
- ✻ 243 సి ఆర్టికల్ ప్రకారం మూడు స్థాయిలలో జనాభా ప్రాతిపదికన పంచాయతీల నిర్మాణం చేయబడుతుంది.
- ✻ 243 డి ఆర్టికల్ ప్రకారం గ్రామపంచాయతీ నుండి జిల్లా ప్రజా పరిషత్ వరకు అన్ని స్థాయిలలోను ఎస్.సి, ఎస్.టిలతో పాటు, 3వ వంతు స్థానాలను మహిళలకు కేటాయించడం జరిగింది. అయితే మన రాష్ట్రంలోఏ 2013 సంవత్సరాల ఎన్నికల నుండి ఈ స్థానాల ను 50% మేరకు పెంపుదల చేయటం జరిగింది.
- ✻ 243 ఇ ఆర్టికల్లో ప్రకారం పంచాయతీ రాజ్ సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు తప్పనిసరిగా జరపాలి. మధ్యంతర ఎన్నికలు అవసరమైతే 6 నెలల్లోపే నిర్వహించాలి.
- ✻ 243 ఎఫ్ ఆర్టికల్లో పంచాయతీ సభ్యుల అర్హతలు, అనర్హతలు నిర్దేశించబడ్డాయి.
- ✻ 243 జి ఆర్టికల్‌లో పంచాయతీల అధికారాలు, హక్కులు, బాధ్యతలు నిర్దేశించబడ్డాయి.
- ✻ 243 హెచ్ ఆర్టికల్ ప్రకారం కొన్ని అంశాలకు సంబంధించి పన్నులు విధించి వసూలు చేసే అధికారం గ్రామ పంచాయతీలకు సంక్రమింపచేయబడినది.
- ✻ 243 ఐ ఆర్టికల్ ప్రకారం రాష్ట్ర స్థాయిలో చట్టపరంగా రాష్ట్ర ఆర్థిక కమీషన్ ఏర్పాటు చేయటం జరిగింది. వనరుల కేటాయింపు ఈ కమీషన్ సూచనల మేరకు చేయాలి.
- ✻ 243 జె ఆర్టికల్ ప్రకారం పంచాయతీ ఖర్చులను తప్పక ఆడిటింగ్ చేయించాలి.
- ✻ 243 కె ఆర్టికల్ ప్రకారం రాష్ట్ర స్థాయిలో ఎన్నికల సంఘం ఏర్పాటు చేయబడింది
- ✻ 243 ఎల్ ఆర్టికల్ ప్రకారం ఈ విభాగంలోని నిబంధనలు కేంద్రపాలిత ప్రాంతాలకు కూడా వర్తిస్తాయి.
- ✻ 243 యం. ఆర్టికల్ ప్రకారం 244వ ఆర్టికల్ నందలి క్లాజు 1 మరియు 2లలో ఉదహరించబడిన షెడ్యూల్డు మరియు ఆదివాసీ ప్రాంతాలకు ఈ విభాగం వర్తించదు.
- ✻ 243 యన్ ఆర్టికల్ ప్రకారం ఈ రాజ్యాంగ సవరణకు పూర్వంగల శాసనాలు అర్హతగల అథారిటీ సవరించు వరకు లేక రద్దు పరచు వరకు కొనసాగుతాయి.
- ✻ 243 ఓ ఆర్టికల్ ప్రకారం పంచాయతీలకు సంబంధించిన అంశంలో న్యాయస్థానాల జోక్యంపై పరిమితులు విధించబడ్డాయి.
- ✻ ఆర్టికల్ 243 జెడ్‌డి ప్రకారం ప్రతి జిల్లాకు జిల్లా ప్రణాళికా కమిటీ ఏర్పాటు చేయాలి.
- ✻ రాజ్యాంగంలో 243జి అధికరణమునకు 11వ షెడ్యూలును జతపరిచి దాని ప్రకారం 29 రకాల కార్యక్రమాలను కేటాయించవచ్చునని సూచించారు.

◆



Sthanika_BW_Feb15.indd 23 14/02/15 3:37 PM

# దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన



కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 25, 2014 న దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పేరిట నూతన పథకాన్ని ప్రారంభించింది. ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ, పట్టణ పేదల నైపుణ్యాల జాతీయ సదస్సులో కేంద్ర గ్రామీణా భివృద్ధి శాఖా మంత్రి నితిన్ గడ్కారీ ఈ పథకాన్ని ప్రారంభించారు. ప్రముఖ జాతీయ నాయకుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 98వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అజీవిక స్కిల్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ వారు ఈ పథకాన్ని ప్రారంభించారు.

### పథకం ప్రధానాంశాలు

★ రానున్న మూడు సంవత్సరాలలో కనీసం 10 లక్షల మంది గ్రామీణ యువతకు ఉపాధికావసరమైన నైపుణ్యాలను నేర్పించడం ప్రధానాంశం.

★ ఈ కార్యక్రమంలో ప్రవేశానికి కనీస వయస్సును 15 సంవత్సరాలుగా నిర్ణయించారు.

★ గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించే ఉద్దేశ్యంతో ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తారు.

★ అంతర్జాతీయ స్థాయికి తగ్గకుండా ఉండే విధంగా ఈ శిక్షణ నైపుణ్యాలు ప్రధానమంత్రి ప్రకటించిన మేక్ ఇన్ ఇండియా పథకానికి అనువుగా ఉంటాయి.

### పథక అంతరార్థం

నేడు ఎంతోమంది యువకులకు ఎటువంటి నైపుణ్యాలు ఉన్న సరైన గుర్తింపు, తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం కలగటం లేదు. ఈ పథకం ఈ లోటును పూరిస్తుంది. అంతేకాదు, 2020వ సంవత్సరం నాటికి అభివృద్ధి చెందిన దేశాలలో 57 మిలియన్ల స్థాయిలో నిపుణులైన మానవ వనరుల కొరత వుంటుందని అంచనా వేయగా, మనదేశంలో 47 మిలియన్ల మంది కార్మికులు అందుబాటులో ఉంటారని అంచనా!

### మనదేశంలో ప్రస్తుతం నైపుణ్యం వున్న వారి స్థితి

ప్రస్తుతం మనదేశంలో గత 10 సంవత్సరాలలో 12 మిలియన్ల మంది పనివారు ఉండగా, వారిలో కేవలం ఒక మిలియన్ మంది మాత్రమే నైపుణ్యం గలవారు. ఈ నైపుణ్య శాతం యూరోపియన్ యూనియన్‌లో 75 శాతం గాను, చైనాలో 50 శాతం గాను ఉన్నది. అంతేకాదు చైనాలో ప్రస్తుతం 4,500 రంగాలలో నైపుణ్యానికి డిమాండ్ ఉంటే, మనదేశంలో కేవలం 1600 అంశాలలోనే నైపుణ్యానికి డిమాండ్ ఉన్నది. తదనుగుణంగా యువత నైపుణ్యాలను పెంచాల్సిన అవసరం ఉంది. ◆

## యువకులకు ఉచిత శిక్షణ అవకాశం

ఆంధ్రప్రదేశ్ బ్యాంకర్ల గ్రామీణ మరియు ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ గ్రామీణ నిరుద్యోగుల యువతకు శిక్షణా తరగతులు ఫిబ్రవరి 11, 2015 నుండి మార్చి 28, 2015 జరపబడతాయి.

★ కోర్సు అడ్వాన్స్‌డ్ టైలరింగ్ & ఫ్యాషన్ డిజైనింగ్ - అర్హత ఎస్ఎస్‌సి పాస్ & ఆపైన, వయస్సు పరిమితి 18-30 సంవత్సరాలు. 30 మంది.

★ జర్దోసి (మగ్గం వర్క్స్), ఎస్.ఎస్.సి పాస్/ ఫెయిల్ మరియు ఆపైన, వయస్సు 18-30 సంవత్సరాలు. 20 మంది.

★ పి.సి హార్డ్‌వేర్ & లాప్‌టాప్ సర్వీసింగ్, ఇంటర్ పాస్ & ఆపైన. వయస్సు 18-30 సంవత్సరాలు. 20 మంది.

★ ఇంకా చదువు కొనసాగిస్తున్న విద్యార్థులు ఇదివరకే ఇటువంటి శిక్షణ పొందిన అభ్యర్థులు, ఇంజనీరింగ్, యంబిఎ, ఎం.ఎ. చదివిన వారు అర్హులు కారు. శిక్షణా సమయంలో అభ్యర్థులు ఇన్సిట్యూట్ హాస్టల్‌లోనే బస చేయాలి.

★ శిక్షణార్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యంతో శిక్షణ ఇస్తారు

★ ఎంపిక చేసిన అభ్యర్థులు ఫిబ్రవరి 11, 2015న ఉదయం 9.00 గంటల లోపు మా సంస్థ ఆవరణకు చేరుకోవాలి.

***అభ్యర్థులు తమతో తీసుకు రావలసిన ముఖ్య పత్రాలు:***

- ఒరిజనల్ ఎస్.ఎస్.సి /ఇంటర్/డిగ్రీ సర్టిఫికెట్లు మరియు వాటి జిరాక్స్ కాపీలు రెండు సెట్లు (శిక్షణ పూర్తి అయిన తరువాత ఒరిజినల్ సర్టిఫికెట్లు తిరిగి ఇవ్వబడును)
- మూడు పాస్‌పోర్టు సైజు ఫొటోలు
- రేషన్ కార్డు/ఆధార్ కార్డు/ఆరోగ్యశ్రీ కార్డు/ ఓటర్ కార్డు జిరాక్స్ కాపీలను కుల ధృవీకరణ పత్రం (ఎస్‌సి, ఎస్‌టి, బిసి అయినచో)

అదనపు సమాచారం కోసం, సహాయం కోసం అన్ని పనిదినాలలో, పని వేళల్లో (ఉదయం గం. 10.00 నుండి 5.00 వరకు) ఈ క్రింది నంబర్లకు ఫోన్ ద్వారా సంప్రదించగలరు.

**ఫోన్ నెం. 040 - 6002 6350, 6002 6351**

◆



Sthanika_BW_Feb15.indd 24 14/02/15 3:37 PM

# క్యాన్సర్ - పూర్వాపరాలు

క్యాన్సర్ అనేది లాటిన్ పదం. దానికి పీత, ఎండ్రకాయ అని అర్థం. పీతని గ్రీకు భాషలో కారినోమా అంటారు. అందుకే కొన్ని క్యాన్సర్ రోగాలను 'కార్సినోమా' అని పిలుస్తారు. గ్రీకు దేశానికి చెందిన శాస్త్రజ్ఞుడు హిప్పోక్రేటస్ క్యాన్సర్‌ను తొలిసారిగా ఎండ్రకాయతో పోల్చిచెప్పాడు. క్యాన్సర్ వ్యాధి లక్షణమైన కణితికి బలమైన భాగాలు, దాని చుట్టూ దృఢంగా విస్తరించే గోళ్లలాంటి రూపం ఉండటంతో ఆయన దానిని పీతతో పోలుస్తూ 'కార్సినోమా' అని పేరు పెట్టారు.

## క్యాన్సర్ అంటే?

మన శరీరం రకరకాల కణాలతో నిర్మితమైంది. ఒకే రకమైన కణాల సముదాయాన్ని టిష్యూ అంటారు. వివిధ కణాలు విభజన జరుగుతుండటంవల్ల మనిషిలో ఎదుగుదల కనిపిస్తుంది. యుక్తవయస్సు వచ్చాక కణాల విభజన వేగం తగ్గడంవల్ల మనిషిలో ఎదుగుదల ఆగిపోతుంది. వివిధ భాగాల్లో శక్తిని కోల్పోయిన కణాలను మాత్రం తొలగిస్తూ సరికొత్త కణాల సృష్టి మాత్రమే జరుగుతూ ఉంటుంది. మామూలుగా కణ విభజన 20 రోజులకు ఒకసారి జరుగుతుంది. అలా కాకుండా కణ విభజన చాలా తక్కువ వ్యవధిలో జరిగితే అలా, విభజింప బడిన కణాలు అన్ని భాగాల్లో సర్దుకోకుండా ఒకేచోట గుట్టలా పేరుకుపోతాయి. అలా పేరుకున్న కణాలు కురుపుగానో, గడ్డగానో ఎదుగుతాయి. అలా ఎదిగిన కంతినే 'క్యాన్సర్' అంటారు. క్యాన్సర్ లక్షణాలు సోకిన కణం అడ్డూ అదుపు లేకుండా విభజన చెందడంవల్ల ఆరోగ్యంగా ఉన్న కణాలమీద దాడి చేస్తాయి.

## క్యాన్సర్‌లో రకాలు

ఒక మహావృక్షం శాఖోపశాఖలుగా విస్తరించినట్టు మానవ శరీర భాగాల్లో చొచ్చుకుపోయే క్యాన్సర్ వ్యాధికి అది సోకే భాగాలనుబట్టి రకరకాల పేర్లు ఉన్నాయి. బ్లడ్ క్యాన్సర్, బ్రెయిన్ క్యాన్సర్, మౌత్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, యూరినరీ ట్రాక్ క్యాన్సర్, లంగ్ క్యాన్సర్- ఇలా రకరకాల పేర్లతో పిలుస్తారు.


*కార్సినోమా :* ఎపిథిలియం టిష్యూని సోకే కార్సినోమా తరగతికి చెందిన వ్యాధి.

*సార్కోమా :* కనెక్టివ్ టిష్యూస్ అంటే కండరాలు, ఎముకలు, కొవ్వు, రక్తం, కార్టిలేజ్, లింఫాటిక్ నాళాలు ఫైబర్ టిష్యూస్‌లో మొదలయ్యే వ్యాధి.

*లుకేమియా :* రక్తకణాలకు సంబంధించిన వ్యాధి.

*లింఫోమా :* లింఫ్ గ్లాండ్స్‌కు సంబంధించిన వ్యాధి. శరీర వివిధ భాగాల్లో కంతులు ఏర్పడి కదలకుండా





కండ భాగానికి బాగా అతుక్కుపోవడం క్యాన్సర్ కంతుల ప్రత్యేక లక్షణం.

## వ్యాధి ఎలా వ్యాపిస్తుంది?

శరీరంలో ఉండే కణాలన్నీ టిష్యూస్ చేత ఆవరింపబడి ఉంటాయి. అలా ఆవరింపబడిన వలయంలోంచి చాలా అరుదుగా కొన్ని కణాలు దొంగలా బయట పడతాయి. అలా బయట పడిన కణాన్నే క్యాన్సర్ కణం అంటారు. అప్పటిదాకా శరీరం నియంత్రణకు లోబడిన ఆ కణం బయట పడగానే తన శక్తినంతా బహిర్గతం చేస్తూ దగ్గరలో ఉన్న రక్తకణాలను, రక్తనాళం గోడలమీద ఉన్న కణాల మధ్యగా దూసుకుని రక్తప్రవాహంలో చేరిపోతుంది. క్యాన్సర్ కణం ఒకసారి రక్త ప్రవాహంలో ప్రవేశించాక దాని నియంత్రణకు అవకాశమే ఉండదు. లంగ్స్, లివర్, గుండె, మెదడు - ఇలా శరీరంలోని ఏ అవయవాలకైనా క్యాన్సర్ రావచ్చు. ప్రస్తుత జీవన విధానంలో ఉన్న అధిక ఒత్తిడి, కాలుష్యం, కల్తీ ఉన్న ఆహార పదార్థాలు, ఊబకాయం వల్ల రకరకాల క్యాన్సర్‌లు సోకే అవకాశం ఉంది.

## లక్షణాలు

1960 దశాబ్దంలో పరిశోధకులు క్యాన్సర్ జన్యు సంబంధిత వ్యాధిగా గుర్తించాక రెండు మార్గాల్లో తమ పరిశోధనలను ముమ్మరం చేశారు.

*రెట్రొస్పెక్టివ్ ఎపిడిమాయలజీ :* ఈ పద్ధతిలో రోగాలను గుర్తించి వ్యాధి ఎలా సోకిందో గుర్తించడం.


*బ్లడ్ క్యాన్సర్:* బ్లడ్ క్యాన్సర్ అంటే లుకేమియా.

రక్తంలో తెల్ల కణాలు క్యాన్సర్ కణాలుగా మారి ఎముకనుజ్జులో పెరగడం వల్ల ఎర్ర రక్తకణాలలో ప్లేట్‌లెట్స్ నశించి రక్తహీనత ఏర్పడటం వల్ల రోగి బరువును కోల్పోతాడు. రక్తనాళాలు పగిలి నోటిలో పుళ్లు ఏర్పడటం ఈ వ్యాధి లక్షణాలు, రెండు నుంచి ఏడు సంవత్సరాల వయసున్న చిన్న పిల్లలకు ఈ వ్యాధి ఎక్కువగా వస్తుంది.



Sthanika_BW_Feb15.indd 25 14/02/15 3:37 PM

*లంగ్ క్యాన్సర్*: ఊపిరితిత్తులకు సోకే వ్యాధిని లంగ్ క్యాన్సర్ అంటారు. పొగ తాగేవారిలో ఎక్కువగా ఈ వ్యాధి కనిపిస్తుంది. ఈ వ్యాధి గలవారిలో దగ్గు, అయాసం, ఛాతినొప్పి, అకలిలేమి, బరువు కోల్పోవడం, గోళ్లు ఉబ్బటం మొదలైన లక్షణాల ఎంటాయి.



*రొమ్ము క్యాన్సర్* : గ్రామీణ ప్రాంతాలలోనే కాకుండా, పట్టణ ప్రాంతాలలోనూ ఎక్కువగా మహిళలను బలితీసుకుంటున్న క్యాన్సర్ వ్యాధుల్లో వక్షోజాల క్యాన్సర్ ముఖ్యమైంది. ఈ వ్యాధి వంశపారంపర్యంగా, పిల్లలు ఉన్నవారిలో 45 నుండి 60 సంవత్సరాలలో స్త్రీలలో ఎక్కువగా కనిపిస్తుంది. వక్షోజాల్లో గడ్డలు పెరిగి చనుమొనలు లోపలికి కుంచించుకుపోయి చంకల్లో లింఫ్ గ్లాండ్స్ బాగా ఉబ్బి కనిపిస్తాయి.

వ్యాధి ముదిరితే వక్షోజాన్ని తొలగించాల్సి ఉంటుంది. చనుమొనలకు సోకే క్యాన్సర్‌ను 'పాగెట్ డిసీజ్' అంటారు. మొదట్లో మొనల చుట్టూ ఎర్రబడి పొట్టు రాలుతుంది. పగిలినట్లు రక్తం స్రవిస్తుంది. వ్యాధి పెరిగాక చనుమొనల్లో పుండ్లు ఏర్పడతాయి. బ్రెస్ట్ క్యాన్సర్‌లో నాలుగు దశలుంటాయి. రొమ్ముల్లో గడ్డలు గట్టిపడి కదులుతుండటం, గట్టిపడ్డ గడ్డలు రొమ్ము కండరాలకు అంటి పెట్టుకొని ఎదగడం, లోపలి కండరాల్లో ఎదిగిన గడ్డ చర్మానికి అవరించడం, చనుమొనలు లోపలికి కుంచించుకుపోయి రాయిలగా మారుతాయి.

*గర్భాశయ క్యాన్సర్ :* స్త్రీలలో మెనోపాజ్ దశలో వచ్చే వ్యాధి ఇది. జననేంద్రియాల అపరిశుభ్రత, అధిక సంతానం, తరచూ వచ్చే గర్భాశయంలో బొడిపెలు, గడ్డలు రావడం దీని లక్షణం. ఈ గడ్డలు కొందరిలో క్రమంగా క్యాన్సర్‌గా మారే అవకాశముంది.

*సర్విక్స్ క్యాన్సర్ :* బ్రెస్ట్ క్యాన్సర్ తర్వాత, ఎక్కువగా కనిపించేది సర్విక్స్ క్యాన్సర్. గర్భాశయ క్యాన్సర్ కన్నా రెండు రెట్లు తీవ్రమైన వ్యాధి ఇది. గర్భాశయ కంఠాన్ని సర్విక్స్ అంటారు. ఆ భాగంలో క్యాన్సర్ ప్రణాలు లేచి బాధించడం ఈ వ్యాధి స్వరూపం. బాల్య వివాహం, అధిక సంతానం, జననేంద్రియాల అపరిశుభ్రత, ఆలస్యంగా గర్భాదానం జరగడం, సుఖవ్యాధులు, గర్భాశయం వాపు వున్నవారిలో ఈ క్యాన్సర్ సోకే అవకాశాలున్నాయి.

క్యాన్సర్ సోకిన వెంటనే సకాలంలో వ్యాధిని గుర్తించి చికిత్స ప్రారంభిస్తే దానిని పూర్తిగా నయం చేయవచ్చు.

***- డాక్టర్ దండెపు బస్వానందం***

# ఎ.పి. గిరిజన కార్పోరేషన్ ఉత్పత్తులు ఈ-కామర్స్ ద్వారా మార్కెట్

**ఆంధ్రప్రదేశ్ గిరిజన కోఆపరేటివ్ కార్పోరేషన్ తన ఉత్పత్తులను అమ్మకం ద్వారా గత ఏడాది రూ. 155 కోట్లను ఆర్జించింది. ఇందుకు బ్రాండ్ అంబెసడర్లను ఏర్పాటు చేసి ఉత్పత్తులను మార్కెట్ చేస్తుంది. జి.సి.సి. ఉత్పత్తులను గ్లోబల్ స్థాయిలో ఇ-మార్కెట్ ద్వారా కూడా అమ్ముతుంది.**

వాటిలో ముఖ్యంగా హెర్బల్ షాంపులు, త్రిపల జ్యూస్, సబ్బులు ఉన్నాయి. జిసిసి సాంఘిక బాధ్యతతో గిరిజనుల ఉత్పత్తులకు మార్కెట్ కల్పించి లాభాలు చేకూర్చుతుంది. అందులో భాగంగా తన ఉత్పత్తులు అమ్మకానికి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న సినిమా తారలతోను, ప్రఖ్యాత క్రీడాకారులను బ్రాండ్ అంబాసిడర్లుగా చేసుకుని అమ్మకాల ను పెంచుకుంటుంది.

జిసిసి ఉత్పత్తులను మార్కెటు చేయటానికి ఈ టెండర్లు పిలిచి చిన్న ఉత్పత్తులను మార్కెట్ చేస్తుంది. జి.సి.సి. వ్యాపార సంస్థ కాకపోయిన గిరిజనుల ఉత్పత్తులకు లాభాన్ని చేకూర్చటం ద్వారా గిరిజనుల ఆదాయం పెరిగినా జీవన ప్రమాణ స్థాయిని పెంచేందుకు ఉపయోగపడుతుంది.

గిరిజనుల మైనర్ అటవీ ఉత్పత్తులకు డిమాండ్ బాగానే ఉంది. గత సంవత్సరం రూ. 155 కోట్లు ఆర్జించింది. రిటైల్ రంగంలో రూ. 24 కోట్లు ఆర్జించింది. ఈ ఉత్పత్తుల బ్రాండ్ పేరు 'గిరిజన్' క్రిందనే మార్కెట్ చేయడం జరుగుతుంది.

ఈ గిరిజన ఉత్పత్తులను ప్రాసెస్ చేసే కేంద్రాలను చిత్తూరు, రాజమండ్రి, రంపచోడవరం, పాడేరు, పార్వతీపురాలలో అరకు, విజయనగరంలో ఏర్పాటు చేశారు. దీనివలన 20 లక్షల మంది గిరిజనులు - ఉత్పత్తుల సేకరణ, మార్కెటీకరణ ద్వారా లాభపడతారు. ఈ రాబడిలో 85% గిరిజనుల సంక్షేమానికి ఖర్చు చేయడం జరుగుతుంది.

*-ఎన్.పి.*



Sthanika_BW_Feb15.indd 26 14/02/15 3:37 PM


# రాజీవ్ గాంధీ పంచాయత్ సశక్తీకరణ్ అభియాన్ (ఆర్.జి.పి.ఎస్.ఎ)

సుపరిపాలనకు, ఆర్థిక అభివృద్ధికి మరియు సామాజిక న్యాయం కోసం బలమైన పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో అవసరం. స్థానిక ప్రభుత్వాలైన గ్రామ, మండల, జిల్లా ప్రజాపరిషత్‌ల పరిధిలోకి 73వ రాజ్యాంగ సవరణ చట్టం 11వ షెడ్యూలులో పేర్కొన్న 29 అంశాలకు సంబంధించి నిధులు, విధులు, సిబ్బందిని బదిలీ చేయాలన్నా, ఇతరత్రా కార్యక్రమాలు ఈ సంస్థల ద్వారా అమలు చేయాలన్నా పంచాయతీరాజ్ సంస్థలు అందుకు తగ్గ సామర్థ్యాలను కలిగి ఉండాలి. ఈ సంస్థలు చట్టపరంగా సంక్రమించిన అధికారులను పూర్తి స్థాయిలో వినియోగించుకోగలగాలి.

ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ వ్యవస్థను శక్తివంతంగా తీర్చి దిద్దడానికి, రాజ్యాంగం నిర్దేశించిన విధంగా పంచాయతీలు రూపురేఖలు సంతరించుకోవడానికి, ఆ ప్రయత్నంలో గుర్తించిన లోపాలను తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం 12వ పంచవర్ష ప్రణాళిక కాలం (2012-13 నుండి 2016-17)లో ప్రవేశ పెట్టిన ప్రాయోజిత పథకమే 'రాజీవ్‌గాంధీ పంచాయత్ సశక్తీకరణ అభియాన్'.

*ఈ లక్ష్యసాధనలో భాగంగా....*

- మొదటగా పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేయాలి అంటే పంచాయతీలకు అవసరమైన మూలధనాన్ని, నిపుణులను, భవనాల






Sthanika_BW_Feb15.indd 27 14/02/15 3:37 PM

ను సమకూర్చడం, ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది సామర్థ్యాలను పెంపొందించడం మాత్రమే కాకుండా, అధికార వికేంద్రీకరణ జరగాలి. అంటే నిధులు, విధులు, సిబ్బందిని పంచాయతీల ఆధీనంలో ఉంచాలి.

- అట్టడుగు స్థాయి నుంచి పకడ్బందీ ప్రణాళికను సిద్ధం చేసి జిల్లా ప్రణాళికా కమిటీ ద్వారా సమన్వయ పరచాలి.
- అన్ని విభాగాల మధ్య సమన్వయం ఉండాలి.
- జవాబుదారీతనం మరియు బాధ్యతల పంపిణీ స్పష్టంగా ఉండాలి.
- ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, క్రమం తప్పకుండా నిర్వహించాలి.
- అయిదేళ్ళకు ఒకసారి రాష్ట్ర స్థాయి ఆర్థిక సంఘాలను (SFC) ఏర్పాటు చేయాలి. వాటి సిఫార్సు అమలు గురించి చట్ట సభలకు నివేదిక సమర్పిస్తూ ఉండాలి.
- అన్ని జిల్లాల్లో ప్రణాళికా కమిటీలను ఏర్పాటు చేసి, సక్రమంగా పనిచేసే విధంగా మార్గదర్శకాలను జారీచేయాలి.
- గ్రామసభల నిర్వహణ సమర్ధవంతంగా జరగాలి. వార్డు, మహిళా సభలను పటిష్టం చేయాలి.
- పంచాయతీలకు పాలనాపరమైన, సాంకేతిక పరమైన మద్దతు అందించడానికి స్పష్టమైన విధాన నిర్ణయాలను ఖరారు చేయాలి.
- పన్నులు, ఫీజులు సక్రమంగా వసూలు చేసి పంచాయతీల ఆర్థిక మూలాలను పటిష్టం చేయాలి.
- సమిష్టి నిధుల నుంచి పంచాయతీలకు వాటి వాటాను సముచిత వేళల్లో అందించాలి. అలాగే రాష్ట్ర మరియు కేంద్ర ఆర్థిక సంఘం నుంచి సమకూర్చిన నిధులను సకాలంలో అందజేయాలి.
- పంచాయతీల పనితీరును లెక్కగట్టడానికి అనువైన విధానాన్ని రూపొందించి అందుబాటులోకితేవాలి.
- ఈ ఎలక్ట్రానిక్ ఆధారిత విధానాలతో పాటుగా బడ్జెట్, అకౌంట్స్, ఆడిట్ నిర్వహణను బలోపేతం చేయాలి.
- జిల్లా స్థాయి, కనీసం మధ్యస్థాయి వరకు పంచాయతీలలో అకౌంట్లను ఆన్‌లైన్‌లో సక్రమంగా నిర్వహించేందుకు, బడ్జెట్ / అకౌంట్స్‌కు సంబంధించిన సమాచారాన్ని స్వచ్ఛందంగా వెల్లడించడానికి అవసరమైన మార్గదర్శకాలను / నిబంధనలను జారీ చేయాలి.
- షెడ్యూల్డు ప్రాంత పంచాయతీ విస్తరణ (పీసా) చట్ట నిబంధనలు, రాష్ట్రాలు రూపొందించిన చట్టాల అమలుకు కట్టుబడి ఉండేలా చూడాలి.

### నిధుల కేటాయింపు

ఈ పథకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం 75:25 నిష్పత్తిలో నిధులు విడుదల చేస్తాయి. 20% నిధులను రాష్ట్ర ప్రభుత్వ పనితీరు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తుంది. పనితీరుతో ముడిపెట్టిన 20% నిధులను పొందడానికి పైన తెలిపిన లక్ష్యాల సాధనలో రాష్ట్ర ప్రభుత్వ ప్రగతి సంతృప్తికరంగా ఉండాలి.

నిర్దేశించిన లక్ష్యాలను సాధించటానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్.జి.పి.యస్.ఎ పథకానికి సంబంధించి ఈ క్రింది ప్రభుత్వ ఉత్తర్వులకు జారీ చేయడం జరిగింది.

*1. జి.ఓ.యం.ఎస్.నెం. 791, (సాధారణ పరిపాలన) తేదీ : 07.11.2013:*

సాధారణ పరిపాలన శాఖ నుండి గ్రామసభల నిర్వహణపై ఈ ఉత్తర్వులు వెలువడటం జరిగింది. రాజ్యాంగ 73వ సవరణ చట్టం క్రింద పంచాయతీరాజ్ సంస్థలకు అప్పగించిన 29 అంశాలకు చెందిన కర్తవ్యాల నిర్వహణ, కార్యకలాపాల అమలుకు సంబంధించి 32 మంది క్షేత్రస్థాయి ప్రభుత్వ సిబ్బంది అందరూ గ్రామసభలకు హాజరై నివేదించదగిన అంశాలను శాఖ వారిగా ఈ ఉత్తర్వులలో తెలియజేయడం జరిగింది.

*2. జి.ఓ.యం.ఎస్.నెం. 10,(పం.రా (గ్రా.అ.) తేదీ : 18.01.2014:*

25 అంశాలతో కూడిన గ్రామ అభివృద్ధి అజెండాను అమలు పరచవలసినదిగా ఈ ఉత్తర్వుల ద్వారా సర్పంచును ఆదేశించియున్నారు.

*3. జి.ఓ.యం.ఎస్.నెం. 464, (పం.రా (గ్రా.అ) తేదీ : 20.12.2013:*

గ్రామ పంచాయతీలలో వికేంద్రీకృత అభివృద్ధి ప్రణాళికలను రూపొందించటానికి సమగ్రమైన మార్గదర్శకాలు ఈ ఉత్తర్వుల ద్వారా జారీ చేయటం జరిగింది.

*4. జి.ఓ.యం.ఎస్.నెం. 31, (పం.రా (గ్రా.అ.) తేదీ :14.02.2013:*

పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయడంలో భాగంగా సంస్థాగత నిర్మాణాలైన రాష్ట్ర, జిల్లా, మండల గ్రామస్థాయి పంచాయతీ వనరుల కేంద్రాలు (రిసోర్స్ సెంటర్స్) మరియు రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రోగాం మేనేజ్‌మెంట్ యూనిట్ల ఏర్పాటును మరియు వాటి విధివిధానాలకు సంబంధించిన మార్గదర్శకత సూత్రాలు ఈ ఉత్తర్వుల ద్వారా జారీ చేయడం జరిగింది. అంతేగాక ఈ పథకంఅమలులో కమీషనరు, పంచాయతీరాజ్ మరియు గ్రామీణ ఉపాధి జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి, డి.పి.ఓ పాత్ర కూడా వివరించడం జరిగింది.

జిల్లా స్థాయిలో జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్ అధ్యక్షతన జిల్లా కలెక్టరు కో ఛైర్‌పర్సన్‌గా, సి.ఇ.ఓ మెంబరు కన్వీనర్‌గా మరియు 18 మంది సభ్యులతో కూడిన ఎగ్జిక్యూటివ్ కమిటీ కనీసం 3 నెలలకొకసారి సమావేశమై ఈ పథకం క్రింద ఏర్పాటైన జిల్లా పంచాయతీ రీసోర్స్ సెంటర్ మరియు మానిటరింగ్ యూనిట్‌ల పనితీరును పర్యవేక్షించడమేకాక, ఈ పథక కార్యాచరణ ప్రణాళికలో వివిధ అంశాల క్రింద అమలవుతున్న పనులను పర్యవేక్షిస్తూ, పథక సక్రమ అమలుకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలి.

పంచాయతీలకు పరిపుష్టత చేకూరి స్వయం సమృద్ధి సాధించాలంటే ఈ పథక లక్ష్యాలకు అనుగుణంగా వ్యూహరచనచేసి, తదనుగుణంగా వెలువడిన ప్రభుత్వ ఉత్తర్వులను, రాజ్యాంగ 73వ సవరణ చట్టం ద్వారా కల్పించబడిన అధికారాలను పటిష్టంగా అమలు చేయటానికి కృషి చేయాలి.

*- సిడిపిఎ*



Sthanika_BW_Feb15.indd 28 14/02/15 3:37 PM

# తహశీల్దారు - అధికారాలు - విధులు

**1959** సంవత్సరములో బల్వంతరాయ్ మెహతా కమిటీ సిఫార్సుల మేరకు రాష్ట్రంలో 3 అంచెల పంచాయితీ రాజ్ విధానం ఏర్పాటు చేయబడినది. అయితే 1986 వ సంవత్సరంలో అశోక్ మెహతా కమిటీ సూచనల మేరకు 'జిల్లా ప్రణాళికా అభివృద్ధి సమీక్షా మండలి చట్టం' ఏర్పాటు చేయడం, తదనుగుణంగా పంచాయితీ సమితీల స్థానంలో 'మండల వ్యవస్థ' ఏర్పడటం జరిగింది.

ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న 3 అంచెల పంచాయితీ రాజ్ విధానంలో గ్రామపంచాయితీ మొదటిది కాగా, అతి ముఖ్యమైన మండల స్థాయి రెండవది. మండల స్థాయిలో అతి కీలకమైన అధికారి 'తహశీల్దారు' ఈ అధికారినే గతంలో మండల రెవెన్యూ అధికారి (ఎం.ఆర్ ఓ) అని పిలిచేవారు.

గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజలకు ప్రతి నిత్యం అవసరమైన స్వస్థలం/నివాసం/కులం/ఆదాయం/ రేషన్‌కార్డు, జనన-మరణ ధృవీకరణ పత్రాలు/అడంగల్/ పహణి/ ఐ.బి నకలు పాస్ పుస్తకం/ యాజమాన్య హక్కు పత్రం (టైటిల్ డీడ్) / కుటుంబ సభ్యుల ధృవీకరణ/ ప్రాపర్ పర్సన్ సర్టిఫికేట్ సంబంధిత అనేక రకాల సేవలను, ఇతర కార్యక్రమాలను మండల తహశీల్దారు నిర్వహిస్తారు.

మండల పరిధిలో గ్రామాలలోని సాధారణ రైతు మొదలుకొని జిల్లా ఎంత పెద్ద అధికారైనా పట్టాదారు పాస్ పుస్తకం మొదలు ఏ ఇతర రెవెన్యూ సేవలకైన స్థానిక తహశీల్దారు నుండే పొందాలి.

సామాన్య ప్రజలతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజాప్రతినిధులైన గ్రామపంచాయితీ వార్డు మెంబర్లు/ సర్పంచ్‌లు/ ఎంపిటిసి/జడ్‌పిటిసి/ ఎంపిపి మరియు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు భారత్ నిర్మాణ్ వాలంటీర్లు ప్రజా అవసరాల నిమిత్తం నిత్యం మండల రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శిస్తుంటారు. ఆ కార్యాలయ అధికారి అయిన తహశీల్దారు గారి అధికారాలు, విధులు, బాధ్యతలు వారి ద్వారా ఆ కార్యాలయంలో లభించే సేవలు గురించి తెలుసుకోవడం ఎంతైనా అవసరం.

*ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి జిఓఎంఎస్ నం.3 రెవెన్యూ (సర్వే సెస్ -3) డిపార్ట్‌మెంట్ తేదీ.05.1.1990)*

- మండలం పరిధిలోని శాంతిభద్రతలను నిరంతరం పర్యవేక్షించటం.
- కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల వారు విడుదల చేసే నియమ నిబంధనలను, చట్టాలను మండలస్థాయిలో అమలు చేయటం.
- మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్‌గా అధికారాలను నిర్వహించటం. మండల స్థాయిలో ప్రొటోకాల్ విధులకు హాజరవ్వటం.
- పశుగణన, మరియు వ్యవసాయగణనకు సంబంధించిన కార్యక్రమాలకు హాజరవ్వటం.
- గ్రామ రెవెన్యూ అధికారులు తయారుచేసిన జమాబందీ లెక్కలను తనిఖీ చేసి ఆమోదించటం.
- గ్రామస్థాయిలో తయారు చేయబడిన గ్రామలెక్కలను తనిఖీ చేయటం.
- గ్రామస్థాయిలో జనన - మరణ రిజిష్టర్లను తనిఖీ చేయటం.
- రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు ప్రతి 15 రోజులకు ఒకసారి సమర్పించే టూర్ డైరీలను సమీక్షించటం.
- గ్రామ సేవకులపై ఉన్న అభియోగాలను విచారించి ఉత్తర్వులు జారీ చేయటం.
- గ్రామ సేవకులను ప్రభుత్వ నిబంధనల మేరకు నియమించటం.
- రేషన్ కార్డు కోసం దరఖాస్తులను స్వీకరించటం.
- ఆ దరఖాస్తులను విఆర్‌ఓ ల ద్వారా విచారించి అర్హులైన వారికి రేషన్ కార్డులు జారీ చేయటం.
- మండలస్థాయిలో ప్రజా పంపిణీ విధానాన్ని పర్యవేక్షించటం.
- మండలపరిధిలోని చౌకధరల దుకాణాలను, రైస్‌మిల్లులను తనిఖీ చేయటం.
- మండలంలోని భూములను అజమాయిషీ చేయటం.
- సర్వేరాళ్ళను - మార్కులను తనిఖీ చేయటం.



- పోలీస్ వారు కోరినపుడు శవపంచనామా మరియు ఎగ్జామినేషన్ మృతదేహం వెలికితీయించి శవపరీక్ష నిర్వహించటం.
- మండలంలోని గ్రామ సేవకులు, గ్రామ రెవెన్యూ అధికారులు, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది విధులను పర్యవేక్షించడం.



Sthanika_BW_Feb15.indd 29 14/02/15 3:37 PM

# తహసీల్దార్ల నుండి పొందే కుల ధ్రువీకరణ పత్రాలు

రాష్ట్రంలో కుల, ఆదాయ, స్థానిక, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాల జారీ కోసం ఏపీ నిబంధనలు-1997 ను రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వాటిలో కొన్ని సవరణలు చేసింది. బీసీ గ్రూప్‌లోని ఏ.బీ.సీ.డి. లలో ఉన్న కులాలకు తహసీల్దార్లు సర్టిఫికెట్టు జారీ చేయవచ్చు. కొన్ని ఎంపిక చేసిన ఎస్సీ కుల సర్టిఫికెట్లు తహసీల్దారు, మిగతావి ఆర్డీవోలు ఇవ్వనున్నారు.

ఎస్సీలలో ఆది ఆంధ్ర, అరుంధతీయ, బేడజంగం, డక్కలి, డక్కల్‌వార్, డోమ్, డొంబారా, పైడి, పనో, గోసంగి, మడిగ, మాల, మాల అయ్యవారు, మాలదారి, మాల దాసు, మాలసాల, నేతాని, మన్నే,మస్తి, పంచమ, పైరై, రెల్లి, సిందోళ్ళు, చిందొళ్ల కులాలకు తహసీల్దార్లు సర్టిఫికెట్లు జారీచేస్తారు.

ఇక అనముక్, అర్వమాల, బవురి, బ్యాగరి, చలవాడి, చమర్, ముచి, చంబర్, చందాల, దాసరి, ధోర్, యేలమ్మలవాండ్లు, ఘసి, హడ్డి, రెల్లి, చంచండి, గాదరి, హోలియ, దాసరి, జగ్గలి, జాంబవులు, కొలుపుల వాండ్లు, పంబాల, పంబాడ, మాదాసి, కురువ, మాదాని కురువ, మడిగదాసు, మహర్, హన్వే, మాల జంగం, మా మస్తి, మాల సన్యాసి, మంగ్, మంగ్ గరొడి, మాతంగి, మెహతర్, మిత అల్‌వార్, మందాల, పాఖ్య, మోటి, తోటి, పమ్మిడి, సమగర సంభన్, పపు, యాటల, వెళ్లువన్, కులాలకు ఆర్డీవోలు కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తారు.

ఇక గిరిజన కులాల్లో అంద్, సాదుఅంద్, భగట, బిల్, దించు గడబన్, బోడొ గడబ, గుబోబ్ గడలు, కొల్లయి గడలు, సారంగి గడల, కత్తెర గడల, కాపు గడబ, గాండ్, వైపోడ్, రాజ్‌గొండ్, కైతుర్, గొండు, రెడ్డీ, అటావూస్, కమ్మర, కుట్టునాయకన్, కొలమ్, కొలదార్, కొండకాపూన్, కొండ రెడ్డీ, కొండాస్ కొడి, కొడ్డు, దీశీయ, డొంగై, తిక్కిరై కొండూస్, కొటుకట, బేన్తో, బర్డిక, దులై, హోలియ ననరొన, సిద్దొవైకొ, కొయ, డోలికోయ, గుట్టకోయ, కుమ్మర కొయ, ముతలిల కోయ, ఒడ్డి కోయ, మొత్తం కోయ కులాలు, కులై, మున్నదొర, ముక్కదొర, నూకదొర, నాయకాస్, పరదాన్, పార్జా పరాంజిపర్జా, రెడ్డి దొర్బా, రొనా, రెనా, నక్కల, ఎరుకల, కొరచ్చు, ముక్కదొర, నూకదొర, నాయకాస్, పరదాస్, పార్జా, పారంజిపర్జా, రెడ్డి దొర్బా, రొనా, రెనా నక్కల, ఎరుకల, కొరచ్చు, డ్బు ఎరుకల, కుందపురి ఎరుకల, ఉప్ప ఎరుకల, యానాది కులాలు, తాటి, సుగలిస్, బంజారా, లంబాడీ, సవర కులాలకు తహసీల్దార్లు, సర్టిఫికెట్లు ఇస్తారు. నాన్ షెడ్యూల్ ఏరియాలోని వారు మాత్రం ఆర్డీవో లేదా సబ్ కలెక్టర్ నుంచి ధ్రువీకరణ పత్రాలు తీసుకోవచ్చునని ప్రిన్సిపల్ సెక్రటరీ రాధా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు ◆

- వ్యవసాయం, నివాస స్థలాల కోసం దరఖాస్తులు స్వీకరించటం.
- ఆ దరఖాస్తుల విచారణ నిర్వహించి (అర్హులకు) భూములను, నివాస స్థలాలను మంజూరు చేయటం.
- స్వస్థలం, నివాసం, కులం, ఆదాయం, ప్రాపర్ పర్సన్ కుటుంబ సభ్యుల ధృవ పత్రాలను మంజూరు చేయటం.
- వెట్టి చాకిరి నిర్మూలనకు సంబంధించిన చటాన్ని అమలు చేయటం.
- అసైన్‌మెంటు భూములు, ఆక్రమణ భూములు, లీజు భూములు, అలియేషన్ భూములు, అనాదీనం భూములు, గ్రామ నకళ్ళు ఎప్పటికప్పుడు తనిఖీ చేయటం.
- భూ ఆక్రమణల చట్టం క్రింద ఆక్రమణలను తొలగించటం.
- 'బి' మెమోలపై ఉత్తర్వులు జారీ చేయటం.
- భూ సంపాదనకు నిర్దేశించిన భూములను తనిఖీ చేసి ప్రతిపాదనలు రూపొందించి ఉన్నతాధికారులకు సమర్పించటం.
- హోమ్‌స్టెడ్ చట్టం క్రింద పట్టాలు మంజూరు చేయటం.
- అర్హులకు చెట్టు పట్టాలు మంజూరు చేయటం.
- భూములకు సబ్‌డివిజన్లు నిర్ధారణ చేయటం.
- కౌలుదారి చట్టం క్రింద కేసులను పరిష్కారం చేయటం.
- రుణవిమోచన చట్టం క్రింద అర్జీలను పరిష్కరించటం.
- పట్టాదారు పాస్ పుస్తకాల కోసం ప్రతుల నుండి దరఖాస్తులు స్వీకరించటం.
- ఆర్ఓఆర్ చట్టం క్రింద అర్జీలు విచారణ చేసి అర్హులైన ప్రతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మరియు టైటిల్ డీడ్ (యాజమాన్య హక్కు పత్రాలను) మంజూరు చేయడం.
- R R Act ( రెవెన్యూ రికవరీ చట్టం క్రింద ఇతర శాఖలకు చెందిన ప్రభుత్వ బకాయిలను వసూలు చేయడం.
- ఉప్పు పండించే భూములకు లీజు వసూలు చేయడం.
- వ్యవసాయేతర శిస్తు మరియు ప్రభుత్వ బకాయిలను వసూలు చేయటం.
- WALTA చట్టం అమలును పర్యవేక్షించటం.
- BSO లో నిర్దేశించబడిన అధికారాలు అమలు చేయటం.
- అత్యవసర పరిస్థితులలో రైల్వే లైన్ పై గస్తీ నిర్వహించటం.
- క్వారీలను తనిఖీ చేయటం, అక్రమ ద్రవ్యకాలను, రవాణాను నిషేధించటం.
- ప్రేలుడు పదార్థాల చట్టం క్రింద జారీ చేయబడిన లైసెన్స్‌లను సంబంధిత గోడౌన్లను, షాపులను తనిఖీ చేయటం.
- ప్రభుత్వ భూములలో ఉన్న చెట్లను తనిఖీ చేయటం మరియు అక్రమంగా చెట్లు కొట్టుటను నిరోధించటం.
- సాగునీటి వనరులను పరిశీలించటం, మరియు సాగునీటి వనరులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించటం.
- సాగునీటి కాలువల నుండి వ్యవసాయాలకు మరియు పరిశ్రమలకు



Sthanika_BW_Feb15.indd 30 14/02/15 3:37 PM

నీటిని వాడుకోవటానికి అనుమతి మంజూరు చేయటం.

- నీటి తీరువా వసూలు సీజన్‌లో వసూలు నిమిత్తం శిస్తు వసూలు కేంద్రాలను నిర్ధారించటం.
- సాధారణ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల సందర్భంగా శాసనసభా నియోజకవర్గానికి సహాయ రిటర్నింగ్ అధికారిగా విధుల ను నిర్వహించటం.
- ఓటర్ల నమోదు, జాబితాల సవరణ సమయాలలో సహాయ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారిగా విధులను నిర్వహించటం.
- ఎన్నికలు స్వేచ్ఛగా ప్రశాంతంగా, సక్రమంగా జరగడానికి కావలసిన అన్ని రకాల ఏర్పాట్లు చేయడం.
- మండలస్థాయిలో గతంలో జారీ చేయబడిన పాస్ పుస్తకాలను ఆన్‌లైన్ చేయించడం.
- ఆధార్ కార్డులను రేషన్ కార్డులతో అనుసంధానం చేయించడం.
- మండల పరిధిలోని అందరికి ఆధార్ కార్డులు అందేవిధంగా చూడటం.
- ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో ఉదాహరణకు తుఫాన్, భూకంపాలు లేదా అగ్నిప్రమాదం వంటి సమయాలలో, బాధిత గ్రామాలను సందర్శించి సహాయక చర్యలు చేపట్టడం.
- బాధిత కుటుంబాల ప్రజలకు పునరావాసాలు, ఆహారం నష్టపరిహారం,ఆర్థిక సహాయం పంపిణీలు బాధ్యత వహించడం.

***తహశీల్దారు సాధారణ విధులు***

- మండలస్థాయిలో MPHS డేటాను నిర్వహించటం.
- విచారణ తదుపరి SSID నెంబరు కేటాయించటం.
- భూములకు సంబంధించి LRMIS రికార్డుల నిర్వహణ
- పల్స్‌పోలియో కార్యక్రమాల నిర్వహణకు చర్యలు తీసుకోవడం మరియు పర్యవేక్షించడం.
- బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమాన్ని పర్యవేక్షించడం
- అక్షరాస్యతా కార్యక్రమాలకు - బడి బాట కార్యక్రమాలకు హాజరు కావడం.
- మధ్యాహ్న భోజన పథకానికి బియ్యం కేటాయించడం.
- మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్ళను తనిఖీ చేయడం.
- బాలికా పొదుపు పథకం క్రింద ఏజెంట్లను నియమించడం.
- జాతీయ పొదుపు పథకం క్రింద ఏజెంట్లను నియమించడం.
- ప్రభుత్వ గృహనిర్మాణ పథకం క్రింద అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం.

***- కోమట్ల త్రినాధరెడ్డి***
*బిఎస్‌వి, కనపర్తి, ప్రకాశం జిల్లా*

# శ్రీకాకుళం, నెల్లూరు జిల్లా జెడ్‌పిటిసి లకు శిక్షణ



**శ్రీకాకుళం, నెల్లూరు జిల్లా జెడ్.పి.టి.సి లకు శిక్షణ ఫిబ్రవరి 2న ఎ.ఎం.ఆర్ - అపార్డులో మొదలయింది. ఈ శిక్షణ కార్యక్రమంలో 58 మంది జడ్‌పిటీసిలు రెండు జిల్లాల నుండి పాల్గొన్నారు.**

శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీమతి చౌదరి ధనలక్ష్మి కూడా ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరై ప్రసంగిస్తూ, 73వ రాజ్యాంగ సవరణ క్రింద జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులకు (జడ్‌పిటిసి) లకు కల్పించబడిన అధికారాలు, విధులు, బాధ్యతలను తెలపటంతో పాటు వారికి ఒక ఆఫీసు, సంబంధిత అధికారాలు కల్పించబడి, అవి తగు రీతిలో అమలు చేయటానికి ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరారు.

అంతకుముందు అపార్డు జాయింట్ డైరెక్టర్ కె. యాదయ్య కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు.

ముఖ్యంగా ఈ శిక్షణలో వివిధ పరిపాలన సూత్రాలు, విధులు, పథకాల అమలును గూర్చి తెలుసుకోవటమే కాక, ప్రజలతో సంబంధాల ను గూర్చి శిక్షణలో వివరించడం జరుగిందని అన్నారు.

డిప్యూటీ డైరెక్టర్ హెచ్. కూర్మారావు, కోర్సుడైరెక్టర్ శ్రీలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

*- సిఎంపి*



Sthanika_BW_Feb15.indd 31 14/02/15 3:37 PM

# గోరింటాకు (హెన్నా) సాగు రైతుల పాలిట వరం

హెన్నా అనేది పుష్పించే మొక్క. లాథిరస్ కుటుంబానికి చెందినది. హెన్నా ముఖ్యంగా వాణిజ్య సరళిలో పశ్చిమ (Vestern) ఇండియాలో ఆధికంగా సాగు చేయబడుతుంది. ముఖ్యంగా రాజస్థాన్ రాష్ట్రంలోని పాలిజిల్లాలో అధికంగా సాగు చేయబడుతున్నది.

హెన్నా పొడువుగా దాదాపు 2 - 6 మీటర్ల ఎత్తు వరకు పెరిగే గుబురు మొక్క. వర్షాలు మొదలైన తొలి రోజుల్లోనే దీని పెరుగుదల అధికంగా వుంటుంది.

## హెన్నా ఔషధ గుణాలు మరియు ఉపయోగాలు

హెన్నా మొక్క ఆకులు మరియు మొత్తం భాగాలు నుండి సేకరించిన పదార్థాలు యాంటి బాక్టీరియల్, యాంటి ఫంగల్ , యాంటి వైరల్ గుణాన్ని కలిగి వుంటాయి. మెత్తగా పొడి చేసిన ఆకుల







ను అమిబియాసిన్ నివారణకు, నెమటోడ్ వలన కలిగే ఇన్‌ఫెక్షన్‌ల నివారణకు ఉపయోగిస్తారు.

శరీరంలోని అధిక ఉష్ణోగ్రతను తగ్గించి చల్లబరుస్తుంది. బి-విటమిన్ లోపం వలన వచ్చే తిమ్మిర్లను మరియు హిస్టీరియాను నయం చేయడానికి ఉపయోగిస్తారు. పుష్పాల నుండి సేకరించిన నూనెను కీళ్ళ నొప్పులకు, విత్తనాలను డియోడరెంట్‌గా వాడుతారు. హెన్నా బెరడును తెప్రసీని మరియు కామెర్లకు చికిత్స చేయడానికి వాడతారు. హెన్నాను హెయిర్ డైగా కూడా వాడతారు.

## హెన్నా వాడటం వల్ల లాభాలు

- జుట్టు రాలటాన్ని తగ్గిస్తుంది.
- జుట్టుకు మంచి కండీషనర్‌గా ఉపయోగపడుతుంది.
- రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది.
- అధిక రక్తపోటు మరియు మైగ్రెన్ నుండి కాపాడుతుంది.
- అలసట, బాధ మరియు ఆందోళనల నుండి తొలగిస్తుంది.
- చుండ్రును తగ్గిస్తుంది.

## హెన్నా సాగు మెళకువలు

*నేల మరియు వాతావరణం :* హెన్నా ఉష్ణ, ఉప ఉష్ణమండల సాగు అవుతుంది. అన్ని రకాల నేలలు అనుకూలమైనవి. 11 కన్నా తక్కువ ఉష్ణోగ్రత ప్రాంతాలలో దీని పెరుగుదల వుండదు. 5 కన్నా తక్కువ ఉష్ణోగ్రత వద్ద మొక్క చనిపోతుంది. క్షార గుణాన్ని తట్టుకునే సామర్థ్యం వుంటుంది. హెన్నా మొక్కను విత్తనం ద్వారా లేదా కాండం ద్వారా ఉత్పత్తి చేయవచ్చు.

## నర్సరీ పెంపకం

విత్తనాలను విత్తుకోవడానికి 8 నుండి 10 రోజుల ముందు విత్తనాలను నీటిలో మొలకలు వచ్చే వరకు నానబెట్టి మార్చి నెలలో తగినంత ఇసుకను సమ పాళ్ళలో విత్తనాలతో కలిపి నర్సరీలో పెంచుకోవాలి. దాదాపు 7 నుండి 10 కె.జి విత్తనాలు ఒక హెక్టార్‌కు సరిపోతాయి.

## నాటడం / ఎరువుల యాజమాన్యం / నీటి యాజమాన్యం

మూడు నుండి నాలుగు నెలల తర్వాత జూలై, ఆగస్టు మాసాలలో నారుమడిలోని మొక్కలు సుమారు 30-40 సెం॥మీ. ఎత్తు వరకు పెరుగుతాయి. ఈ దశలోని మొక్కలను ప్రధాన సాగు భూమిలో 30 నుండి 40 సెం॥మీ దూరంలో నాటుకోవాలి. సుమారు 40 కిలో గ్రాముల నత్రజని నాటిన తర్వాత ఒక హెక్టారుకు వేసుకోవాలి. హెన్నా వర్షాధార పంట కాబట్టి తరుచూ నీరు అందించాల్సిన అవసరం లేదు.

ఒక సారి నాటిన హెన్నా మొక్కలు 50-60 సంవత్సరాల వరకు దిగుబడిని పొందవచ్చు. నాటిన మూడు సంవత్సరాల తర్వాత ఆకులను కోసుకోవచ్చు ప్రతి ఏడాది రెండు సార్లు ఆకులను సేకరించాలి. ప్రతి సంవత్సరం అక్టోబర్ -నవంబర్ మరియు ఏప్రిల్ - మే నెలల్లో కోయవచ్చు. సేకరించిన ఆకులను మెత్తగా నూరి నీడలో అరబెట్టాలి. అరబెట్టిన ఆకుల పొడిని తర్వాత పౌడర్‌గా తయారు చేస్తారు. సరైన యాజమాన్యం మరియు వర్షం కలిగిన ప్రాంతంలో సరాసరి 10-15 క్వింటాలు / హెక్టార్ దిగుబడి సాధించవచ్చు.

***- ఆర్. సాయికుమార్,*** *రిసెర్చ్‌స్కాలర్,*
***- ఆర్. అనిత, ఆర్. శ్రీనివాస్,*** *వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్,*
*హైదరాబాద్ -30 సెల్ నెం : 96661 73333*



Sthanika_BW_Feb15.indd 32 14/02/15 3:37 PM

మారుమూల గ్రామంలో ఉన్నత చదువులు చదివిన యువకుల సమాజాన్ని మేల్కొలిపే దిశగా తమ వంతు కృషి చేస్తున్నారు. 80 మంది వరకు డిగ్రీ,, పీజీలు చేసిన విద్యార్థులున్నారు. తాము విజ్ఞానవంతులైతే సరిపోదు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాలన్న సంకల్పంతో యువకులు పలు సామాజిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.



ఆర్య యూత్ ఆధ్వర్యంలో లంబాడిపల్లె గ్రామ ప్రజలు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆరుబయట మలవిసర్జన చేయడం అవమానకరమని ప్రచారం చేశారు. ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకునేలా అవగాహనా కల్పించారు. దీంతో గ్రామంలో దాదాపు 450 కుటుంబాలు మరుగుదొడ్లు నిర్మించుకున్నాయి.

# పల్లె చైతన్యం

### పొగాకు, గుడుంబాలపై పోరాటం

గ్రామంలో గుడుంబా తాగి చనిపోయిన వారి కుటుంబాల దీనస్థితిని చూసి చలించిపోయిన యువకులు గుడుంబాపై పోరాటం సాగించారు. గుడుంబా తాగడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మద్యం సేవించడం వల్ల శారీరకంగా, ఆర్థికంగా ఏ విధంగా చితికి పోతున్నారో వివరిస్తూ ప్రచారం చేశారు.

గుట్కా, తదితర పొగాకు ఉత్పత్తులను తినడంవల్ల క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్న వ్యక్తుల ఉదంతాలను వివరిస్తూ ప్రచారం చేశారు. మత్తు పదార్థాల వినియోగంపై కలిగే కష్టనష్టాల గురించి విద్యార్థులతో నాటికలు, ఒగ్గు కథలుగా చెప్పించారు.

రెండేళ్ల క్రితం జిల్లా కేంద్రంలోని 'డైట్' కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో స్థానిక విద్యార్థులు మద్యం విపత్తుపై ప్రదర్శించిన ఒగ్గు కథ జిల్లా స్థాయిలో ప్రశంసలు అందుకుంది. మద్యంపై స్థానిక యువకులు సొంతంగా రచించి 'మేలు కొలుపు' పేరుతో నిర్మించుకున్న ఆల్బమ్ పలువురికి కనువిప్పు కల్గించింది.



దీనిమీద గ్రామంలోని వారి అభిప్రాయాలు ఈ విధంగా ఉన్నాయి.

### ఎంతో మార్పు కోసం

గ్రామంలో చెడువ్యసనాల బారిన పడి నష్టపోతున్న కుటుంబాల్లో మార్పు కోసం మా వంతు కృషిగా కార్యక్రమాలు చేపట్టాం. మద్యం, పొగాకు ఉత్పత్తుల కారణంగా అనారోగ్యం బారినపడుతున్న వ్యక్తులు మారడానికి యువత ముందుకు రావడంతో వారిని ప్రోత్సహిస్తున్నాం. ఈ విషయమై ప్రజల్లో ఆలోచన పెరిగేలా విద్యార్థులతో ప్రదర్శనలు కూడా చేయిస్తున్నాం.

*- శ్రీరాం మొండయ్య 'డైట్' అధ్యాపకుడు*

### విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం

పారిశుద్ధ్య సమస్య పరిష్కారానికి గ్రామస్థుల సహకారంతో మరుగుదొడ్లు నిర్మించుకొనేలా కష్టపడ్డాం. గ్రామంలో గుడుంబా, మత్తుపదార్థాలను అరికట్టడానికి యువకుల సహకారంతో ప్రజల్లో అవగాహన కల్పించాం. 'మేలు కొలుపు' ఆల్బమ్ తయారు చేయడానికి ఉన్నత చదువులు చదివిన విద్యార్థులు, యువకులు చాలా శ్రమించారు. వారి కృషి వల్లె సమాజానికి గొప్ప సందేశం ఇచ్చే అవకాశం కలిగింది.

*- మిల్కూరి అంజి, ఆర్య యూత్ అధ్యక్షుడు*

### చాలా సంతృప్తిగా ఉంది

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే చిన్నారులకు మద్యం వల్ల కలిగే అనర్థాల గురించి ఒగ్గుకథ, నాటికలు, జానపద నృత్యాలు నేర్పించడానికి శ్రద్ధ చూపుతుంటాం. 10 నుంచి 20 రోజుల్లో చిన్నారులు ప్రదర్శనల్లో మంచి నైపుణ్యం పెంచుకుని జిల్లా, రాష్ట్రస్థాయి వేదికలపై ప్రదర్శనలు ఇచ్చి రాణించడం సంతోషంగా ఉంది.

*- కొట్టె సతీష్*



Sthanika_Color_Feb15.indd 23 14/02/15 3:35 PM



# చేయి చేయి కలిపి 'స్వచ్ఛ భారత్'కు నడుం బిగించిన వాలంటీర్లు

**దేశానికి పట్టుకొమ్మలు గ్రామీణ ప్రాంతాలు, అలాంటి గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేసుకోవాలనే లక్ష్యంతో భారత ప్రధాని నరేంద్ర మోదీ 'స్వచ్ఛభారత్' అనే పేరుతో ఇటీవల ఓ కార్యక్రమానికి రూప కల్పన చేసిన సంగతి విదితమే.**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో భారత్ నిర్మాణ్ వాలంటీర్లు చేయి చేయి కలిపారు. 'స్వచ్ఛ భారత్'కు పునాది వేశారు. గ్రామ సర్పంచి పోచంపల్లి రాధ, ఎంపీటీసీ సభ్యురాలు బండ సునీత, పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి, నాయకులు పోచంపల్లి సదానందం, వార్డు సభ్యుల సహకారంతో 'స్వచ్ఛభారత్' కార్యక్రమాలను ప్రారంభించారు.

ఈ 'స్వచ్ఛభారత్' లో వాలంటీర్లు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

'స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో వెల్లివిరిసిన ఉత్సాహంతో గ్రామ ప్రధాన రహదారితో పాటు ఇతర దారులను శుభ్రం చేశారు. మురుగు కాలువల వద్ద పేరుకుపోయిన చెత్త నిల్వలను సైతం తొలగించారు.

చెత్తను దహనం చేశారు. పరిసరాల పరిశుభ్రతను పాటించాలంటూ వాలంటీర్లు నినాదాలు చేశారు. దోమలు వృద్ధి చెందకుండా మురుగు కాలువలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. గ్రామీణులు సైతం వీరికి అండగా నిలిచారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



వాలంటీర్లు ప్రతి ఇంటింటా వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణం తప్పనిసరి అని గ్రామీణులకు వివరించారు. ఆరు బయట మల విసర్జన చేయటం వలన కలిగే దుష్పరిణామాలను వివరించారు. ప్రాణాంతక వ్యాధులు సంభవిస్తాయని తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరుగుదొడ్డి నిర్మాణం కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని వివరించారు.

'పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత' అనే నినాదాన్ని అందరికి అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు.

- పి.వాసు
*భారత్ నిర్మాణ్ వాలంటీర్,*
*పెద్ద పాపయ్యపల్లి, హుజురాబాద్, కరీంనగర్*



Sthanika_Color_Feb15.indd 24 14/02/15 3:35 PM

# తోలు బొమ్మలాట - పూర్వాపరాలు

**ప్రపంచంలోగల అనేక ప్రాంతాలలో జానపదులకు వినోదాన్ని అందించేటువంటి కళారూపాలతో 'బొమ్మలాట' అనేది ఒకటి. దీని గురించి విశదీకరించాల్సి వస్తే భారతీయుల ఖ్యాతిని అందునా తెలుగువారి గొప్పదనాన్ని విదేశాలలో చాటి చెప్పిన గ్రామీణ కళ 'తోలుబొమ్మలాట".**

జానపదులు దీనిని పౌరాణికమైన రామాయణ, భారతాది కథలను తెల్లని వస్త్రం మరుగున ప్రదర్శిస్తారని పాల్కురికి సోమనాథుడనే శివకవి ఈ కళారూపాన్ని దర్శించి ఆనందించి మరీ చెప్పాడు. ఇక బొమ్మలాట-తోలుబొమ్మలాట అనే పేరు ఏవిధంగా వచ్చిందంటే జింక, మేక, గొర్రె, దుప్పి మొదలైన జంతువుల చర్మాలతో ఈ బొమ్మల్ని తయారుచేస్తారు. అయితే, జింక-దుప్పి మొదలైన వాటి చర్మాలు దొరకడం కష్టమౌతున్నందున, వాటిని చంపటం నేరంగా చట్టం కల్పించినందున అన్ని రకాల చర్మాలనూ రాను రాను ఉపయోగించడం జరుగుతుంది.

తోళ్లతో ప్రదర్శించే కళ కాబట్టి దీనికి 'తోలు బొమ్మలాట' అనే పేరు కాలక్రమంలో స్థిరపడింది. దీనినే ఇంగ్లీషు భాషలో 'పప్పెట్ షో' అని వ్యవహరిస్తారు. తమకు లభించిన ఆయా జంతువుల తోలును ముందు బాగా శుభ్రం పరుస్తారు. అటు పిమ్మట ఆ తోళ్లను ఉల్లిపొరలుగా పల్చగా తయారుచేస్తారు. దాని మీద బొగ్గుతో బొమ్మ ఆకారాన్ని గీసుకుని తల, మొండెం, చేతులు, కాళ్లుగా కత్తిరించుకుంటారు. అయితే ఆ బొమ్మలకు కృత్రిమ వజ్ర, వైఢూర్యాది నవరత్నాల్ని బంగారు రంగు గల పువ్వుల్ని సున్నితమైన చిన్న కత్తితో మధ్య మధ్య సూక్ష్మ రంధ్రాలు చేయడం జరుగుతుంది. ఈ విధంగా తయారైన తోలు బొమ్మలపైన ఒక వైపు మాత్రమే ఔషధులతో రసాయన ప్రక్రియ ద్వారా తయారు చేసిన రంగుల్ని ఉంచి నైపుణ్యంతో చిత్రిస్తారు. ఇదీ ఈ తోలు బొమ్మల నిర్మాణప్రక్రియ.

ఇది కొన్ని వందల సంవత్సరాల నుండి జన బాహుళ్యంలోకి జానపదుల కళా సంపదకు తార్కాణంగా విరాజిల్లుతూ వస్తుంది. అయితే మన తెలుగు వారు నివశించే ప్రాంతాలలో మాత్రం క్రీస్తు పూర్వం మూడవ శతాబ్ది నుండి ఈ తోలు బొమ్మల ప్రదర్శన లున్నాయని పరిశోధకులు ఘంటాపథంగా చెబుతున్నారు. ఈ తోలు బొమ్మలాట వినోదం అనేది ముఖ్యంగా ఆసియాలో బహుళ ప్రచారం పొందింది. దీనిని మన భారత భూభాగం నుండి బౌద్ధులు చైనా, జపాన్, ఇండోనేషియా, జావా, సుమత్రా, మలేషియా, బర్మా, థాయిలాండ్ మొదలైన దేశాలకు ఈ కళారూపాన్ని తీసుకువెళ్లిన చారిత్రకాధారాలు చాలా వరకూ అగుపిస్తున్నాయని చెప్పొచ్చు. విశ్లేషించి చెప్పాల్సి వస్తే 'జావా' ద్వీపం వంటి దేశంలో ఇది పదవ శతాబ్దం నుండే ఒక కళగా



వ్యాప్తి చెందినట్లు చరిత్ర పరిశోధకుల ఉవాచ.

ముఖ్యంగా ఈ తోలుబొమ్మలాట గురించి మహాభారతంలోనే 'రూపోపజీవనం' అనే మాట అగుపిస్తోంది. అనగా ఇది బొమ్మలాటే అని రూఢి అయిపోయింది. దీని గురించి వ్యాఖ్యానిస్తూ నీలకంఠం అనే చరిత్ర పండితుడు "ఇది దక్షిణ దేశంలో ప్రచారంలో ఉండే బొమ్మలాట" అన్నాడు.

మనం ముందు ప్రస్తావించినట్లు చర్మ పుత్రికల సహాయంతో రాజు -అమాత్యుల చర్యలను ప్రదర్శిస్తుండేవారని అవగతం అవుతోంది. ఇంకా వీటిని ఆధారంగా మనం గ్రహించితే వ్యాస మహర్షి కాలం నుండి ఈ తోలు బొమ్మలాటలు దక్షిణాదిలో విస్తృతంగా ఉండేవని రూఢిగా తెలుస్తుంది.

తోలుబొమ్మలాట అనేది ఒక మహాకళగా భావిస్తున్నదన్న మాట వాస్తవం. దీనిలో చిత్రకళ, ఆట, పాట, సాహిత్యం, గాత్రం, సంగీతం, నాదసంగీతం అన్ని మిళితమై ఉంటాయి. ఏ దేశంలో వర్ధిల్లే బొమ్మలాట ఆ గేయ సంగీతాలు ప్రాణం, గద్యపద్యాలలో పద్యానికే ప్రాధాన్యత ఉంటుంది. వీటిని ఆయా ప్రాంతాల జనప్రియ కథా వస్తువులు తోలుబొమ్మల ప్రదర్శనకు నేపథ్యంగా ఉంటాయి. తెలుగు భాషకు సంబంధించి కొందరు యక్షగానాలను తోలుబొమ్మలాట కోసమే రాశారని అంటూ వుండేవారు. రంగనాథ రామాయణం వంటి ప్రసిద్ధ 'దేశి' రచనలు కూడా తోలుబామ్మలాట కళాకారులను వాడుకుంటుంటారు.

ఒకప్పుడు మన రాష్ట్రంలో విశాఖ జిల్లాలో గల స్వరసిద్ధి, శృంగవరపుకోట, తూర్పుగోదావరి జిల్లాలో పెద్దాపురం, సామర్లకోట, రాజమహేంద్రవరం, తాళ్లరేవు, మాధవపట్నం, ఇదేవిధంగా అనంతపురం జిల్లా బొమ్మలాటపల్లి, నిమ్మకుంట్ల, రాయదుర్గంలోనూ, కడప జిల్లా కమలాపురంలోనూ ఈ బృందాలు ఉండే తెలంగాణాలోనికీ ఇవి



Sthanika_Color_Feb15.indd 25 14/02/15 3:35 PM

విస్తరించడం గమనించాల్సిన అంశం.

ఈ తోలు బొమ్మల్ని ఆడించే వారు తెరవెనుక ఉండి కథకు సంబంధించిన పద్యాలు, దరువులు, చెబుతూ, ఆయా పాత్రలకు తగ్గట్టు సంభాషణ, సంధి వచనాలు పలుకుతూ కథ నడిపిస్తూంటారు. ఈ కథలను గానం చేసేటప్పుడు ఆయా తోలు బొమ్మలాట కళాకారులు ఎక్కువగా గానం చేసే రాగాలలో ముఖం, మధ్యమావతి, ఆరభి, ఆనందభైరవి రాగాలు వినిపిస్తుంటాయి. కాలక్రమంలో ఈ కళ 'ఆరె మరాఠీల' చేతికి వెళ్లి పోయింది.

ఆంధ్రదేశంలోనే కాకుండా క్రమేపీ ఇది కన్నడ, తమిళ దేశాలలోనూ మరాఠీ మాతృభాషగా కల ఆడేవారే ప్రదర్శిస్తూండటం అనావాయితీగా మారిపోయింది. అలాగని తెలుగు వారి కళను విడిచిపెట్టేశారని భావించనక్కరలేదు. అసలీ తోలు బొమ్మలాటను లోగడ ఊరిచావిళ్లలో ఆరుబయట వేదికల మీద ప్రదర్శిస్తూండేవారు. అలాగని రంగస్థల నిర్మాణంలోనూ పెద్ద హంగూ ఆర్భాటాలు ఏమీ కనిపించేవి కాదు.



ప్రదర్శనముందు సభలో చలువ చేసిన తెల్లని చీర ఉంటుంది. అది మన సినిమా 'వెండితెర (సిల్వర్ స్క్రీన్) వంటి దస్త్రం. మగ పాత్రల వెనుక మగవారు, స్త్రీ పాత్రల వెనుక ఆడవారు ఉంటారు. ప్రారంభంలో వినాయకుణ్ణి, ఇతర దేవతలను ప్రార్థించాక ఆట ప్రారంభించ బడుతుంది. ఇది రివాజు.

ఇటువంటి వినోదాన్ని ప్రదర్శించే కళాకారులు ఒక్కో గ్రామంలోకి ప్రవేశించే ముందు తాము ఎక్కడ తోలు బొమ్మలాట ప్రదర్శించేదీ స్థలాన్ని ఎంపిక చేసుకుంటారు. వీలు వెంబడి చాకలి దగ్గర్నుంచి తెరకు కావలసిన తెర గుడ్డల్ని, గ్రామసభ్యుల వద్ద నుండి ఆముదాన్ని సేకరించుకునేవారు పూర్వం.

అదీగాక నాడు తెరమీద బొమ్మలనుంచి దాని వెనుక అఖండ దీపం వెలిగిస్తే చీకటిలో ఉన్న ప్రేక్షకులకు ఆ బొమ్మలు సజీవులైనట్లుగా అగుపిస్తుండేవి. కాలక్రమంలో నాగరికత పెరిగిపోతున్న కొద్దీ 'గ్యాస్ లైట్లు' వాడక, అనంతర కాలంలో విద్యుద్దీపాలు వచ్చాయి.

ఒక పందిరి మూడు వైపుల వేసేవారు. నాలుగో పక్క అంటే స్టేజ్ ఉన్నచోట తెరను కూడా తెచ్చుకుని అమర్చుకోవడం ఆరంభమయ్యింది. ఏ దీపాలు వాడినా కాంతి మాత్రం తగ్గకుండా జాగ్రత్త పడుతుంటారు. నేడు సాంకేతిక నైపుణ్యం బాగా అభివృద్ధి చెంది విద్యుద్దీపాలతో ప్రదర్శించే అవకాశం వచ్చేసింది. అయితే మన తెలుగువారి తోలుబొమ్మలాటకు రామాయణ తదితరాది ముఖ్య కథావస్తువులని ఇంతకు పూర్వమే చెప్పుకున్నాం!

తోలుబొమ్మలాటల్లో కథాపరంగా (ఇతివృత్తం) చాలా అంశాల వారిగా ప్రదర్శిస్తూండటం విశేషం. అట్టి ప్రదర్శనలలో సీతాకళ్యాణం, లంకాదహనం, మైరావణచరిత్ర, కీచకవధ, ప్రహ్లాద చరిత్ర, కుమార రాముని కథ, సారంగధర, సుందరకాండ, సతీసులోచన, ఇంద్రజిత్తు, అంగదరాయబారం, లక్ష్మణ మూర్ఛ, లవకుశ, ఉత్తరగోగ్రహణం, పద్మవ్యూహం, శశిరేఖా పరిణయం మొదలైన కథాంశాల్ని కాలానుగుణంగా ప్రదర్శిస్తూ వస్తున్నారు.

ఈ తోలు బొమ్మలాటలో ప్రేక్షకులకు విసుగు కలగకుండా వినోదాన్ని పంచేందుకుగాను వారు ప్రదర్శకులు కొన్ని హాస్య పాత్రల్ని ప్రవేశపెడుతుంటారు. వారిలో జుట్టుపోలుగాడు, కేతిగాడు, బంగారక్క, అల్లుటప్పాగాడు మొదలైన పాత్రలుంటాయి. వీరు తమ తమ చతురోక్తులతో, సెంటిమెంటు శృంగారంతో పాటలు పాడి, మాటలు తూటాలు పేల్చి, ఆడుతూ జనాన్ని నవ్విస్తారు.

దీనిలో ఉన్న ప్రత్యేకత ఏవిటంటే ఈ తోలు బొమ్మలాట ప్రదర్శన జరుగుతున్నప్పుడు ఆయా కళాకారులు తెర లోపల నుండే పాటలు పాడేవారు, మద్దెల హార్మోనియం వాయిస్తూంటారు. వంతపాట(కోరస్) పాడేవారు ఉంటారు. కథకుడు ఈ తోలు బొమ్మలాట కళా రూపానికి సంబంధించి చాలా వివరంగా, ఆసక్తిదాయకంగా చెప్పడంలో తప్పకుండా సిద్ధహస్తుడై ఉంటాడు. ఇది కాదనలేని సత్యం.

తోలు బొమ్మలాటకు అనువైన బొమ్మల తయారీలో అనంతపురం జిల్లా ధర్మవరం మండలానికి చెందిన 'నిమ్మల కుంట' గ్రామం బాగా పేరు ప్రఖ్యాతులు గాంచినది. ఇదే జిల్లాలో సుమారు ఈ వృత్తిపై (బొమ్మలాట) ఆధారపడి జీవించే కుటుంబాలు ఐదువందల వరకూ ఉన్నట్లు నేటి అంచనాల ప్రకారం తెలుస్తుంది. అలాగని కోస్తాంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో లేరని చెప్పలేం. అక్కడా సముచిత ప్రదర్శన జరుగుతున్నది.

కొందరు కళకు అంకితమైపోయిన వారిలో ప్రసిద్ధులు అగుపిస్తున్నారు. వారిలో నిమ్మల గోవిందు, కుమార రాజారావు, అనపర్తి చిన్ని కృష్ణ తోట పవన్ కుమార్, తోట నాగభూషణం, తోట సింహాచలం, తోట మావుళ్లు, ఎ. త్రినాథ్‌పేరెన్నిక గన్నవారు. అంతరించపోబోతున్న జానపద కళా రూపాలలో ఈ బొమ్మలాట ఉందని చెప్పే సాహసం చేయ్యలేం! కాకపోతే దీనిని కాలానికి తగ్గట్టుగా ఆధునీకరించి ప్రదర్శించేందుకు పూనుకున్న వారిలో కాకినాడకు చెందిన ఎం.వి. రమణమూర్తి, భాగ్యనగరానికి చెందిన ఆబాల మొదలి నాగభూషణశర్మ, వి.సి. హరి ఇంకా మాధవీలత వంటి వారి కృషి గణనీయమైనది.

నాటకానికి ఉన్న హంగులన్నీ ఈ తోలుబొమ్మలాటకీ ఉన్నాయి. కొన్ని కళలకు, కళాకారులకు ఆదరణ తగ్గుతున్న మాట యదార్థం. ఇటువంటి జానపద (గ్రామీణ) కళలు నేడు చలనచిత్ర, టి.వి. మాధ్యమాల ధాటికి నిలువలేక చతికిలబడిపోతున్నాయి. ప్రభుత్వాలు కూడా ఈ కళను చిత్తశుద్ధితో ఉద్ధరించటానికి నడుంకట్టినట్లైతే బొమ్మలాట కళ నిలబడి తీరుతుంది. క్షేత్ర స్థాయిలో దీనికోసం కృషి జరిగితే మళ్లీ మనం ఈ తోలు బొమ్మలాటల్ని ఇంటిల్లిపాది వెళ్లి చూసి ఆనందించగలం! ఆ రోజు వస్తుందని ఆశిద్దాం!

*- మంతెన సూర్యనారాయణ*



Sthanika_Color_Feb15.indd 26 14/02/15 3:35 PM

# తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి నూతన పారిశ్రామిక విధానం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సత్వర పారిశ్రామికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని నూతన పారిశ్రామిక విధానాన్ని నవంబర్ 27 న ప్రకటించింది. నూతన రాష్ట్రం ఆవిర్భవించిన అనతి కాలంలోనే పురోభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించుకోవడం ప్రశంసనీయం. ప్రపంచ వ్యాప్తంగా దేశంలో నెలకొన్న పోకడల నేపథ్యంలో తెలంగాణా నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించడం జరిగింది. స్థానికంగా ఔత్సాహికాలను, నిపుణులను ప్రోత్సహించడం, సామాజికాభివృద్ధి దృక్పథంతో ప్రోత్సాహకాలు కల్పించడం తెలంగాణా నూతన పారిశ్రామిక విధానంలో స్పష్టంగా గోచరిస్తున్నాయి.

'తెలంగాణా రాష్ట్ర ప్రాజెక్టుల అనుమతులు, స్వీయ ధృవీకరణ విధానం' సంక్షిప్తంగా 'టీ-పాస్' పేరుతో రూపొందిన ఈ విధానం అద్భుతాలకు వేదిక అయ్యే అవకాశముంది. ఈ విధానంలో అనేక ప్రశంసనీయ అంశాలు ఉన్నాయి. అందులో ప్రముఖంగా పేర్కొనదగిన నవి వికేంద్రీకృతమైనరీతిలో పారిశ్రామికాభివృద్ధి, పరిశ్రమల కోసం ప్రత్యేక గ్రిడ్ల ఏర్పాటు, రాజకీయ జోక్యం లేకపోవడం, ఏకగవాక్ష విధానం, భూ బ్యాంకు ఏర్పాటు మొదలైనవి.

## మౌలిక సదుపాయాల కల్పన

ఏ రాష్ట్రమయినా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడం ఆ రాష్ట్రంలో లభించే మౌలిక సదుపాయాలు లభ్యతపైన ఆధారపడి ఉంటుంది. మౌలిక సదుపాయాలలో ప్రముఖంగా పేర్కొనదగినవి విద్యుత్తు, రహదారులు, నీటిసరఫరా, వ్యర్థాల శుద్ధికి అవసరమయిన సదుపాయాలు. పరిశ్రమలు ప్రారంభించేనాటికి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం భావించి వీటి అభివృద్ధికి ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయలను వెచ్చించాలని నిర్ణయించడాన్ని పారిశ్రామికవేత్తలు స్వాగతిస్తున్నారు.

## ప్రత్యేక విద్యుత్ గ్రిడ్

రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణా రాష్ట్రం తీవ్రమైన విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కుంటోంది. ఈ సంక్షోభం నుండి బయటపడితే తప్ప పారిశ్రామికాభివృద్ధి సాధ్యపడదు. ప్రస్తుతం తెలంగాణా రాష్ట్రంలో విద్యుత్ లోటు 800-1200 మెగావాట్లు. ఇటువంటి పరిస్థితులలో నూతనంగా పరిశ్రమలను ఈ ప్రాంతంలో నెలకొల్పడానికి పారిశ్రామికవేత్తలు ఉత్సాహాన్ని కనబరచారు. ఈ అంశాన్ని గ్రహించిన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల కోసం ప్రత్యేక గ్రిడ్ ఏర్పాటు



చేయాలని సంకల్పించింది.

ఫార్మాసిటీకి ప్రత్యేకంగా 500 మెగా వాట్ల విద్యుదుత్పత్తి ప్లాంటును నెలకొల్పడానికి అవసరమైన చర్యలు గైకొనడం జరుగుతుంది. ఈ చర్యలు తెలంగాణా ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధికి దోహదం చేస్తాయి. రెండు మూడు నెలల్లో కొత్తగా రెండు విద్యుత్ లైన్లు తెలంగాణా రాష్ట్రంలో అందుబాటులోకి వచ్చే వీలుంది.

ఇందులో మొదటిది అంగుల్ -పలాస విద్యుత్‌లైను. దీని సామర్థ్యం 4,500 మెగావాట్లు. రెండోవది వార్ధా- డిచ్‌పల్లి విద్యుత్ లైను, దీని సామర్థ్యం 4,500 మెగావాట్లు. ఈ రెండు ట్రాన్స్‌మిషన్ లైన్లు పూర్తయితే తెలంగాణకు అదనంగా రెండువేల మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి వస్తుంది. సంవత్సరంలోపు కొత్త విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం పూర్తయితే 2000 మెగావాట్ల విద్యుచ్ఛక్తి లభిస్తుంది.

విద్యుత్ సమస్యను అధిగమించడానికి తెలంగాణ ప్రభుత్వం దీర్ఘ, స్వల్పకాలిక, మధ్యకాలిక విధానాలు రూపొందించి అమలు చేయనుంది. విద్యుత్ మిగులు రాష్ట్రంగా అవతరించిన తరువాత పరిశ్రమల కోసం ప్రత్యేక డిస్కమ్‌ను ఏర్పాటు చేస్తారు. అన్ని రకాల పరిశ్రమలకూ విద్యుత్ కొనుగోలుపై ఆంక్షలు ఎత్తివేసి సంప్రదాయేతర విద్యుత్‌ను ఉత్పత్తి చేసి సరఫరా చేసే సంస్థలను ప్రోత్సహించడం జరుగుతుంది.

## భూబ్యాంకు ఏర్పాటు

పరిశ్రమలను నెలకొల్పడం కోసం వ్యవసాయ రంగానికి పనికిరాని భూములను సేకరించి ప్రత్యేక భూ బ్యాంకును నెలకొల్పుతారు. పారిశ్రామికాభివృద్ధి కోసం సేకరించిన భూములను రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థకు అప్పగిస్తారు. ఈ సంస్థ వాటిని అభివృద్ధి పరచి పరిశ్రమలకు కేటాయిస్తుంది. ఈ భూ కేటాయింపులకు సంబంధించిన వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టడం వల్ల ఈ విధానం పూర్తిగా పారదర్శకంగా ఉంటుంది. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి కమిటి భారీ పరిశ్రమలకు భూ కేటాయింపులు గావిస్తుంది. ఐ.ఐ.సీ లో ఎం.డీ. అధ్యక్షతన గల కమిటీ



Sthanika_Color_Feb15.indd 27 14/02/15 3:35 PM

ఇతర పరిశ్రమలకు అనుమతులు ఇస్తుంది. చిన్న పరిశ్రమలకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గల కమిటీ భూములను కేటాయిస్తుంది. దరఖాస్తులు, మంజూరు, ఇతర వివరాలు వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. నిర్ణీత సమయంలోగా పరిశ్రమల నిర్మాణాన్ని చేపట్టకుంటే కేటాయించిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటారు. ఈ చర్య భూములు దుర్వినియోగం కాకుండా ఉండడానికి దోహదపడుతుంది. ప్రైవేటు భూమిని కొనుగోలు చేయదలిస్తే భూసేకరణ చట్టం ప్రకారం సేకరించేందుకు వీలుగా సాయం అందజేస్తారు. తెలంగాణా రాష్ట్రంలో 30 లక్షల ఎకరాల 'లాండ్ బ్యాంక్' సిద్ధంగా ఉంది.

## ఏకగవాక్ష విధానం



తెలంగాణా పారిశ్రామిక విధానంలో ప్రశంసనీయమైన అంశం ఏక గవాక్ష విధానం దీనిని ప్రపంచం లోని అత్యుత్తమ విధానాలను పరిశీలించి రూపొందించినట్లు అర్థమవుతుంది. ఒక నోడల్ ఏజెన్సీ పారిశ్రామిక వేత్తలకు బదులుగా అన్ని ప్రభుత్వ శాఖల నుండి అనుమతులను సంపాదించి పరిశ్రమలను నెలకొల్పదలచిన పారిశ్రామికవేత్తల పనిని సులభతరం చేస్తుంది.

ఒకే ఒక దరఖాస్తును నింపి సమర్పిస్తే అన్ని అనుమతులు పెట్టుబడిదారులకూ లభిస్తాయి. దీనివలన అనవసర కాలయాపన జరగదు. సమాచార హక్కు చట్టంలో లాగా జాప్యానికి కారణాలు తెలుసుకునే హక్కును పారిశ్రామికవేత్తలకు కల్పించడం విప్లవాత్మక పరిణామం.

తెలంగాణా రాష్ట్ర నూతన పారిశ్రామికాభివృద్ధి విధానాన్ని అనుసరించి 3 నుండి 4 సంవత్సరాల కొకసారి పరిశ్రమలను తనిఖీ చేయాల్సి ఉంటుంది. తనిఖీల విధానాన్ని ముందుగా నిర్ధారిస్తారు. శాఖాధిపతి నుంచి నిర్దిష్ట లిఖితాపూర్వక అనుమతితో తనిఖీలు చేపట్టాలి. ఈ విధానం వల్ల పారిశ్రామికవేత్తలకు అధికారుల అనవసర వేధింపుల నుండి విముక్తి లభిస్తుంది.

## రాజకీయ ఐక్యనివారణ

తెలంగాణ రాష్ట్ర నూతన పారిశ్రామిక విధానంలో పాలకులైన రాజకీయ నాయకుల జోక్యం ఉండకుండా తగు చర్యలు గైకొన్నారు. నోడల్ ఏజెన్సీలు, రాష్ట్ర, జిల్లాస్థాయి కమిటీలకు వివిధ స్థాయిల అధికారులే ఛైర్మన్లుగా వ్యవహరిస్తారు. మెగా పరిశ్రమల అనుమతులకు నిర్దేశించిన పెట్టుబడుల సదుపాయాల మండలికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.

రాష్ట్ర విభజనకు పూర్వం ముఖ్యమంత్రి, మంత్రులతో కూడిన పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఉండేది. నూతన పారిశ్రామిక విధానంలో ఈ పద్ధతికి స్వస్తి పలికారు. ఉద్యోగస్వామ్యానికి అన్ని పనులు అప్పగించడం వల్ల జాప్యం జరిగే అవకాశం ఉంది. అందుకే ఆన్‌లైన్ వ్యవస్థ, ప్రత్యేక ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేస్తారు. నిర్ణీత పారిశ్రామిక ప్రమాణాలను ఉల్లంఘించిన అధికారులపై కఠిన చర్యలు గైకొనే వీలున్నందున జాప్యానికి, అవినీతికి చెక్‌పెట్టే అవకాశముంది.

## పారిశ్రామిక వికేంద్రీకరణ

తెలంగాణా రాష్ట్రంలో ఎక్కువ పరిశ్రమలు హైదరాబాదు చుట్టూ నెలకొల్పబడం జరిగింది. రాష్ట్రం మొత్తం ఆర్థికాభివృద్ధిని సాధించాలంటే పారిశ్రామిక వికేంద్రీకరణ జరగాలి. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణా పారిశ్రామిక విధానంలో రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో పరిశ్రమలను నెలకొల్పాలని నిర్ణయించడం ముదావహం. హైదరాబాద్-వరంగల్, హైదరాబాద్-నాగ్‌పూర్, హైదరాబాద్-బెంగుళూరు మార్గాలలో తొలిదశలో పారిశ్రామిక కారిడార్ల నిర్మాణం చేపడతారు.

రెండోదశలో హైదరాబాద్-మంచిర్యాల, హైదరాబాద్-నల్గొండ, హైదరాబాద్-ఖమ్మం పారిశ్రామిక కారిడార్లను నిర్మిస్తారు. నిర్మల్, గద్వాల్, పోచంపల్లి, పెంబర్తి, వరంగల్ వంటి ప్రాంతాలలో అభివృద్ధి చెందిన హస్తకళలను, సంప్రదాయక ఉత్పత్తులను ప్రోత్సహిస్తారు. ప్రతి పారిశ్రామిక ప్రాంతంలో మురుగునీటిశుద్ధి, ప్రతి పరిశ్రమకు అంతర్గత మౌలిక సదుపాయాలు, చట్టబద్ధమయిన అనుమతులు ఉంటాయి. పారిశ్రామిక వాడల వద్ద యాజమాన్య-కార్మికుల సౌకర్యార్థం సదుపాయాలు కల్పించడం కోసం టౌన్‌షిప్‌లను నిర్మించాలని సంకల్పించారు.

నూతన పారిశ్రామిక వేత్తలను ఆకర్షించేందుకు వీలుగా ఇతర రాష్ట్రాల కన్న తక్కువ పన్నులు విధించాలని భావిస్తున్నారు. విదేశాలలో ఉండే తెలంగాణా వారిని ఆహ్వానించడానికి ప్రవాస తెలంగాణా దివస్ నిర్వహించాలని భావించడం అభినందనీయం.

## ఉపాధి కల్పించే పరిశ్రమలకు ప్రాముఖ్యం

తెలంగాణా వస్తే ఉద్యోగాలు లభిస్తాయని యువత కొండంత ఆశతో ఉంది. వీరికి ఉపాధి కల్పించాల్సిన బాధ్యత తెలంగాణా ప్రభుత్వంపైన ఉంది. అందుకే తెలంగాణా ప్రభుత్వం ఉపాధిని అధికంగా కల్పించే చర్మ ఉత్పత్తులు, కాగితం, పాలిమర్స్, జౌళికి ప్రాధాన్యతను కల్పించాలని నిర్ణయించింది.

సూరత్, ముంబై, టెక్స్‌టైల్స్‌కు పరిశ్రమ అభివృద్ధిని సాధించింది. ఈ పరిశ్రమల అభివృద్ధిలో తెలంగాణా ప్రాంత ప్రజలు ప్రధాన పాత్ర పోషించారు. వీరందరిని వరంగల్‌కు రప్పించి వరంగల్‌ను మరో సూరత్‌గా తీర్చిదిద్దాలన్న ఆలోచనా టీ-పాస్‌లో గోచరిస్తుంది.

నవ సమాజ స్థాపన ధ్యేయంగా తెలంగాణా పారిశ్రామిక ఎస్టేట్‌లో ఎస్.సిలకు 15.4.శాతం, ఎస్.టీ.లకు 9.3 శాతం మహిళలకు 10 శాతం ప్లాట్లు కేటాయించడం హర్షనీయం. తెలంగాణా రాష్ట్ర అభివృద్ధికి కొలమానం పారిశ్రామికాభివృద్ధి నూతన రాష్ట్ర పారిశ్రామిక విధానం టీ-పాస్ యథాతథంగా అమలు జరిగితే తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి జరిగి తీరుతుంది.

*– పి.ఎం.ఆర్.*



Sthanika_Color_Feb15.indd 28 14/02/15 3:35 PM



# సమిష్టి కృషితో అభివృద్ధి పథం వైపు అడుగు

**భా**రత్ నిర్మాణ్ వాలంటీర్స్ & ఎన్.ఎస్. ఎస్ వాలంటీర్స్ సమన్వయంతో లంబాడిపల్లి గ్రామం, మాల్యాల మండలం కరీంనగర్ జిల్లాలో పరిశుభ్రత పారిశుద్ధ్యం (స్వచ్ఛభారత్)లో యుపిఎస్ లో మరుగుదొడ్డి నిర్మాణం, గ్రామ చెత్త డంప్‌యార్డు, ట్రైసైకిల్, వైకుంఠదామం, స్నానఘట్టాల నిర్మాణం చేపట్టి జిల్లాలో ఆదర్శంగా నిలిచారు.




'పల్లెల ప్రగతికి మన అందరం కలిస్తే గెలుస్తాం -విడిపోతే ఓడిపోతాం' అనే సత్యాలను గ్రహించి గ్రామంలోని భారత్‌నిర్మాణ్ వాలంటీర్స్ (40) ఆ గ్రామంలోని డైట్ అధ్యాపకులు అయిన శ్రీరాం మెండయ్య సహాయంతో డైట్ ప్రిన్సిపాల్ శ్రీమతి లలితదేవి, శ్రీ మహేశ్వర్‌రెడ్డి అనుమతిపొంది గ్రామ ఉపసర్పంచ్ శ్రీ వెంకన్న, నోడల్ బి.ఎన్.విలు - మిల్కూరి అంజి, మహేష్, సతీష్‌ల బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల బృందం కలిసి 'పరిశుభ్రత, పారిశుద్ధ్యం - స్వచ్ఛ్‌భారత్' కార్యక్రమాలు ఆదర్శంగా నిలిచేలా చేసి చూపించారు.

గ్రామంలోని ప్రజలను, మహిళ సంఘాలతో భారత్ నిర్మాణ్ వాలంటీర్స్ గాంధీజయంతి అక్టోబర్ 2న గ్రామసభ పారిశుద్ధ్యం, పరిశుభ్రతలపై చర్చించి ప్రణాళిక బద్ధంగా సంఘటితంగా సమన్వయంతో సత్ సంకల్పంతో ఈ క్రింది కార్యక్రమాలు చేసి, నిర్మించి నిరూపించారు.

- పల్లెలోని నిరుపేద ప్రజల్లో పేద ప్రజల్లో జీవన శైలిలో మార్పుకోసం గ్రామ విద్యార్థుల ద్వారా ఒగ్గుకథ (మద్యం,గుట్కా నిషేదంపై) ల్లో యువకులతో లఘుచిత్రాలు నిర్మించి పలు అవార్డులు పొందారు.
- లంబాడిపల్లె గ్రామంలోని పది వార్డులలోని ఊడ్చిన చెత్తను వేయటానికి జనవరి 15 న 'చెత్తా డంప్‌యార్డు' శ్రమదానంతో త్రవ్వి దానికి చుట్టూ గోడ నిర్మాణం, చేసి వినియోగంలోకి తీసుకోని రావటం జరిగింది.
- బిఎన్‌విస్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలకు ముగ్ధులైన గ్రామ ప్రజల విరాళాలతో చెత్త సేకరణ 'ట్రైసైకిల్' 1800 రూపాయలతో కొనుగోలు చేసి గ్రామంలో పారిశుద్ధ్య ర్యాలీ నిర్వహించి ప్రతిరోజు


Sthanika_Color_Feb15.indd 29 14/02/15 3:35 PM



చెత్తసేకరణకు ఒక 'సేవకుని' నియమించుకొని ప్రజలే ఇతనికి వేతనం చెల్లిస్తూ ప్రతివాడలోని బిఎన్విస్ 'స్వచ్ఛభారత్' చేస్తున్నారు.

- యుపిస్ పాఠశాలలో బాలికలకు మరుగుదొడ్డి లేక, ప్రహరీగోడ లేని పరిస్థితి. దీనికి కూడా గ్రామంలోని పెద్దల ద్వారా విరాళాలు సేకరించి జనవరి 13 నుండి 15 లోపు శ్రమదానంతో పూర్తిచేసి బోర్‌వెల్ నీరు (వృధా) బయటకు వెళ్లటానికి పైపులైను నిర్మాణం చేసి వినియోగంలోకి తెచ్చారు.
- గ్రామంలో ఆరుబయట (బిడిసి) గ్రంథాలయం ఏర్పాటు చేసుకొని ఉద్యోగ, ఉపాధి, ప్రభుత్వ పథకాల సమాచారం తెలుసుకొంటూ అర్హులకు తెలియజేస్తూ సమాజసేవలో పాల్గొంటున్నారు.
- ప్రజల ఆరోగ్యం కోసం ఏఎన్ఎం, ఆశ, విఓ/ఎస్‌హెచ్‌జి లీడర్ల సహాయంతో ఎన్ఎస్ఎస్, బిఎన్వి ల సహాయంతో గ్రామంలోని వారందరికి 'బ్లడ్ గ్రూపింగ్' చేసి పౌష్టికాహారం, మార్పు కార్యక్రమాల పై అవగాహన కల్పించారు.
- ప్రాథమిక పాఠశాల పిల్లలకు 'చేతివ్రాత' నేర్పించటం, వ్యాసరచన, పోటీలు, బహుమతులు, పాన్‌మసాలల నిషేధానికి పిల్లల ద్వారా తల్లిదండ్రుల్లో మార్పుకు శ్రీకారం చుట్టారు.
- 'అక్షర రూపం దాల్చిన ఒకే ఒక్క సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక' అంటూ నినాదించారు.
- ప్రజలు అతిముఖ్యమైనదిగా భావించిన వైకుంఠ దామము శవ దహనాల తరువాత స్నాన ఘట్టాలు, కర్మకాండలు ఏర్పాటుకు అవసరమైన రెండు గదులు (స్త్రీ/పురుషుల) ప్రహరీగోడ నిర్మాణం చేపట్టారు. ప్రభుత్వ సహాయంతో బోరు మంజూరీ కోసం ప్రతిపాదనలు సమర్పించారు. దీనిని సంపూర్ణ నిర్మాణానికి జనవరి 16 నాటికి 80 వేలకు పైన ప్రజ విరాళాలు సేకరించటం జరిగింది. దీని ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు.
- బిఎన్విలు ఈ సంక్రాంతి సెలవులను (జనవరి 2015) సంపూర్ణంగా వీరి లంబాడిపల్లె ప్రగతికి కేటాయించి, పైన పేర్కొన్న కార్యక్రమాలతో పాటు సామాజిక బాధ్యతలపై వీధుల గోడలపై వ్రాతలు వ్రాసి మార్పుకు మానవ(త) ప్రయత్నాలు చేస్తున్నారు.

ప్రతి గ్రామంలో ప్రజా ప్రతినిధులు వృత్తి రాజకీయాలు మాని, ప్రతి ఉద్యోగి నిజాయితీగా సేవలందించి, యువతీ, యువకులు, ప్రజలందరి భాగస్వామ్యంతో సమాలోచన చేసి వారి వారి విశ్రాంతి సమయాన్ని గ్రామంలో ఇలాంటి మంచి పనులకు కేటాయిస్తే, తప్పక మార్పు వస్తుంది. అభివృద్ధి ఏ ఒక్కరి బాధ్యత కాదు. మన అందరి బాధ్యతగా స్వీకరించి పల్లెల ప్రగతికి కృషి చేద్దాం. 'గ్రామ 'స్వరాజ్యాన్ని' సాధిస్తాం.

*- కోట సురేందర్, డి.టి.యం.*
*జిల్లా పరిషత్, కరీంనగర్*

## రచయితలకు ఆహ్వానం

'స్థానిక పాలన' మాస పత్రికలో వ్యాసాలు ప్రచురించ గోరు పాఠకులు సమకాలీన పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి అంశాలపై తమ వ్యాసాలను రాసి పంపవచ్చు. ప్రభుత్వ పథకాల విజయగాథలకు ప్రాధాన్యత ఉంటుంది. వ్యాసంతో పాటు సంబంధిత ఫోటోలు పంపవలెను.

వ్యాసాలను పేజ్‌మేకర్ 6.5, అను ఫాంట్ 6.0లో గానీ లేదా స్పష్టమైన చేతివ్రాతతో ఎ4 సైజు పేపర్‌పై వ్రాసి పంపాలి. పేజ్‌మేకర్‌లో పంపేవారు సాఫ్ట్ కాపీని editorsthanikapalana@gmail.com కు పంపాలి.

పోస్ట్ ద్వారా పంపేవారు 'ఎడిటర్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి అకాడమి, రాజేంద్రనగర్, హైదరాబాద్-30' పేరిట పంపవచ్చు. వ్యాసంలో వ్యాకరణ దోషాలు, అచ్చుతప్పులు లేకుండా, జాగ్రత్త వహించాలి. వ్యాసంతో పాటు సదరు వ్యాసం మరే ఇతర పత్రికలలో ప్రచురించబడలేదనే హామీ పత్రాన్ని విధిగా జతపర్చాలి.

*– జె.డి. (అడ్మిన్)*

Printed & Published by: Anita Ramachandran, Commissioner, on behalf of Andhra Pradesh Academy of Rural Development, Printed at Caxton Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, Hyderabad-4. A.P. Published at Andhra Pradesh Academy of Rural Development, Rajendranagar, Hyderabad-30, Rangareddi. **Editor : Anita Ramachandran**



Sthanika_Color_Feb15.indd 30 14/02/15 3:35 PM